తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-8-2017 శుక్రవారం సంపుటి :23 సంచిక : 198 పేజీలు :12 వెల : 5.00

ముస్లింలకే మండలి ఛైర్మన్

ముందే ప్రకటించిన సిఎం

నంద్యాల ఎన్నికల 'వరం'

అమరావతి,ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నిక ముస్లిం సామాజిక వర్గానికి వరాలు కురిపిస్తోంది. ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా విజయం సాధించాలన్న పట్టుదలతో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నియోజక వర్గంలో ఓటర్లలో నాలుగోవంతు బలం ఉన్న ముస్లింలను ఆకర్షించేందుకు భారీ వరాలు కురిస్తున్న విషయం తెలిసిందే.

గురువారం వరాల జాబితాలో పెద్ద పదవే వచ్చి చేరింది. రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ పదవిని ముస్లింలకే కేటాయిస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. హాజ్ యాత్రికులకు వీడ్కోలు కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి అనూహ్యంగా ఈ ప్రకటన చేసి ముస్లిం సామాజిక వర్గంలో సంబరాలు నింపారు. పెద్ద పదవుల భర్తీ విషయంలో సుదీర్ఘ సమయం తీసుకుని, ఉత్కంఠ మధ్య ప్రకటించే ముఖ్యమంత్రి, ఎన్నికలను దృష్ట్యా అన్నట్లు, గతంలో ఎన్నడూ లేని సాంప్రదాయానికి తెరలేపారు. ఒక కులానికి చెందిన వారికే ఫలానా పదవి ఇస్తామంటూ బహిరంగంగా ప్రకటించడం ఇదే మొదటసారి అనుకోవచ్చు. నంద్యాల ఉప ఎన్నికల ముందు వరకు మైనార్టీ వర్గానికి ఆయన మంత్రివర్గంలో చోటు లేకపోవడం వల్ల ఆ వర్గంలో పార్టీకి వ్యతిరేకత ఉంది. ఎన్నికల నేపథ్యంలో పరిస్థితిని చక్కదిద్దేపనిలో భాగంగా ఇటీవలనే ఆసామాజిక వర్గానికి చెందిన ముగ్గురు నాయకులకు పదవుల పంపిణీ చేశారు ముస్లిం మైనార్టీల ఓట్లు చేజారిపోకుండా సీనియర్ నాయకుడు ఎన్.ఎండీ.ఫరూక్‌ను గవర్నర్ కోటాలో శాసనమండలికి నామినేట్ చేయించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవలనే తెలుగుదేశంలో చేరిన కర్నూలు జిల్లాకే చెందిన మరో ముస్లిం నేత ఎన్.ఎండీ.నౌమాన్‌కు ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవి కట్టబెట్టి ఆ సామాజిక వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైఎస్సార్సీ నుంచి టిడిపిలోకి వచ్చిన విజయవాడ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు కూడా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ పదవిచ్చి ఆ సామాజిక వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. తాజాగా శాసనమండలి ఛైర్మన్ పదవి కూడా ఆ సామాజిక వర్గానికే ఇస్తామని ≫2


వెంకటేశ్వర్లును కోర్టుకు తీసుకువస్తున్న పోలీసులు

నరహంతకుడు వెంకటేశ్వర్లుకు

మరణదండన

నెల్లూరు జిల్లా కోర్టు సంచలనాత్మక తీర్పు

నలుగురుని పొట్టనపెట్టుకున్న వెంకటేశ్వర్లు

నెల్లూరు ఆగస్టు 17 ప్రభాతవార్త(లీగల్ రిపోర్టర్): డబ్బే ప్రధానం. డబ్బుకోసం ఎంతటి ఘోరానికైనా, నేరానికైనా వెనుదీయని మనస్తత్వం. పోలీసులంటే మితిమీరిన అలుసు. ఎంతపెద్ద నేరం ఎన్నిసార్లు చేసినా పట్టుకోలేరనే ధీమా. ఒకటికాదు.. రెండుకాదు.. ఏకంగా నలుగురిని హత్య చేసి జనంలో జంకు బొంకు లేకుండా తిరగే కరుడుగట్టిన నేర స్వభావం. ఇతని ఆచూకీ కోసం జిల్లా పోలీసు యంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. వెతకని స్థలంలేదు. హత్యానంతరం అక్కడే తచ్చాడుతూ పోలీసులకు సైతం ముచ్చెమటుల పట్టించిన మనస్తత్వం. కావలిపట్టణంలో అల్లీపురం వృద్ధ పూజారి దంపతులను దారుణంగా చంపిన వైనం మరిచిపోక ముందే రెట్టించిన ఉత్సాహంతో స్థానిక చిల్డ్రన్స్ పార్కు దగ్గర టీచర్ ప్రభావతిని చంపిన వైనం అక్కడ అడ్డంగా దొరకడంతో వెంకటేశ్వర్లు నేరాలకు ≫2


గురువారం విజయవాడలో బోరుబావినుంచి బయటపడిన చిన్నారిని ఎత్తుకుని ఆశీర్వదిస్తున్న సిఎం చంద్రబాబు

ముఖ్యమంత్రితో మృత్యుంజయుడు

చిన్నారి చంద్రశేఖర్‌కు రూ.2లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్

నిరుపయోగ బోరుబావులు పూడ్చని వారిపై కఠిన చర్యలు

సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టాలని యువతకు సిఎం చంద్రబాబు పిలుపు

2లో



జయలలిత మృతిపై న్యాయ విచారణ

తమిళ సర్కార్ కీలక నిర్ణయం

త్వరలో ఏకం కానున్న పళని, పన్నీర్ వర్గాలు

శశికళ, దినకరన్‌కు చెక్‌పెట్టే వ్యూహం 8లో

2019 ఎన్నికలకు అమిత్ షా వ్యూహం

గత ఎన్నికల్లో తక్కువ సీట్లు వచ్చిన రాష్ట్రాలపై బిజెపి దృష్టి 3లో

టిడిపిలోకి గంగుల

కాంగ్రెస్‌నుంచి జంప్ చేసిన మాజీ ఎంపి

ప్రతాపరెడ్డి చేరికతో నంద్యాలలో అధికారపార్టీకి లాభం


గురువారం అమరావతిలో టిడిపిలో చేరిన గంగుల ప్రతాప్‌రెడ్డిని పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి : సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు, మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారమే ముఖ్యమంత్రితో భేటీ అయిన ప్రతాప్‌రెడ్డి, గురువారం మరోసారి తన సోదరుడుసుదర్శన్‌రెడ్డితో కలిసివెళ్లి పార్టీలో చేరిపోయారు. రాయలసీమ ప్రాంతంలో సీనియర్ నాయకుడైన ప్రతాప్‌రెడ్డి గత కొంత కాలంగా ప్రత్యక్ష రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. నాటి ప్రధానమంత్రి పి.వి.నరశింహారావు కోసం తన సీటునే త్యాగం చేసిన ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో ప్రత్యేకగుర్తింపు పొందారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో బలమైన నాయకునిగా ముద్రపడిన ప్రతాప్‌రెడ్డి ఇటీవలనే నంద్యాల ఉప ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌తో భేటి అయ్యారు. ఒక దశలో ఆ పార్టీలో చేరతారన్న ప్రచారం జరిగింది ప్రతాప్‌రెడ్డి సయితం ఈ విషయాన్ని పరోక్షంగా మీడియాతో వెల్లడించారు. అయితే, తెలుగుదేశం పార్టీలో అభ్యర్థి ప్రకటనలో చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలు, ఆ పార్టీలో ఉన్న మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరటం, ఆయన్ని తమ అభ్యర్థిగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడంతో ప్రతాప్‌రెడ్డి కినుకు వహించారు. ఆయన మరో సోదరుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఇటీవలనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన విషయం తెలిసిందే. భూమా నాగిరెడ్డి కుటుంబం వైఎస్సార్సీని వీడి తెలుగుదేశంలో చేరడంతో, ఆళ్లగడ్డ నియోజక వర్గంలో వారిప్రత్యర్థిగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్సీలో చేరడం, వెనువెంటనే ఆయన శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యే అవకాశాన్ని జగన్ కల్పించారు. ఆ సందర్భంలోనే ప్రభాకర్‌రెడ్డి సోదరుడైన సీనియర్ నేత ప్రతాప్‌రెడ్డిని కూడా తమ పార్టీలో చేర్చుకునేందుకు వైఎస్సార్సీ అధినేత ప్రయత్నించారు.

ఆ తర్వాత పరిణామాలు, తెలుగుదేశం పార్టీకి నాయకత్వం జరిపిన మంతనాలు ఫలించి గంగుల ప్రతాప్‌రెడ్డిని పచ్చకండువా కప్పుకునేట్లు చేశాయి. ప్రతాప్‌రెడ్డి చేరికతో నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చాలా ప్రయోజనం జరుగుతుందని ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయంలో ఉన్నాయి. గంగులకు నంద్యాల నియోజకవర్గంలో బంధుత్వం, సన్నిహితులు బాగానే ఉన్నారు.



కాకినాడ ఎన్నికకు హైకోర్టు

గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లా కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎన్నికలపై స్టేఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారును ప్రశ్నిస్తూ హైకోర్టులో మూడు పిటిషన్‌లు దాఖలై విషయం తెలిసిందే. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన ఉన్నత న్యాయస్థానం కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఎన్నికల ఫలితాలు తుదితీర్పుకు లోబడి ఉండాలని స్పష్టం చేసింది. ఎన్నికలు ఆపాలంటూ రెండు, మేయర్ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలంటూ దాఖలైన మరో పిటిషన్‌పై కోర్టు గురువారం ≫2

ఎన్‌హెచ్ఎఐ భూ సేకరణపై

హైకోర్టు స్టే 5లో

ఆయేషా మీరా హత్య కేసులో

పునర్విచారణకు తొలి అడుగు?

కోర్టులో పిటీషన్ దాఖలు చేసిన 'సిట్'


గురువారం విజయవాడలో ఆయేషా కేసు పునర్విచారణకు అనుమతి కోరుతూ పిటీషన్ దాఖలు చేయడానికి కోర్టుకు వచ్చిన ప్రత్యేక దర్యాప్తు బృందం

విజయవాడ క్రైం,ఆగస్టు 17,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కేసు పునర్విచారణకు తొలి అడుగు పడింది. ఈ కేసు విచారణకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ కేసులో విచారణాధికారిగా విశాఖకు చెందిన డిఐజి శ్రీకాంత్, డిఎస్‌పిలు హిమవతి, శ్రీలక్ష్మిలతో పాటు నగరంలోని నున్న పోలీస్ స్టేషన్‌లో సిఐగా పనిచేస్తున్న సహేరాబేగంలను దర్యాప్తు బృందంలో సభ్యులుగా నియమించారు. కేసు పునర్విచారణ చేయడానికి గాను గురువారం సిట్ అధికారి డిఐజి శ్రీకాంత్,సభ్యులు సహేరా బేగం,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ప్రభుత్వం తరపున చీఫ్ అడ్వకేట్‌గా పనిచేస్తున్న నాగరఘులు విజయవాడ లోని నాల్గవ అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరయ్యారు.

కేసు పునర్విచారణకు గాను కేసును రీ ఓపెన్ చేయడానికి అనుమతి కోరుతూ న్యాయస్థానంలో పిటీషన్‌ను దాఖలు చేసినట్లు సమాచారం. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలను వినిపిం చినట్లు తెలియవచ్చింది. అయితే న్యాయ మూర్తి తదుపరి వాదనల నిమిత్తం పిటీషన్‌ను నేటికి వాయిదా వేశారు. తనకు సిట్ దర్యాప్తు బృందంపై నమ్మకంలేదని కేసును సిబిఐ చేత దర్యాప్తు చేయిం చాలని ఆయేషా మీరా తల్లి డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈకేసులో పునర్విచారణకు సిట్ దర్యాప్తు బృందం తొలిఅడుగు వేయడం గమనార్హం.

ప్రతి నియోజకవర్గంలో

క్రీడా వికాస కేంద్రాలు

క్రీడా కోటా కింద ఆరుశాతం రిజర్వేషన్లు

శిక్షణ కేంద్రం ప్రారంభంలో సభాపతి డాక్టర్ కోడెల, మంత్రి కొల్లు రవీంద్ర

నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఒక్కొక్క క్రీడా వికాస్ కేంద్రానికి రూ.2కోట్ల నిధులను కేటాయిస్తామని క్రీడాశాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అదే విధంగా క్రీడల ద్వారా యువతకు, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు.గురువారం స్థానిక సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియంలో నూతనంగా మంజూరైన తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ శిక్షణా కేంద్రాల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో పాటు మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మాట్లాడారు. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ 1998లో స్టేడియాన్ని బురదలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటువంటి గుంతను స్టేడియంగా మార్పు చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన స్టేడియంగా మార్పు చేయడం జరిగిందన్నారు. నిత్యం విద్యార్థులు, మహిళలు, యువకులు, సీనియర్ సిటిజెన్స్ ఆటలు, వాకింగ్ వంటి వాటితో సందడి చేయడం సంతోషంగా ఉందన్నారు. స్టేడియానికి సిఎంచంద్రబాబు, క్రీడాశాఖామంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో అకాడమిలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో పాటు క్రీడల అభివృద్ధికి గ్రౌండ్‌లో వంద పడకల హాస్టల్‌ను నిర్మించుకోబోతున్నట్లు తెలిపారు. వర్షం కారణంగా క్రీడలకు అంతరాయం కలగకుండా టెన్నీస్ సింథటిక్ కోర్టు, 400 మీటర్ల వాకింగ్ సింథటిక్ ట్రాక్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. నరసరావుపేట ప్రాంతంలో 25 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, ఆయా ≫2

క్రీడా వికాస కేంద్రాలు

కళాశాలలు తమ విద్యార్థుల కోసం గ్రౌండ్‌ను వినియోగించుకోవచ్చన్నారు. భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్, అకాడమిల ఏర్పాటుకు సహకరించాలన్నారు. గత ఏడాది గ్రౌండ్‌లో నిర్వహించిన ఖేలో ఇండియా స్పోర్ట్స్‌కు సంబంధించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. క్రీడాశాఖామంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆరు ఆకాడమిలలో ఒక అకాడమి నరసరావుపేటకు రావడానికి స్పీకర్ డాక్టర్ కోడెల కృషే కారణమన్నారు. ఏ.పి.లో క్రీడల అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు స్పోర్ట్స్ అకాడమిలు, నాలుగు వాటర్ స్పోర్ట్స్ అకాడమిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడా కోటా కింద ఆరుశాతం రిజర్వేషన్‌ను కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో సభాపతి డాక్టర్ కోడెల చేస్తున్న కృషి రోల్‌మోడల్‌గా నిలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సభలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిషనర్ ఎ.భానుప్రతాప్, తహాశీల్దార్ విజయజ్యోతికుమారి, వైస్ ఛైర్మన్ షేక్.మీరావలి, మందాడి రవి, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి సుజనా చౌదరి



గురువారం న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

మండలి ఛైర్మన్

ప్రకటించడం ద్వారా తెలుగుదేశం పార్టీ ముస్లింలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో తెలిపే ప్రయత్నం చేసింది. రాష్ట్ర శాసనమండలిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన సభ్యులు ఇద్దరే ఉన్నారు. ఇద్దరిలోనూ సీనియర్ నాయకుడు ఎన్.ఎండీ.ఫరూక్. చాలా కాలంగా పార్టీ విధేయునిగా ఉన్న ఆయనకే ఛాన్స్ ఎక్కువగా ఉంది.

గ్రీన్ సిగ్నల్

స్పందించింది. తొమ్మిది గ్రామాలను విలీనం చేసి అక్కడి జనాభా, ఓటర్లను పరిగణలోకి తీసుకొని 50 వార్డులుగా విభజించి రిజర్వేషన్లు ఖరారు చేశారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఆ తర్వాత హైకోర్టు మూడు గ్రామాల విలీనాన్ని నిలిపివేసిందని తొమ్మిది గ్రామాల విలీనంపై కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వారన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరిపితే రిజర్వేషన్లు, వార్డుల ప్రభావం చూపుతుందని పిటిషనర్లు వాదించారు. పిటిషనర్ల వాదనను రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం తోసిపుచ్చాయి. ఎన్నికలు నిలిపివేయవద్దని నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత న్యాయస్థానాలు జోక్యం చేసుకోవద్దని గతంలో సుప్రీం కోర్టు పేర్కొన్నదని తెలిపాయి. మరోవైపు ఉమ్మడి రాష్ట్రంలో ఖరారు చేసిన రిజర్వేషన్ ఆధారంగా మేయర్ ఎన్నిక చట్టవిరుద్ధమని, రిష్ట్ర విభజన నేపథ్యంలో మేయర్ రిజర్వేషన్ తిరిగి చేపట్టాలని మరో వ్యాజ్యం దాఖలు చేసింది. కార్పొరేషన్‌లో ఎస్సి జనాభా ఆధారంగా మేయర్ రిజర్వేషన్‌కు సంబంధించిన వ్యాజ్యాన్ని ఈ నెల 30న వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు అంశాలపై సెప్టెంబర్‌లో విచారణ చేపట్టనున్నారు.

వారం - వర్జ్యం

18-8-2017 శుక్రవారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
ఏకాదశి ఉ. 8.26
ద్వాదశి తె. 3.57
ఆరుద్ర రా. 8.59
రా. ఉ. 10.30-12.00
వ. ఉ. 6.25-7.55

ముఖ్యమంత్రితో మృత్యుంజయుడు

విజయవాడ, ఆగస్టు17, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా వినుకొండ మండలం ఉమ్మిడివరంలో బోరుబావిలో పడిన చిన్నారిని ప్రాణాలతో కాపాడిన ఘటనను ఒక కేస్ స్టడీగా తీసుకుని డాక్యుమెంట్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. రానున్న కాలంలో ఇటువంటి ఘనటలు రాష్ట్రంలో మరెక్కడా పనరావృత్తం కాకుండా గట్టి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వదిలేసిన ఇలాంటి నీళ్ల పడని బోరు బావులు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే వాటి ఛాయా చిత్రాలు తీసి ప్రభుత్వానికి పంపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ విషయంలో యువత ప్రధాన భూమిక పోషించాలని, సెల్‌ఫోన్‌లో మూతలేని బావుల ఛాయాచిత్రాలు తీసి సోషల్ మీడియాలో ఉంచాలని సూచించారు. ఇలా తెలియజేసిన వారికి ప్రభుత్వ పరంగా తగిన ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. ఎవరైనా తమ తమ వ్యవసాయ క్షేత్రాలు, నివాస ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేసి చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ఇక వెనకాడబోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఇలాంటి విపత్తులు ఎదురైనప్పుడు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వ్యవహరించి సమయానుకూల వ్యూహాలను అనుసరిస్తే సానుకూల ఫలితాలు లభిస్తాయని చెప్పడానికి ఉమ్మిడివరం ఘటన చాటి చెప్పిందని ఆయనఅన్నారు. ఇలాంటి ఉపద్రవాలు ఎదురైనప్పుడు ఎన్‌డీఆర్‌ఎఫ్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఫైర్‌సర్వీసెస్, హెల్త్, పోలీస్, జిల్లా రెవిన్యూశాఖలు కలిసి సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు దక్కుతాయన్నారు. 15అడుగుల మేర బోరుబావిలో 11గంటల జీవన పోరాటం చేసి మృత్యుంజయుడై తిరిగి వచ్చిన ఏడాది 9మాసాల చిన్నారి చంద్రశేఖర్‌ను ముఖ్యమంత్రి ఎత్తుకుని ముద్దాడి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చిన్నారి ఉజ్వల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ రూ.2లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి 20ఏళ్లకి రూ.20లక్షలు అయ్యాక అతనికి అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కామినేని శ్రీనివాస్, ప్రత్తిపాటి పుల్లారావు, అధికారులతో పాటు చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరణదండన

ఫుల్‌స్టాప్ పడింది. లేకుంటే మరెన్నో నేరాలు, ఘోరాలు సులువుగా చేసేవాడో.. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకునేవాడో.. నేరం నిరూపణ కావడంతో ఈ నేరానికి తగిన శిక్ష ఉరిశిక్షేనని న్యాయమూర్తి భావించారు. హైకోర్టుకు సిఫార్సు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో రావిప్రోలు ప్రభావతి అను మహిళ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ జీవనం సాగించేది. ఈమె భర్త రామరాజు నాగేశ్వరరావు ఆడిటర్‌గా పని చేసేవారు. ఈ మహిళను 2016 జూలై 9న ఉదయం 10.30 సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి నిందితుడు కుక్కపల్లి వెంకటేశ్వర్లు అతి దారుణంగా సుత్తితో తలపై మోది ఆమెను హత్య చేశాడు. అనంతరం చుట్టు పక్కల వారు వెంకటేశ్వర్లును పట్టుకుని బాలాజీ నగర్ పోలీసులకు అప్పగించారు. విచారణలో కళ్లు తిరిగే నేరమయ వాస్తవాలు వెంకటేశ్వర్లు బయట పెట్టాడు. కావలిలో ఒక మహిళను ఆధార్‌కార్డు చూపించమని కోరుతూ నేరుగా ఇంట్లోకి వెళ్లి ఆమెను హత్య చేసి ఒంటిపై ఉన్న నగలన్నీ దొంగలించాడు. ఈనేరం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. ఎంత గాలించినా పట్టుకోలేకపోయారు. అనంతరం అల్లీపురంలో వృద్ధ పూజారి దంపతులను కూడా నగల కోసం హత్య చేశాడు. ఆతదుపరి తన దుర్వసనాల కోసం క్రికెట్ బెట్టింగ్‌లు, జూదం, తదితర ఖర్చుల కోసం విలాసవంతమైన జీవనం గడిపేందుకు ప్రభావతి ఇంటిని ఎంచుకుని ఆమెను హత్య చేసి పారిపోతూ దొరికి పోయాడు. విచారణలో తానుచేసిన నేరాలన్నింటిని తన దురలవాట్లకోసం చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. అప్పటి నుంచి జైలులో ఉన్న వెంకటేశ్వర్లుపై నేర విచారణ జరిగింది. అల్లీపురం హత్య కేసులో అతడికి యావజ్జీవ శిక్ష పడింది.

ప్రభావతి హత్య కేసులో న్యాయమూర్తి ఉరిశిక్ష విధించడంతోపాటు పలు నేరాలపై 10యేళ్ల చొప్పున 30యేళ్ల జైలు శిక్ష, మరో 7యేళ్ల జైలు శిక్షకూడా న్యాయమూర్తి విధిం చారు. ఈ శిక్షలన్నీ ఏకకాలంలో కాకుండా ఒకటి తర్వాత ఒకటి అనుభవించాలని న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఉరితాడుబిగించి చనిపోయే వరకు ఉరిశిక్ష వేయాలనిన్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ తీర్పుజిల్లాలో సంచలనం కలిగించింది.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:114 DrawDate on:17/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 907030
2nd Prize Rs.7.000/- 16484
3rd Prize Rs.3.500/-
14274 33748 51016 53733 66048
71628 78486 79576 89349 95349
4th Prize Rs.200/-
2506 2731 3710 4484 4537 5400 6115
6142 8823 9168
5th Prize Rs.100/-
0049 0874 1077 3383 3515 4965 5248
6100 7224 7324
6th Prize Rs.50/-
0019 1674 2885 4420 6646 7748 9099
0112 1730 2889 4888 6665 7809 9200
0152 1763 2894 4917 6801 7831 9419
0232 1888 3047 5164 6839 7909 9445
0352 1922 3077 5238 6923 8083 9544
0721 1979 3085 5334 6955 8333 9642
0771 2035 3304 5379 7050 8434 9716
0788 2227 3526 5416 7152 8488 9751
0880 2296 3810 5547 7198 8642 9850
0953 2358 3877 5746 7336 8661 9866
1063 2367 4110 5753 7370 8675
1429 2462 4155 6035 7502 8793
1510 2496 4237 6288 7608 8950
1619 2562 4280 6406 7625 8976
1627 2849 4406 6551 7673 9082

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 027627
2nd Prize Rs.7.000/- 37948
3rd Prize Rs.3.500/-
06260 09741 12725 13515 28748
30255 32267 43570 59606 67083
4th Prize Rs.200/-
0764 1310 2269 3506 3672 4115 4698
7522 8364 9279
5th Prize Rs.100/-
1971 3654 5067 5798 6034 6941 7128
7709 8152 8678
6th Prize Rs.50/-
0041 1495 2712 4564 6211 7504 8233
0077 1863 2721 4609 6418 7524 8328
0088 1959 2741 4652 6432 7630 8397
0140 1987 2753 4678 6456 7641 8436
0146 2068 2836 4726 6549 7653 8654
0759 2106 2977 4905 6605 7768 8683
0841 2191 2994 4926 6787 7786 9240
0884 2220 3201 4981 6830 7798 9460
0931 2274 3384 5059 6851 7869 9873
0938 2284 3442 5141 6886 7926 9967
1181 2340 3629 5636 6921 7949
1182 2486 3795 5709 7001 7958
1317 2564 4095 5740 7119 7988
1321 2572 4300 6078 7206 8160
1365 2574 4355 6086 7482 8179

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:114 DrawDate on:17/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 560178
2nd Prize Rs.7.000/- 92705
3rd Prize Rs.3.500/-
03722 12290 24644 41844 62128
66288 68227 78925 93774 95568
4th Prize Rs.200/-
1168 1954 2100 2960 4127 5659 7117
8100 8909 9983
5th Prize Rs.100/-
0936 1324 2677 3241 3746 4708 6313
9131 9343 9906
6th Prize Rs.50/-
0006 1358 2371 3687 4875 7038 8778
0025 1386 2450 3706 4990 7170 8783
0086 1399 2906 3713 5310 7325 8890
0129 1445 2986 3738 5350 7352 9006
0542 1447 2990 3796 5407 7405 9134
0563 1463 2998 3798 5600 7628 9289
0569 1559 3005 3919 5869 7654 9406
0579 1620 3045 3933 5894 7664 9646
0617 1663 3144 4187 5960 7672 9683
0794 1746 3214 4230 5962 7716 9903
0934 1778 3219 4477 5993 8019
0981 2022 3339 4614 6163 8058
1139 2092 3518 4643 6219 8276
1237 2236 3587 4728 6703 8419
1242 2243 3646 4738 6818 8610

DEER SERIES
1st Prize Rs.10.000/- D 976340
2nd Prize Rs.7.000/- 03749
3rd Prize Rs.3.500/-
02525 03134 22675 23140 35623
40395 42699 52916 60940 74363
4th Prize Rs.200/-
0878 3192 3309 3462 4884 5681 6874
7562 9078 9219
5th Prize Rs.100/-
0476 1093 3184 3186 3329 3507 5445
6566 8327 9768
6th Prize Rs.50/-
0045 1454 2558 4551 5974 6890 8818
0134 1552 2621 4671 5979 6906 8938
0211 1572 3000 4852 6061 6967 8955
0475 1726 3314 4873 6080 7122 8970
0529 1900 3315 4921 6151 7153 8981
0551 1931 3499 5147 6262 7425 8992
0586 2059 3581 5196 6289 7489 9148
0875 2104 3596 5415 6295 7496 9363
0939 2154 3604 5480 6407 7615 9512
1002 2189 3900 5497 6492 7682 9521
1062 2261 3999 5594 6497 7744
1115 2286 4060 5629 6594 8049
1268 2300 4083 5857 6692 8188
1393 2440 4151 5933 6708 8277
1437 2531 4504 5941 6791 8754

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:114 DrawDate on:17/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 533280
2nd Prize Rs.7.000/- 60547
3rd Prize Rs.3.500/-
00052 09734 11729 24807 26164
43476 63057 65550 67697 93062
4th Prize Rs.200/-
2192 2348 2832 3550 4218 5967 7660
7953 7996 9366
5th Prize Rs.100/-
1666 1752 2354 3653 4478 4561 5252
5777 7416 9490
6th Prize Rs.50/-
0031 2118 3056 4507 5864 7270 8929
0067 2188 3252 4522 5920 7466 8960
0745 2253 3253 4836 6017 7538 9085
0749 2359 3335 4869 6220 7604 9566
1200 2386 3406 5063 6265 7636 9570
1307 2397 3502 5138 6306 7705 9686
1467 2489 3735 5140 6321 7735 9794
1562 2691 3742 5246 6354 7769 9852
1654 2692 3916 5329 6462 8197 9856
1692 2707 4077 5423 6490 8349 9973
1770 2793 4217 5457 6649 8404
1818 2868 4314 5563 6803 8461
1856 2871 4315 5637 6910 8599
1877 2881 4411 5752 7002 8757
2047 3050 4466 5771 7070 8822

NALLANERAM SERIES
1st orize Rs.10.000/- N 115286
2nd Prize Rs.7.000/- 68401
3rd Prize Rs.3.500/-
12157 27050 28507 30319 40153
56212 60586 64356 66782 95386
4th Prize Rs.200/-
2272 2844 4103 5186 5983 6190 6579
7943 8122 8288
5th Prize Rs.100/-
0882 1344 1512 3135 4245 4337 4586
7205 8036 8650
6th Prize Rs.50/-
0271 1563 3036 4878 6556 8143 9529
0281 1670 3272 4958 6577 8239 9630
0406 1681 3583 5086 6935 8350 9780
0445 1828 3628 5087 6983 8462 9784
0477 1899 3667 5408 6999 8477 9874
0500 2001 3729 5452 7067 8620 9910
0543 2187 3882 5612 7187 8751 9928
0695 2306 3883 5728 7264 8753 9929
0758 2409 3979 5736 7345 8770 9947
0924 2429 4044 5828 7409 8773 9964
1089 2459 4093 5892 7567 9172
1192 2628 4231 5949 7573 9191
1193 2835 4604 5969 7785 9329
1335 2968 4793 6271 7839 9429
1355 3029 4796 6384 7863 9446

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:114 DrawDate on:17/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 767440
2nd Prize Rs.7.000/- 70903
3rd Prize Rs.3.500/-
35198 45220 46220 49628 55373
59356 66203 80388 86590 91756
4th Prize Rs.200/-
0742 1034 1079 1475 1602 2260 2659
6537 9763 9957
5th Prize Rs.100/-
0293 0360 1224 2939 4123 4687 5973
7138 8251 9959
6th Prize Rs.50/-
0074 1314 2787 4524 6182 7114 8505
0220 1458 2831 4747 6275 7212 8564
0221 1531 2854 4817 6280 7327 8708
0248 1762 3061 4966 6404 7404 8744
0366 1833 3089 5043 6536 7461 8892
0416 1857 3117 5108 6544 7478 9113
0522 1866 3399 5115 6548 7545 9367
0576 1993 3415 5376 6612 7566 9473
0608 2012 3464 5392 6661 7579 9477
0803 2055 3630 5567 6668 8092 9840
1132 2143 3856 5584 6865 8105
1169 2151 4025 5640 6882 8109
1175 2218 4068 5784 6930 8248
1210 2316 4176 5996 6988 8282
1223 2746 4254 6020 7051 8433

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 516818
2nd Prize Rs.7.000/- 49110
3rd Prize Rs.3.500/-
05906 06836 19529 44617 47992
50881 62735 68771 71708 95757
4th Prize Rs.200/-
0911 1482 1624 3815 4410 5440 8351
8848 9231 9271
5th Prize Rs.100/-
0801 0805 2984 3307 4772 5150 7200
7881 8089 8645
6th Prize Rs.50/-
0116 1991 3766 5014 6053 7449 8741
0573 2145 3832 5052 6218 7479 8862
0783 2341 3924 5095 6482 7661 8867
0825 2582 4135 5149 6595 7685 9068
0900 2716 4186 5241 6644 7711 9453
1006 2743 4207 5306 6651 7841 9711
1026 3158 4392 5312 6743 7970 9790
1380 3188 4413 5462 6864 8107 9791
1405 3268 4487 5472 6992 8110 9917
1426 3375 4549 5675 7008 8222 9966
1723 3401 4646 5698 7179 8311
1841 3413 4660 5706 7193 8428
1845 3420 4719 5722 7215 8529
1873 3468 4860 5931 7397 8547
1927 3543 4901 6008 7431 8589

చుక్కలు చూపిస్తున్న పాడు నురగ

చెన్నై, ఆగస్టు 17, ప్రభాతవార్త : గ్రీన్‌సిటీగా పేరొందిన బెంగళూరు వాహనదారులకు సరస్సులు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో అక్కడ ఉన్న వార్తేర్, బెల్లందూర్ సరస్సుల నుంచి విపరీతంగా నురగ వస్తోంది. దీంతో బెంగళూరు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. సరస్సుల నుంచి విషపూరిత నురగ రాకుండా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మరో రెండేళ్లలో ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పడం విశేషం. బెల్లందూర్, వార్తేర్ సరస్సు సమీపంలో ఉండే కంపెనీల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు, రసాయనాలు ఈ సరస్సులో కలుస్తున్నాయి. దాంతో అందులోని నీరు విషపూరితంగా మారి నురగ ఏర్పడుతోంది. తాజాగ వర్షాలు కూడా తోడవడంతో నురగ పెరిగి దగ్గర్లోని ఇళ్ల మధ్యలోకి వచ్చి పడుతోంది. దాంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి భయపడిపోతున్నారు.

1890 తర్వాత ఎన్నడూ లేనంతంగా ఈ ఏడాది ఆగస్టులో బెంగళూరులో అధిక వర్షపాతం నమోదైంది. దాంతో సరస్సులో నీరు ఎక్కువగా చేరింది. గతంలో బెల్లందూర్ సరస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ప్రజలను



బెంబేలెత్తించాయి. సరస్సు నీటిలో అధికశాతం రసాయనాలు ఉండటంతో మంటలు చెలరేగుతున్నాయి. ఈ ఘటనల కారణంగా సరస్సు దగ్గర్లో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడిపోతున్నారు.

ప్రైవేటు ట్రావెల్స్ ఇష్టారాజ్యం

నియంత్రించడంలో రవాణా శాఖ తాత్సారం!

ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతోన్న పట్టించుకోని వైనం!!

ట్యాక్స్‌లను తప్పించుకునేందుకు 'అడ్డదారు'ల్లో ట్రావెల్స్

కఠిన చర్యలకు అధికారులు ఎందుకు వెనుకాడుతున్నారు?

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రైవేటు ట్రావెల్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. వీటిపై రవాణా శాఖ సరైన నియంత్రణ లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోజురోజుకు ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలు, దోపిడి, చట్టవిరుద్ధంగా చేస్తున్న కార్యక్రమాలు ఎక్కువవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఒకపక్క ప్రభుత్వ పన్నులను తప్పించుకునేందుకు ప్రధాన రోడ్లలో ఉండే టోల్‌గేట్లను తప్పించుకునేందుకు అడ్డదారుల్లో.. రాత్రివేళల్లో అడవులగుండా సదరు ప్రైవేటు ట్రావెల్స్‌ను నడుపుతూ ప్రయాణీకులకు నరకం చూపుతున్నారు. మార్గమధ్యంలో ఆబస్సు రిపేర్‌కు వస్తే..ప్రత్నామ్నాయంగా వెంటనే బస్సును ఏర్పాటు చేయకపోవడం వల్ల గంటలకొద్ది ప్రయాణీకులు రోడ్డపైనే పడికాపులు కాసే దుస్థితిని తాజాగా జరిగిన సంఘటనలే చెబుతున్నాయి. ఇలా ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాలమాడుతోన్నాయి. మరోపక్క విజయవాడ, పాలెం సంఘటనలు మరవకముందే ఎన్నో అలాంటి సంఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ప్రమాదాల నివారణకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై నియంత్రణ లేక..ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ప్రధానంగా కాంట్రాక్టు క్యారేజ్ పేరు మీద పర్మిషన్ తీసుకొని స్టేజీ క్యారియర్స్‌గా ఆర్టీసీవల్లనే ప్రైవేటు యాజన్యాంఆన్‌లైన్ బుకింగ్ నడుపుతున్నారు. ఇది చట్ట విరుద్ధం కాదా? అని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. వీటి ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల ఆదాయానికి గండి పడుతుందంటున్నారు. అయినా రవాణాశాఖ అధికారులు పట్టించుకోవటంలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వీరి వెనుక ఎవరు ఉన్నారు? ఎందుకు నియంత్రించ లేకపోతున్నారో? అధికారులే తెలుపాలి. కిందిస్థాయి అధికారులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేస్తే ప్రయాణీకులకు ఇబ్బంది అవుతుందని.. అందువల్ల ఎక్కడైతే మొదలవుతుందో..అక్కడే ఆపితే ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ట్రావెల్స్ బస్ వెనుక ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం ఉంది అనిరాసుకుని మరీ బుకింగ్ చేస్తున్నారనీ, వాటిని ఎందుకు నియంత్రించం లేదని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌ను ఎందుకు ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు కొనుగోలు చేసిన వాహనాలను అదేస్థాయిలో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించి..ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించి ఆసంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు లాభాలు..ఆర్టీసీకి నష్టాలు రావడంపై గల కారణాలను గుర్తించి, లాభాల బాటలో నడవటానికి ట్రావెల్స్‌ను నియంత్రిచినప్పుడే ఆర్టీసీ బాగుపడుతుందని' ఫోరమ్ ఫర్ బెటర్ ట్రావెల్స్' అనేక రకాలుగా వేదికల నుండి ప్రజలకు వారి ప్రాంతాలకు సురక్షితంగా చేర్చడానికి అవగాహన కల్పిస్తుంది.

అన్ని వాహనాలకు సీట్ కెపాసిటీ, ఇంజన్ కెపాసిటీ తగిన విధంగా ఉన్నాయా? లేవా? అనేవి వాటిని పరిశీలించాలనీ, అధిక సీట్లను ఏర్పాటుచేసి బస్ డిజైన్‌లో మార్పులు చేయడం ప్రమాదాలు జరగడానికి ఒక కారణంగా వారు చెబుతున్నారు. పండుగల సందర్భంలో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేయడాన్ని నియంత్రించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్‌లు వస్తున్నాయి. కాగా ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎన్నిసార్లు అసెంబ్లీలో మాట్లాడిన ఎందుకు ఈ ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలను అధికారులు అరికట్టలేకపోతున్నారో అర్థం కావటంలేదని అధికార పార్టీ ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. ఈవిషయంపై సోమవారం సచివాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ఎందుకు నియంత్రణ చేయలేకపోతున్నారనీ ప్రశ్నించారు. హైదరాబాద్-విజయవాడలోని రవాణా శాఖ అధికారులు జాయింట్ కమిషనర్, అడిషనల్ కమిషనర్, డిసిలకు ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలు కనపడటం లేదా? వీటి ఆన్‌లైన్ బుకింగ్‌ను ఎందుకు ఆపటం లేదని నిలదీశారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని ప్రైవేటు ట్రావెల్స్ అక్రమాలను అడ్డుకునేందుకు వెంటనే రవాణా శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగాలని కోరారు.

తెలంగాణలో త్వరలో భర్తీకానున్న టీచర్ పోస్టులు

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు అవసరమైన కసరత్తుకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రధానంగా ఉపాధ్యాయ నియామక, నిబంధనలతో పాటు నియామకాలను కొత్త జి ల్లాల ప్రకారం చేపట్టాలా, లేక పాత జిల్లాల వారీగానా అన్న అంశాలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే పోస్టుల భర్తీకి సంబంధించిన రోస్టర్, రిజర్వేషన తదితర వివరాలపై ఒక స్పష్టతలను తీసుకురానుంది. వీ టిని వచ్చే వారంలోగా పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పంపించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో మొత్తం 8.792 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీని పాత జిల్లాల ప్రకారం చేపడితే న్యాయ, సాంకేతిక సమస్యలతో పాటు సాధారణ పరిపాలన శాఖ నుంచి అడ్డంకులు ఏర్పడే అవకాశముందని విద్యాశాఖ అధికారులు అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో కొత్త జిల్లాల ప్రకారం నియామకాలు చేపడితే కొన్ని జిల్లాలకు ఒక పోస్టు కూడా దక్కని పరిస్థితి ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమయ్యే అవకాశాలు లేకపోలేదని భావనలో ప్రభుత్వ ముంది. ఈ నేపథ్యంలో ప ంద్రాగస్టు వేడులక సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను మరింత పెంచారు. భారీగా ఉద్యోగాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించిన సీఎం కేసీఆర్ ఆ మేరకు ఉపాధ్యాయలను పోస్టులను 12,005కు పెంచుతూ ప్రకటన చేశారు. అంతకు రెండురోజుల ముందు సీఎం కేసీఆర్ కేసీఆరే విద్యాశాఖ ఉన్నతాకారులతో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చేసిన ప్రకటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశాలపై డిఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించి పలు అం శాలపై చర్చించారు. ముఖ్యంగా ఎలాంటి అవరోధాలు, అడ్డంకులు లేకుండా సాఫీగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల నియామకాల ప్రక్రియ కూడా సజావుగా సాగేలా న్యాయ, సాంకేతిక సల హాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. వారం రోజుల్లో దీనిపై స్పష్టతలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 21న మరోసారి సమావేశమై దీనిపై తుది నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 21న సోమవారం సమావేశంలో తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తుదినిర్ణయం తీసుకోనుంది.



నంద్యాల ఎన్నికల ప్రచార సభలో ప్రజలకు డబ్బులు పంచుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

తెలంగాణ రైల్వే ప్రాజెక్టులు 2020లోగా పూర్తి

రైల్వేశాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ -బిజెపిలో చేరేందుకు పలుపార్టీల నేతలు ముందుకొస్తున్నారు!

-ఐటిఐఆర్, ఇతర ప్రాజెక్టుల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్


గురువారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రసహాయమంత్రి రాజెన్ గోహెన్, చిత్రంలో లక్ష్మణ్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులన్నీ 2020లోగా పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ ప్రకటించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరిస్తామని ఆయన తెలిపారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఆధునీకరణ పనులు తర్వాత గురువారం ఉదయం కేంద్రమంత్రి రాజెన్ గోహైన్‌తో కలిసి గణపతి హోమం నిర్వహించిన లక్ష్మణ్ తనకు కేటాయించిన నూతన కార్యాలయంలోకి లక్ష్మణ్ ప్రవేశించారు. అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో తొలుత కేంద్రమంత్రి రాజెన్ గోహైన్ మాట్లాడుతూ ఔటర్ రింగ్‌రోడ్డు వెంట 162 కిలోమీటర్ల మేరకు సర్కులర్ రైల్వే లైన్ వేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని, సహకారం అందిస్తుందని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణలో బిజెపిజాతీయ అధ్యక్షులు అమిత్‌షా మూడురోజులపాటు పర్యటిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ సభకు కేంద్రహోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన చెప్పారు. బిజెపిలో చేరేందుకు పలు పార్టీలకు చెందిన నేతలు చాలామంది ముందుకు వస్తున్నారనీ ఇక నుంచి, తమ పార్టీలో చేరికలు నిరంతరం కొనసాగుతాయని అని ఆయన ప్రకటించారు.

తెలంగాణకు కేంద్రం కేటాయించిన ప్రాజెక్టుల అమలు, నిర్మాణంలో జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ప్రాజెక్టుపై డిపిఆర్, భూమి కేటాయింపు తదితర వసతులను సకాలంలో కల్పించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రజాప్యాన్ని కనపరుస్తోందని ఆయన ఆరోపించారు. ఐటిఐఆర్ ప్రాజెక్టు విసయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఇదే తరహా నిర్లక్ష్యాన్ని కనపరిచిందని, తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే మంత్రి కేటిఆర్ కేంద్రంపై ఆరోపణలు చేస్తున్నాడని లక్ష్మణ్ దయ్యబట్టారు. ఐటిఐఆర్ ప్రాజెక్టు జాప్యానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, కేటిఆర్ రాజకీయ విమర్శలు చేస్తున్నారనీ తేల్చి చెప్పారు. ఫసల్ బీమాయోజన తదితర కేంద్ర పథకాల అమలుకోసం తనవంతు వాటా నిధులను టిఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో సమ కూర్చటంలేదని లక్ష్మణ్ ఆరోపణలు గుప్పించారు. 2019లో అధికారంలోకి రావటమే లక్ష్యంగా నిర్ణయించుకున్న కార్యాచరణలో భాగంగానే పార్టీ కార్యాలయాన్ని ఆధునీకరించామని ఆయన తెలిపారు. జిల్లా మొదలు గ్రామస్థాయి, బూత్, పార్టీ కమిటీలతో రాష్ట్ర కార్యాలయం నుంచే కార్యక్రమాలను పర్యవేక్షించే విధంగా వీడియో, టెలీ కాన్ఫరెన్స్ హాలు వంటి అత్యాధునిక ఏర్పా టు చేశామన్నారు.

ప్రధాని మోడీ పథకాలను సమ ర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి టిఆర్ఎస్ ప్రభు త్వం వైఫల్యాలను ఎండగడతామని లక్ష్మణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు జి. ప్రేమేందర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి భద్రతే దేశ భద్రత

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజు


గురువారం సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి కిరణ్ రిజిజు

హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 17 ప్రభాతవార్త: మనదేశంలోని యువతను అన్ని విధాల ఉపయోగించుకుంటే ప్రపంచంలోనే ఉన్నత స్థాయిలో మన దేశం ఉంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రెజిజూ అన్నారు. ఒయు ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకెఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తార్నాకలోని ఐఐసిటి ఆడిటోరియంలో యూత్ కన్వెన్షన్ ఆన్ నేషనల్ సెక్యూరిటీ మోడీ గవర్నమెంట్ ఎఫర్ట్స్ ఆండ్ అచ్యూవ్ మెంట్స్ అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రెజిజూ పాల్గొని మాట్లాడుతూ దేశరక్షణ, ప్రజల రక్షణ ఎంతో అవసరమని వ్యక్తి భద్రతనే దేశ భద్రత అని పేర్కొన్నారు. మన దేశ జనాభాలో యువకులు దాదాపు 60శాతం మంది ఉన్నారని వారిని అన్ని విధాల సద్వినియోగించుకుంటే ప్రపంచంలోనే ఎంతో అభివృద్ధిలోకి మన భారతదేశం వెళుతుందన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంను ఇప్పటికీ ఎదుగుతున్న దేశం అని చెప్పుకుంటున్నాము కానీ ఎదిగిన దేశంగా చెప్పుకోవడం లేదన్నారు. దేశ సరిహద్దు భద్రత ఎంతో కీలక మైనదన్నారు. దానిని మోడీ సర్కార్ ఎంతో పటిష్టంగా మార్చిందన్నారు. దేశంలో ఉన్న మహిళలకు మంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఆదిశగా మోడీ ప్రభుత్వం వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పేరాల శేఖర్, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం ఎస్ఎన్ రెడ్డి, ఒయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి. విష్ణుదేవ్, ఎన్ఎస్ఎస్ మోటివేటర్ అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థల విద్యుత్ బకాయిలకు ప్రీపెయిడ్ మీటర్లతో చెక్

56,100 ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాట్లకు సన్నాహాలు- ప్రయోగాత్మకంగా అమర్చిన 200 ప్రీపెయిడ్ మీటర్లు -పూర్తి స్థాయిలో అమలుకు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూపులు


ప్రీపెయిడ్ విద్యుత్ మీటరు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: ప్రభుత్వ రంగం సంస్థల్లో విద్యుత్‌ను ఇష్టానుసారంగా వినియోగిస్తుండడంతో భారీగా బిల్లులు పెరిగిపోతున్నాయి. దీనికి తోడు బిల్లుల చెల్లింపు కూడా సకాలంలో చెల్లించగా భారీగా బకాయిలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా ప్రతి ఏటా ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన విద్యుత్ బకాయిలు కోట్లలో ఉంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలకు సంబంధించి బకాయిలు దాదాపు 2500కోట్ల వరకు పేరుకుపోయాయి. దీంతో భారీగా బిల్లులు పెరగకుండా చెక్ పెట్టాలని విద్యుత్‌శాఖ నిర్ణయించింది. నిర్ణీతమైన బిల్లుకే పరిమితం చేసేందుకు పూనుకుంది. దీని కోసం ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రీపెయిడ్ మీటర్లకు సంబంధించి ఆరునెలల్లో సరాసరి విద్యుత్ వినియోగాన్ని ఆధారంగా చేసుకుని ముందస్తుగా ప్రభుత్వ సంస్థలు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. సదరు మొత్తం అయ్యే వరకు ప్రీపెయిడ్ మీటరు పని చేస్తుంది. చెల్లించిన మొత్తం అయిపోగానే సెల్‌ఫోన్ ప్రీపెయిడ్‌లా ఆటోమేటిక్ విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఇలాంటి టెక్నాలజీతో ప్రీపెయిడ్ మీటర్లు వినియోగించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు విద్యుత్ వాడకాన్ని పొదుపుగా వాడుకునే విధంగా ఈ విధానాన్ని అమలు చేయాలని విద్యుత్‌శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో ఉన్న ప్రభుత్వ సంస్థలకు దాదాపు 41వేల ప్రీపెయిడ్ సింగిల్ ఫేజ్ విద్యుత్ మీటర్లను, 15వేల 100 త్రీఫేజ్ ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ నిర్ణయించింది. మొదటి దశగా సింగిల్ ఫేజ్ విద్యుత్ మీటర్లను ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 20వేలు, ఎన్‌పిడిడిసిఎల్ పరిధిలో 21వేలు ఏర్పాటు చేయాలని, త్రీ ఫేజ్ విద్యుత్ మీటర్లను ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 6600, ఎన్‌పిడిసిఎల్ పరిధిలో 8500 మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సాధారణ విద్యుత్ మీటరు కిలోవాట్ సామర్థ్యం కనెక్షన్ కోసం రూ. 1250 నుంచి 1450 వరకు వలసూచేస్తారు. మీటరకు రూ.600 నుంచి రూ.800 వరకు ఖరీదు అవుతుంది. అదే ఈ ప్రీపెయిడ్ విద్యుత్ మీటరు సింగిల్ ఫేజ్ రూ.9వేలు, త్రీ ఫేజ్ రూ.11వేల 800వరకు ఖర్చు అవుతుంది. గతంలో ఇంధనశాఖ కార్యదర్శి అర్వింద్‌కుమార్ ఉన్న సమయంలో 2016 ఏప్రిల్ వరకే ఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించి జీవో కూడా జారీ చేశారు. అయినా ఏడాదైనా ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. గత ఏడాదే ఎస్‌పిడిసిఎల్ పరిధిలో వంద, ఎన్‌పిడిసిఎల్‌లో వంద మీటర్లు ఏర్పాటు చేసి అమలు చేస్తున్నారు. ప్రస్తుతం హెచ్ఎండిఏ పరిధిలోని పార్కులు, ఉద్యాన వనాలకు, ఎన్టీఆర్‌ఘాట్, పీవిఘాట్‌లకు, ఈ ప్రీపెయిడ్ మీటర్లను అమలు చేస్తున్నారు. పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం నుంచి అమలుకు సంబంధించిన అనుమతి రావాల్సి ఉంది.

డ్రగ్స్ అమ్ముతున్నారని 16 పబ్‌లకు సిట్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల కేసులో విచారణను సిట్ మరింత వేగవంతం చేసింది. ఈ క్రమంలో 16 పబ్బులకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పబ్బుల్లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముడవుతున్నాయని గతంలోనే గుర్తించిన సిట్ అధికారులు ఇదివరకు ఒకసారి కొన్ని పబ్బులను విచారణకు పిలిచారు. మరికొన్ని పబ్బుల యజమానులను పిలిచి హెచ్చరించిన సంగతి కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో సిసి కెమెరాలు పెట్టని, పెట్టనా ఆఫ్ చేసే ప్రతి పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. సిసికెమెరాలకు పవర్ ఎందుకు కట్ చేస్తున్నారు? కెమెరాలు పని చెయ్య కుండా ఎందుకు చేస్తున్నారు?వంటి ప్రశ్నలకు వివరణ ఇవ్వాలని 16 పబ్బులను ఆదేశించారు. గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ పరిధిలోని ఓవర్ ద మూన్, క్లబ్ ఎక్స్ త్రీ, హైడ్రోజన్, ట్రియో ఎఫ్ క్లబ్, ఆక్వా కిస్మత్, ఓటిఎం, క్లబ్ ఆర్, హై లైఫ్, జిటిఎం ఎయిర్ లైన్ తదితర పబ్‌లకు నోటీలసులు జారీ చేశారు. అలాగే కొన్ని పబ్‌ల లైసెన్సులు రద్దు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మైనర్ భార్యను వేధిస్తున్న అరబ్ షేక్


అరబ్ షేక్‌తో మైనర్ బాలిక వివాహ చిత్రం

హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), ఆగస్టు17 ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని పాతనగరంలోని ఓ మైనర్ బాలికతో ఒమన్ దేశానికి చెందిన 65 ఏళ్ల అరబ్ షేక్‌తో వివాహం జరిగిన సంఘటన ఆలస్యంగా ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది. ఓమన్ దేశంలోని అరబ్ షేక్ చేతిలో చిత్రహింసలకు గురవుతున్న తన కూతురిని హైదరాబాద్ రప్పించాలని కోరుతూ తల్లి సయితా ఉన్నీషా గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం పాతబస్తీలోని నవాబ్ సాహెబ్ కుంట ప్రాంతానికి చెందిన సికందర్,సయ్యిదా ఉన్నీషాలు భార్య భర్తలు. కాగా ఓమన్ దేశానికి చెందిన అహ్మద్ అనే అరవైఏళ్ల అరబ్ షేక్ రంజాన్ నెలకు ఇరవై రోజుల ముందు హైదరాబాద్ పాతబస్తీలోని బార్కస్‌కు వచ్చాడు. కాగా పాతబస్తీ నవాబ్ సాహెబ్ కుటంకు చెందిన సయ్యద్ అఫ్సర్,సయ్యిదాబేగంలు భార్యా భర్తలు. వీరి పదహార్యే కుమార్తె వివాహం అరబ్ షేక్‌తో రంజాన్ నెలలో బార్కస్‌లో జరిగింది. సయ్యద్ అఫ్సర్ సోదరి గౌసియా అతని భర్త సికిందర్‌లు కలిసి ఈ అరబ్‌షేక్‌తో వివాహం జరిపించారు.ప్రస్తుతం ఓమన్‌లో ఉన్న సయ్యద్ అఫ్సర్ కుమార్తెను అరబ్ షేక్ పలు రకాలుగా చిత్రహింసలు పెడుతున్నా డంటూ అఫ్సర్ భార్య సయ్యిదా బేగం గురువారం ఫలక్‌నుమా పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఓమన్ లో ఉన్న తన కూతురిని పాతబస్తీకి రప్పించాలని కోరుతూ పోలీసులకు విన్నవించుకుంది.పెళ్లి సమ యంలో ఇచ్చిన ఐదు లక్షల రూపాయలను తిరిగి ఇచ్చి వేస్తేనే నీ కూతురును హైదరాబాద్ పంపి స్తామని అరబ్ షేక్ బెదరిస్తున్నాడంటూ మైనర్ బాలిక తల్లి సయ్యిదా ఉన్నీషా పోలీసులకు అందజేసిన ఫిర్యాదులో పేర్కొంది. అరబ్ షేక్‌లో 402,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలుదారులను మోసగించిన లోధా యాజమాన్యం: జగపతిబాబు


గురువారం మీడియాతో లోధా ప్లాన్‌కి సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న సినీ నడుటు జగపతిబాబు

హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), ఆగస్టు17ప్రభాతవార్త: లోధా యాజమాన్యం కొనుగోలుదారులను మోసం చేసిందని సినీ నటుడు జగపతిబాబు ఆరోపించారు. గురువారం కెపిహెచ్‌బికాలనీలోని గేటెడ్ కమ్యూనిటీ హౌజ్‌లో లోదా బెలిజా రెసిడెంట్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 ఎకరాల్లో ఇక్కడ టవర్స్ నిర్మించి 60 నుంచి 70 శాతం వరకు ఖాళీస్థలం వదులుతున్నట్లు మొదట లోదా యాజమాన్యం తెలిపిందన్నారు. ఆ తర్వాత అందుకు విరుద్ధంగా 4 ఎకరాల్లో మెరిడియన్ బ్లాక్‌లు నిర్మించిందన్నారు. ఇందుకు మధ్య చైన్‌లింక్ వాల్ నిర్మించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు దానిని కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. తమ వద్ద ప్రాపర్టీని చూపించి మెరిడియన్ వారికి, వారి వద్ద ప్రాపర్టీని చూపించి తమకు ప్లాట్లు విక్రయించారన్నారు. రెండు బ్లాక్‌లకు మధ్య ఉన్న గోడను కూల్చివేస్తే ఊరుకునేది లేదన్నారు. లోదా యాజమాన్యం మొదటి నుంచి ఓ పథకం ప్రకారం కొనుగోలు దారులను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పవన్ పిచారా మాట్లాడుతూ 12 ఎకరాల్లో 560 ఇండ్లు మాత్రమే ఉండాలని 16 టవర్స్‌లో సమాన సైజ్ ప్లాట్లు ఉంటాయని చెప్పారన్నారు. 2010 సంవత్సరంలో కొనుగోలు చేసినప్పటికీ 2012 సంవత్సరంలో తమకు ఫ్లాట్లను అప్పగించినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి ఏ విధంగా అనుమతి ఇచ్చిందని ప్రశ్నించారు. ఈ విషయమై 2013 నుంచి అధికారులకు తెలిపినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ప్రస్తుతం గోడ కూల్చివేస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. దీని వల్ల తమ భద్రతకు భంగం కలిగే ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ విషయంలో అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కల్యాణ్‌రెడ్డి, అజిత్ రంగ్‌నేకర్, అనమికలాల్యాని తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి 31 మంది విద్యార్థులు ఎంపిక

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త : విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఉద్దేశించిన అంబేద్కర్ (ఓవర్సీస్) విదేశీవిద్యానిధి పథకానికి 31 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ పథకం కింద విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోడానికి పేద ఎస్సీ విద్యార్థులు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. ఇందు కోసం 37 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా గురువారం సంక్షేమ భవన్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 31 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్సీ అభివృద్ధిశాఖ స్పెషల్ చీఫ్ జెక్రటరి అజయ్ మిశ్రా అధ్యక్షతన కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ కమిటీలో ఎస్సీ అభివృద్ధిశాఖ సంచాలకులు పి.కరుణాకర్‌తో పాటు ఉన్నతాధికారులు సభ్యులుగా పాల్గొన్నారు. ఇంటర్వ్యూకు హాజరైన మొత్తం 31 మంది విద్యార్థులు ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందడానికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, తదితర దేశాల్లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, అగ్రికల్చరల్ సైన్సెస్, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్‌లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఆ పై కోర్సులు చదవడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిచనుంది. విమాన ప్రయాణానికి, వీసా ఖర్చులు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ సందర్భంగా ఎస్సీ అభివృద్ధి శాఖ సంచాలకులు పి.కరుణాకర్ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గం నుండి తెలంగాణ రాష్ట్రం తరఫున విదేశాల్లో విద్యనభ్యసించేందుకు వెళ్తున్నవారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. ఈ పథకం పట్ల విద్యార్థులకు గల సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

కౌలురైతులకు రుణ అర్హతకార్డుల జారీలో ప్రభుత్వం విఫలం: కోదండరామ్


గురువారం ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న కోదండరామ్ తదితరులు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 17 ప్రభాతవార్త: కౌలురైతులకు రుణ అర్హత కార్డుల జారీలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఇక్కడి ప్రజాదర్బార్‌లో రైతుల నుంచి వచ్చిన సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికితీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతు స్వరాజ్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు, రుణాలు అందని వాస్త సాగుదారులకు గుర్తింపు లభించని కౌలు రైతుల సమస్యలపై ప్రజాదర్బార్‌నిర్వహించారు. ఈ దర్బార్‌లో వికారాబాద్, మహబూబాబాద్, సిద్దిపేట, నల్గొండ, జనగామ, యాదాద్రి, భువనగిరి, కరీంనగర్, భద్రాద్రి, కొత్తగూడెం, వరంగల్ అర్బన్, అదిలాబాద్ జిల్లాల నుంచి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు హాజరయ్యారు. ఈ కుటుంబాలకు ప్రభుత్వం చెల్లిస్తామన్న రూ.6లక్షల పరిహారం అందలేదని కన్నీరుమున్నీరయ్యారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ కౌలురైతు రక్షణ చట్టం అమలులో ఉన్నా గుర్తింపుకార్డులు, రుణాలు, పంట నష్టపరిహారం అందడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్లతరబడి సాగు చేసుకుంటున్న సన్న, చిన్నకారు రైతులకు పోరంబోకు తదితర భూముల్లో పట్టాలు లేవని, వారి పేరిట భూములు లేవన్న సాకుతో తీరని నష్టం జరుగుతోందన్నారు. పంటలు ఎండి, కనీసం నష్టపరిహారాన్ని పొందలేకపోతున్నారన్నారు. దీంతో పాటు దేవాలయ భూముల్లో సాగుచేసుకుంటున్న చిన్న రైతులకు ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. రియల్‌ఎస్టేట్ విధానంతో అధికభాగం భూములు బాగాలేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలురైతులకుకార్డులు ఇప్పించి రుణ కార్డులను జారీచేయాలన్నారు. అఖిలభారత కిసాన్‌సంఘ్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికలకు అమిత్‌షా వ్యూహం!

గత ఎన్నికల్లో బిజెపికి తక్కువ సీట్లు వచ్చిన రాష్ట్రాలపై అధిక దృష్టి!!

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: లోక్‌సభలకు 2019లో జరిగే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సంపూర్ణ విజయం సాధించే విషయంపై ఆపార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా కసరత్తు ప్రారంభించారు. పార్టీకి చెందిన 31 మంది కీలక నేతలతో ఆయన గురువారం నాడు న్యూఢిల్లీలో సమావేశమైనారు. వీరిలో కొందరు సీనియర్ మంత్రులు కూడా ఉన్నారు. 2014 ఎన్నికల్లో బిజెపికి తక్కువ సీట్లు వచ్చిన లేదా..బలం తక్కువ ఉన్న రాష్ట్రాలపై అధిక దృష్టి కేంద్రీకరించాలనీ ఈ సమావేశంలో కార్యాచరణ ప్రణాళికపై చర్చలు జరిపారు. ఆయా రాష్ట్రాలకు సంబంధించిన పార్టీ బలాబలాలు, ఇతర సమాచారంపై నేతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేకత రాకుండా అమలు చేయాల్సిన కార్యక్రమాలపై కూడా వారు చర్చలు జరిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీని తీవ్రంగా విమర్శించే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ప్రాభల్యం అధికంగా ఉండటం దీనిపై కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా సమీక్షించారు. మున్సిపల్ ఫలితాల్లో టిఎంసి ఘన విజయం సాధించినప్పటికీ బిజెపికి ఓట్ల శాతం పెరిగిందనే అభిప్రాయం వ్యక్తం అయింది. మంత్రులు నిర్మలా సీతారామన్, రవిశంకర్ ప్రసాద్, జెబి నడ్డా, తదితరులు ఈమేథోమధన సదస్సులో పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్, కేరళ, ఒరిస్సా రాష్ట్రాల్లో బిజెపి పరిస్థితిని వారు సమీక్షించారు.

ఇందులో భాగంగానే కేంద్రమంత్రి నిర్మల సీతారామన్‌ను ఇక నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ వ్యవహారాల్లో ఎక్కువగా పాల్గొనేలా చూడాలని అమిత్‌షా యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే తెలంగాణలో పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉండటంతో ఆదిశగా ఇప్పటి నుంచే పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయ



దానికి ఎప్పటికప్పుడు రా ష్ట్ర నాయకత్వానికి అమిత్‌షా సూచనలు చేస్తున్నారని వారు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలని నాయకులకు అమిత్‌షా ఇప్పటికే సూచనలు చేశారన్నారు. ఇందుకు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌కు ఎపి ఇన్‌ఛార్జి బాధ్యతలను..మురలీధర్‌రావుకు తెలంగాణ బాధ్య తలను అప్పగించాలనే ప్రతిపాదనను అమిత్‌షా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్ణాటక రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చేలా ఇప్పటి నుంచే వేగంగా పావులు కదిపేందుకు అమిత్‌షా రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. మొత్తంగా ఉత్తరాదిలో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నరాష్ట్రాలతోపాటు, దక్షిణాదిన బిజెపిని మరింతగా విస్తరించేందుకు దోహదపడే అంశాలన్నీ అమలు చేసేందుకు అమిత్‌షా సిద్ధపడుతున్నట్లు పార్టీనేతలు చెబుతున్నారు.

సార్వత్రిక విద్యాపీఠం ప్రవేశ ప్రకటనను విడుదల చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతితో పాటు ఇంటర్మీడియేట్ 2017-18 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటనను విద్యాశాఖ గురువారం విడుదల చేసింది. ఈ ప్రవేశాలకు సంబంధించిన ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫా రాలను విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్.ఆచార్య విడుదల చేశారు. గురువారం నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు ప్రవేశాలుంటాయని తెలిపారు. ప్రవేశ వివరాలు సాంకేతిక విద్యాపీఠం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు.

అందుబాటులోకి 'నేటి నేపథ్యం - రేపటి సంకల్పం' సంచిక

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'సోసియో ఎకానమిక్ అవుట్‌లుక్ - 2017' తెలుగు వర్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల ప్లానింగ్‌శాఖ విడుదల చేసినే నేటి నేపథ్యం - రేపటి సంకల్పం' తెలుగు వర్షన్ గణాంకాల భవన్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. హైదరాబాద్‌లోని చీఫ్‌ప్లానింగ్ కార్యాలయంలో శుక్రవారం నుంచి అందుబాటులో ఉంటుందని ప్లానింగ్‌శాఖ అధికారులు తెలిపారు.

మెహిదీపట్నం డిపో కండక్టర్ అదృశ్యం

మెహిదీపట్నం,ఆగస్టు 17 ప్రభాతవార్త : మెహిదీపట్నం డిపోలో పనిచేసే కండక్టర్ విధినిర్వహణ అనంతరం అదృశ్యమైనసంఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. తన భర్త వి.రాజు 42 (కండక్టర్) కనబడుట లేదని సావిత్రి 32 (గృహిణి) అనే మహిళ ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకార గత జూలై నెల 12వ తేదీ విధి నిర్వహణ నిమిత్తం ఇంటినుండి ఉదయం బ యలు దేరాడని, డ్యూటీ అనంతరం ఎంతకు తీరిగి రాక పోవడంతో 2 రోజుల అనంతరం డిపోలో విచారణ జరుపగా 12వ తేదీ ఉదయం 6 గం టలకు 49బై250 సర్వీస్ డ్యుటి చేశాడని,2 గంటల ప్రాంతంలో డబ్బును డిపో కార్యాలయంలో జమ చేసి వేళ్ళాడని తెలింది. దీంతో ఆసిఫ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వేంకటేశ్వర్లు నేతృత్వంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి అలెగాక్జాండర్ ఒప్రకటనలో తెలిపారు.

వార్త

కోపం పట్టుపురుగు లాంటిది. ఆకులా మనల్ని తిన్న తర్వాతనే ఆవేశమనే దారాన్ని బయటకు కక్కుతుంది.

-బల్తజాన్

విస్తరిస్తున్న విషజ్వరాలు


తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా విజృంభించిన విషజ్వరాల బారినపడి వేలాదిమంది అల్లాడుతున్నారు. డెంగ్యూ, చికున్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వారాలతో బాటు మలేరియా, డయేరియా ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజా రోగ్యంపై దాడి చేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారిన పడి కొందరు అసువులు బాస్తుండగా, మరెందరో ఆసుపత్రిపాలవుతున్నారు. ఇంతటి తీవ్ర పరిస్థితి గతంలో ఎదురొన్న దాఖలాలు లేవని డాక్టర్లే చెబుతున్నారు. హైదరాబాద్‌లోని ఫీవర్ ఆసుపత్రికి తెలంగాణలోని అనేక జిల్లాల నుంచి దగ్గు, జ్వరం రకరకాల వ్యాధులతో వస్తున్న రోగుల సంఖ్య పెరిగిపోయింది. బెడ్లు లేకపోవడంతో నేలమీదనో బయట వరండాల్లోనూ, చివరకు ఆవరణలోని చెట్లకింద కూడా పడుకోపెట్టవలసి వస్తోంది. రోగులను పరీక్షించే సమయాన్ని కూడా రెండు గంటలకు పైగా పెంచారు. అటు ఉస్మానియా, ఇటు గాంధీ ఆసుపత్రికి కూడా రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ వ్యాధులతోపాటు కేన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. ప్రధానంగా వాయుకాలుష్యం, నీటికాలుష్యంతో పాటు అన్నిటికంటే మించి ప్రజా ఆహారంలో విస్తృతంగా జరుగుతున్న కల్తీ మూలంగా ఈ వ్యాధులు అదుపులేకుండా పెరుగుతున్నాయని డాక్టర్లే చెబుతున్నారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో కొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాలు చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు పుట్టుకొస్తూనే ఉన్నాయి. సీజన్ మారినప్పుడల్లా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాలు, మరణాలు రాజకీయ వివాదాలకు వాడుకుంటున్నారే తప్ప పరిష్కరించే ప్రయత్నాలు జరగడం లేదు. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలా ఉన్నా, మధ్యతరగతి ముఖ్యంగా రెక్కాడితే డొక్కాడని కూలీలు, చిన్నాచితకా వ్యాపారంపై జీవనం సాగించే వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఒకటి రెండు రోజులుకాదు వారాలు తరబడి నెలల తరబడి మంచాన్ని వదలలేకపోతున్నారు. చికున్‌గున్యాలాంటి వ్యాధులు సోకినవారైతే కొన్ని రోజులు కాలకృత్యాలు మరొకరి సహాయం లేకుండా తీర్చుకోలేకపోతున్నారు. గత ఏడాది కొద్దిగా తగ్గినా ఈసారి చాలా ప్రాంతాల్లో సోకినట్లు అనధికార సమాచారం. వాస్తవంగా ఈ చికున్‌గున్యా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. మొట్టమొదటి సారిగా 1953లో టాంజానియాలో దీన్ని కనుగొన్నట్టు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. 1955లో కలకత్తాలో కనిపించింది. తిరిగి 1962లో కేరళ, తమిళనాడులో వ్యాపించి ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడా కనిపించింది. ఈడిస ఈజిప్ట్ అనే దోమకాటు వల్ల ఈ వ్యాధి సోకుతోందని, ఈ దోమ మురుగునీటిలో కాకుండా మంచి నీటిలో కూడా విజృంభిస్తోందని, పగలు మాత్రమే సంచరిస్తోందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. వ్యాధి సోకిన తర్వాత చికిత్స చేస్తున్నారే తప్ప ఈ వ్యాధి సోకకుండా నివారించలేకపోతున్నారు. అందుకు అవసరమైన మందులు కూడా కనుగొనలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పతనం అంచుకు చేరుకున్నదనే చెప్పొచ్చు. పెద్ద పెద్ద రోగాల సంగతి అటుంచి, చిన్న వ్యాధులకు వాడే సూదిమందు, మందు బిళ్లలు కూడా గ్రామీణ ప్రాంతంలోని వైద్యశాలల్లో దొరకడం లేదు. అవసరమైన మేరకు సిబ్బంది లేరు. ఉన్న డాక్టర్లు సక్రమంగా సకాలంలో విధులకు హాజరుకావడంలేదు. సమీక్షలులేవు. పర్యవేక్షణలు లేవు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి హైదరాబాదులో సమావేశాలు ఏర్పాటుచేసి పరిస్థితిని సమీక్షించి ఆదేశాలు ఇచ్చినా అమలుకావడంలేదు. అసలు నిబంధనల ప్రకారం మౌలిక వసతులు, ప్రజారోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాంల్లో గిరిపుత్రులు ఈ రోగాలతో పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా పాలకులు నంద్యాల ఉపఎన్నికల్లో మునిగి తేలుతున్నారు. అసలు ఏ ప్రాంతంలో ఏ వ్యాధులు ప్రబలుతున్నాయనే స్పష్టమైన సమాచారం సేకరించే వారు కూడా కరువయ్యారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధులు గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కార్యక్రమాలు ఏమాత్రం జరగడం లేదు. ఉన్నకొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. చాలావరకు పట్టణాలకే పరిమితమయ్యే అప్పుడప్పుడు గ్రామాలకు వెళ్లివస్తున్నారు. అందువల్ల వ్యాధుల తీవ్రత గురించి ప్రభుత్వానికి సమగ్రమై సమాచారం అందకుండా పోతున్నది. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ముప్పైవేలమందికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అలాగే గిరిజన ప్రాంతాల్లో ఇరవైవేల మందికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలి. ఇలాంటి ఎన్నో నిబంధనలు నేటికీ అమలుకావడం లేదు. ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతుల సౌకర్యాలు కూడా లేవు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా నేటికీ ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పక తప్పదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. వైద్య ఆరోగ్యశాఖ రోగులకు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజనులకు చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

"జమ్మూకాశ్మీర్ విషయంలో పాక్ దుశ్చర్యలకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అనుసరిస్తున్న విధానాలే కారణం."



■ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ

"నైతిక విలువతో కూడిన రాజకీయాలు దేశానికి ఆత్మ లాంటివి."



■ జేడీ(యూ)నేత శరద్‌యాదవ్

ప్రజావాక్కు



పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహన ప్రమాదాలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ప్రతినిత్యం పదుల సంఖ్యలో అమాయకులు రోడ్డుప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. రవాణా శాఖ, పోలీసులు తీసుకుంటున్న జాగ్రత్తలు పెద్దగా ఫలితం ఇవ్వడం లేదనడానికి పెరుగుతున్న ప్రమాదాల సంఖ్యే నిదర్శనం. ముఖ్యంగా బైకులపై వెళ్లే యువకులు అనాలోచితంగా వేగంగా వెళ్లి ప్రమాదాల బారినపడుతున్నారు. అలాగే ఆటోల ప్రమదాలు కూడా చాలానే జరుగుతున్నాయి. రహదారుల పక్కన మద్యం దుకాణాలను ఎత్తివేయాలన్న డిమాండ్ కార్యరూపంలోకి రావడం లేదు. మద్యం తాగే అలవాటు ఉన్న వారిని డ్రైవర్లుగా నియమించడం మరోపెద్దలోపం. అలాంటి వారి డ్రైవింగ్ లైసెన్సులను తక్షణం రద్దు చేసే నిబంధనలను తీసుకొచ్చి, దానిని అమలు చేయాలి. ఈ విషయంలో వాహన యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం నిర్దిష్ట నిబంధనలను రూపొందించాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ప్రజలను పట్టించుకోని ప్రభుత్వాలెందుకు?

తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. తాగునీరు, పేదవారికి వైద్యం, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన, నిరుద్యోగం, అధిక ధరలు, సంక్షోభంలో వ్యవసాయం వంటి సమస్యలు రాష్ట్రాలను కుదిపేస్తూ ప్రజలకు నరకం చూపిస్తున్న వేళలో రెండు ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో విదేశీ యాత్రలు, ప్రచార ఆర్భాటాలు, పార్టీ ప్లీనరీ సమావేశాలు, బహిరంగ సభలపై విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. రెండు నెలలకొకసారి బిజినెస్ ట్రిప్‌పేరిట విదేశాలకు వెళ్తున్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లు విదేశీ పెట్టుబడులు అనుకున్నట్లుగా రావడం లేదు. కొత్త పరిశ్రమలు పదుల సంఖ్యలో కూడా ఏర్పాటు కాలేదు. త్వరలోనే వేల కోట్ల పెట్టుబడులు లక్షల్లో ఉద్యోగాలు అంటూ నోరు ఊరిస్తున్నారు. రైతుల కష్టాలు, గిట్టుబాటు ధరలు, నకిలీ విత్తనాలు, విపరీతంగా పెరిగిన ఖర్చులపై నియంత్రణ చర్యలు ఇప్పటి వరకు చేపట్టకపోవడం శోచనీయం.

● ఎన్.రమేశ్, నల్గొండ

అన్ని పట్టణాలనూ తీర్చిదిద్దాలి

ప్రభుత్వం కొన్ని పట్టణాలను బహిరంగ మలవిసర్జన రహిత పట్టణాలుగా చేసేందుకు ప్రయత్నం చేస్తుంది. ఇందుకు అక్కడి అధికారుల, ప్రజల సహకారం కూడా అవసరం. అయితే ఇది కొన్ని ప్రాంతాలకే పరిమితం కారాదు. ఇలాంటి పట్టణాలను చూసి, మిగతా పట్టణాల, గ్రామాల అధికారులు తమ ప్రాంతాలనూ బహిరంగమల మూత్ర విసర్జన రహిత ప్రాంతాలుగా నూటికి నూరు శాతం తీర్చిదిద్దేందుకు సంపూర్ణ కృషి చేయాలి. అందుకు ప్రజలూ తమ వంతు సహకారం అందించాలి. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారు.

● కె.శివసాయి, కర్నూలుజిల్లా

ప్రజలను అప్రమత్తం చేయాలి

వెంటవెంటనే సంభవించే వాతావరణ మార్పులు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గుంటూరుజిల్లాలో ఈఏడాది పిడుగుపాటుకు గ్రామీణ ప్రాంతాలలో యాభై మందికిపైగా దుర్మరణం పాలవడం దారుణం. పిడుగుపాటు నుండి ఎలా ప్రాణాలు రక్షించుకోవాలో ప్రజలను ముఖ్యంగా గ్రామీణులను చైతన్యవంతులు చేయడంలో ప్రభుత్వం, విపత్తు నివారణ శాఖ పూర్తిగా విఫలమైంది. ప్రతీ ఏడాది పిడుగుపాటుతో మరణించేవారి సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలో వాతావరణ శాఖ భారీ వర్షాలు, పిడుగులు పడే ప్రాంతాలను ముందే గుర్తిస్తున్నప్పుడు ప్రభుత్వం, విపత్తు నివారణ సంస్థలు ఆ ప్రాంతంలో ప్రజలను అప్రమత్తులను చేయడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతారు.

● ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

పనికిరాని బస్టాండులు

ఆర్టీసీ వారు అనేక పట్టణాలలో మండల కేంద్రాల వద్ద బస్టాండులను నిర్మిస్తే, కొన్ని బస్టాండులు నిరుపయోగంగా మారాయి. బస్సులు బస్టాండులలోకి రాక రోడ్లపైనే ఆపుతున్నారు. ప్రయాణీకులు ఎండా, వానలతో సమరం చేస్తూ నీడ లేక రోడ్లపైనే బస్సులకోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఇది మంచిదేనా? అన్ని ఊళ్లలోనూ ఆర్టీసీ బస్సులు బస్టాండులకు తప్పనిసరిగా వచ్చేటట్లు ఆర్టీసీ వారు చర్యలు తీసుకోవాలి. అన్ని బస్టాండులలోనూ ప్రయాణీకులకు తగిన సౌకర్యాలు కల్పించాలి.

● పి.శ్యామ్‌సుందర్, హైదరాబాద్

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

రాష్ట్రంలో రుతుపవనాల చలువతో గత కొద్ది రోజులుగా అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే వీటి ద్వారా ఉత్పన్నం అయ్యే ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నేటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకొన్నట్లు లేదు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. రహదారుల్ని ప్రయాణాలకు అనుగుణంగా ఉంచాలి. ఇక తాగునీటిని నిరంతరం పరిశీలనలతో క్లోరినేషన్ చేస్తుండాలి. అంతేకాకుండా కలరా, డైయేరియా, అంటు వ్యాధులు, జ్వరాలు తదితరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకుని ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నం అయితే తక్షణం సమసిపోయేలా వైద్యుల్ని సిబ్బందిని మందుల్ని సిద్ధం చేయాల్సి ఉన్నా వైద్యఆరోగ్య శాఖ నేటి వరకు ఆ ప్రయత్నాలు చేస్తున్నట్లు లేదు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలి.

● టి.సురేష్‌కుమార్, శ్రీకాకుళం

బోరుబావులకు కంచెను అమర్చాలి

బోరుబావులు, దిగుడుబావులు, పాతాళబావులు విరివిగా పల్లె ప్రాంతాల్లో దర్శనమిస్తున్నాయి. ప్రమాదకర బావులకి కంచె ఏర్పాటు చేసి బావులపైన ఇనుపచక్రాలు అమర్చి వాటికి తాళాలు వేయాలి. పశువులు, పసిపిల్లలు అర్ధరాత్రి వాహనాలు, రైతులు బావిపాలుకాకుండా ఇనుపచక్రాలు ఏర్పరచి జెండాలు పాతాలి.

● ఆమంచర్ల ఉష, తిరుపతి

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ప్రాణవాయువు లేని ప్రజావైద్యం

పెట్ల వెంకటేశం

గోరఖ్‌పూర్ బాబా రాఘవదాస్ వైద్యకళాశాల (బిఆర్‌డి) ఆస్పత్రిలో మెదడు వాపు వ్యాధితో కొన్ని వందల మంది పసిపిల్లలు మృత్యువాతపడటం దేశంలో సంచలనం కలిగించింది. ఇదొక్క గోరఖ్‌పూర్ ఆస్పత్రిలోనే జరిగిందని సమాధాయించుకోవడం పెద్దపొరపాటు. దేశంలోని ఆస్పత్రుల దుస్థితికి ఇదొక సాక్ష్యం. ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి ప్రబల తార్కాణం. ఆస్పత్రుల అజమాయిషీలో ఎన్నో లోసుగులు, లోపాలు గోరఖ్‌పూర్ సంఘటనకు దారితీశాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత దీన్ని సమర్థించుకున్నా అసలు కారణాలేమిటో అందరికీ బట్టబయలవుతున్నాయి. గోరఖ్‌పూర్‌జిల్లాలో మెదడువాపు వ్యాధితీవ్రత గతనాలుగు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇదే నియోజకవర్గానికి 1998 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదిత్యయోగి ఎందుకు దీని నివారణకు శ్రద్ధచూపలేదు. మార్చి 22న కాలేజీ ప్రిన్సిపాల్ రాజీవ్ మిశ్రా ఆక్సిజన్ సిలిండర్ల సరఫరాదారునికి 68 లక్షల రూపాయలు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. మరి ఆదిత్యనాథ్ వెంటనే ఎందుకు స్పందించలేదు? ఉత్తరాలు ఎన్ని రాసినా ప్రభుత్వం నుంచి కదలిక లేకపోవడంతో ఆక్సిజన్ సరఫరా దారే స్వయంగా ఆరోగ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. చివరకు కొనసాగిన నిర్లక్ష్యం పిల్లల మరణానికి దారితీసింది. ఆగస్టు 10న 23మంది ఒకేసారి మరణించేసరికి యుపి ప్రభుత్వం మొద్దునిద్ర నుంచి మేల్కొంది. స్వయంగా యోగి ఆదిత్యనాథ్ జోక్యం చేసుకొనే సరికే పరిస్థితి చేయిదాటిపోయింది. ఆక్సిజన్ సిలిండర్ల సరఫరాదారునికి చెల్లించవలసిన బకాయిలు తీర్చడానికి మరో24 గంటలుపట్టింది. అయితే వైద్యకళాశాల ఖాతాలో మూడు కోట్ల రూపాయలున్నా బకాయిలు చెల్లింపు ఎందుకు జరగలేదన్నదే ప్రశ్న. ముడుపులు చెల్లించకపోవడమే దీని వెనుకనున్న రహస్యమని తెలిసింది. కీలెరిగి వాత పెట్టకుండా ముడుపులు పుచ్చుకొంటున్న భోక్తలెవరో బయటకు నెట్టివేయకుండా దీంతో సంబంధంలేని ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయడం, అలాగే సిలిండర్ల కోసం ప్రయత్నించి పిల్లల ప్రాణాలను కొంతవరకు రక్షించిన డాక్టర్‌ను సస్పెండ్ చేయడం విస్మయం కలిగిస్తోంది. ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతంలో మెదడువాపు వ్యాధి తీవ్రంగా విస్తరించడానికి అక్కడి భౌగోళిక పరిస్థితులే కారణమని, దేశవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో 90శాతం మరణాలు అక్కడే నమోదవుతున్నాయని, అందువల్ల బిఆర్‌డి ఆస్పత్రిలోని మౌలికసదుపాయాలను విస్తరించాలని ఎయిమ్స్ వంటి సంస్థను నెలకొల్పాలని గోరఖ్‌పూర్ ఎంపిగా యోగి ఆదిత్యనాథ్ లోక్‌సభలో పలుమార్లు ప్రస్తావించినట్టు చెబుతున్నా, కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? కేంద్రంలో ఉన్నది కమలదళ ప్రభుత్వమే కదా? అంటే కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల ఎంతటి ఉపేక్ష వహిస్తుందో స్పస్టమవుతోంది.

ఈ విషాద దుర్ఘటన నివారించడానికి వీలుకానిది కాదు. అక్కడి బిఆర్‌డి మెడికల్ కాలేజీలో పిల్లలు ఆగస్టు 7 నుంచి 11వ తేదీలోగా ఎందుకు చనిపోయారు? దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దర్యాప్తులో పిల్లలకు ఎంతవరకు ఆక్సిజన్ అందలేదో ఆక్సిజన్ ఎందుకు సరఫరా కాలేదో దానికి మూలకారణాలు ఏమిటో వెలికితీయాలి. ఆక్సిజన్ అత్యవసరంగా ఎందుకు తప్పనిసరిగా సరఫరా చేయాల్సిన అవసరం ఉంది?కాలేజి ప్రిన్సిపాల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సస్పెండ్ చేసింది? ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ వెంటనే ఆక్సిజన్ కొరత వల్ల ఏ మరణం సంభవించలేదని ప్రకటించడం సమంజసంకాదు. దీనివల్ల అధికారిక దర్యాప్తులో ప్రతికూల అభిప్రాయం ఏర్పడడానికి దర్యాప్తు పక్కదారి పడడానికి వీలవుతుంది. ఆస్పత్రికి గ్యాస్ సరఫరా చేసే సంస్థ ఆస్పత్రి నుంచి భారీ మొత్తంలో బిల్లు బకాయిలు రావలసి ఉండడంతో ఆస్పత్రికి నోటీసు జారీ చేసింది. ఇది సంక్లిష్ట పరిస్థితికి హెచ్చరిక వంటిది. అందువల్ల ఈ సంఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు సాగిస్తేనే విశ్వాసం కుదురుతుంది. ఉత్తరప్రదేశ్‌లో ఇంత ఘోరంగా మరణాలు సంభవించినా ఆ రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ గుణపాఠాలు నేర్చుకున్నట్టు కనిపించదు. ముఖ్యంగా ఆరాష్ట్రంలోని తూర్పు జిల్లాల్లో జపనీస్ ఎన్‌సెఫిలిటీఎస్ చాలా మంది పిల్లలకు విస్తరించి గత వారం అనేక ప్రాణాలను బలిగొంది. 1978 నుంచి 2005 వరకు దాదాపు 10 వేల మందిని ఈవ్యాధి బలిగొంది. గత రెండు దశాబ్దాలుగా గోరఖ్‌పూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యుడుగా ఆదిత్యనాథ్‌కు ఈ వ్యాధి ఎంత తీవ్రంగా విస్తరించిందో తెలుసు. గత ప్రభుత్వాలు కూడా ఈ సమస్యను పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు అది ఆదిత్యనాథ్ వాస్తవాలను కప్పిపుచ్చి మొక్కుబడి సమాధానం ఇవ్వడం సమంజసం కాదు. నేషనల్ వెక్టర్-బోర్న్ డీసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం (ఎన్‌విబిడిసిపి) అందించిన వివరాల ప్రకారం ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆగస్టు 13 వరకు ఉత్తరప్రదేశ్‌లో 1208 ఎక్యూట్ ఎన్‌సెఫలిటిస్ సిండ్రోమ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో 152 మంది మృత్యువాత పడ్డారు. అదే సమయంలో 11.2 జపనీస్ ఎన్‌సెఫలిటి ఎస్ కేసులు నమోదయ్యాయి. వీటిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. యుపితో పాటు మరో రాష్ట్రం అస్సాంలో 1534 ఎక్యూట్ ఎన్‌సిఫిలిటిస్ కేసులు నమోదుకాగా 128 మంది చనిపోయారు. అయితే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జపనీస్ ఎన్‌సిఫిలిటిస్ కేసులు 482 నమోదయ్యాయని 67 మంది చనిపోయారని ప్రకటించింది. ఈ ఆగస్టు 13 వరకు దేశం మొత్తం మీద ఎక్యూట్ ఎన్‌సిఫిలిటిస్ కేసులు 5926 కేసులు నమోదుకాగా 406 మంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడయింది.

జపనీస్ ఎన్‌సెఫలిటిఎస్ కేసులు 903 నమోదు కాగా93 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఆరోగ్య విభాగం ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పుష్కర్ ఆనంద్ ఈ ఏడాది యుపిలో బిఆర్‌డి మెడికల్ కాలేజీలో 139 మంది చనిపోయారని, వీరిలో చాలా మంది పిల్లలున్నారని చెప్పారు. ఆగస్టు 12 నుంచి 14 వరకు ఆరుగురు చనిపోయారు. గోరఖ్‌పూర్, మహారాజ్‌గంజ్, ఖుషినగర్, బస్తి, సిద్ధార్థనగర్, సంతకబీర్‌నగర్, డియెరియా, మే ప్రాంతాల నుంచే రోగులు ఎక్కువగా వస్తున్నారని చెప్పారు. వివిధ కారణాల వల్ల సంక్రమించే ప్రాణాంతక వ్యాధులను నివారించడానికి తగిన కార్యక్రమాలు నిర్వహించే ప్రణాళికను అమలు చేసే విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాపరంగా తగిన వైద్య చికిత్సలు అందేలా, ఆరోగ్య భద్రత చేకూరేలా పర్యవేక్షణ కొనసాగించాలి. ఇందులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజీలేని మార్గంలో తగిన కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ నిర్లక్ష్యం కొనసాగితే తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి. ఆరోగ్యభద్రత, ఆర్థిక భద్రత దెబ్బతింటాయి. మలేరియా, టిబి వంటి వ్యాధులు నిదానంగా ఉధృతమవుతున్నాయి. వివిధరూపాల్లో ఇవి విస్తరిస్తున్నాయి. హెచ్.ఐ.వి సోకిన పిల్లలకు కావలసిన ఔషధాలు సమకూర్చడంలో ఆలస్యం జరుగుతోంది. హెచ్ఐవిని గుర్తించే కిట్లు, టిబి మందుల కిట్లు వల్ల కూడా మేలు జరగడం లేదు. ఈ కిట్లను వినియోగిస్తుంటే ఔషధాలను ఎదిరించే శక్తి వ్యాధికారక క్రిములకు పెరుగుతోంది. ఫలితంగా ఔషధ వినియోగానికి ఆటంకం కలుగుతుంది. అందువల్ల ఔషధాలు సమకూర్చే వ్యవస్థను క్రమబద్ధీకరించాలి. ఇందులో లంచగొండితనానికి రాజకీయజోక్యానికి చోటు కల్పించకూడదు.

ప్రపంచ దేశాలన్నిటిలో ప్రాథమిక వైద్యసేవలు అధ్వాన్నంగా ఉన్న దేశాల జాబితాలో భారతదేశం 154వస్థానంలో ఉందంటే మన ప్రభుత్వం ప్రజారోగ్యం విషయంలో ఎంత నిర్లక్ష్యం వహిస్తుందో తెలుస్తోంది. నివారించదగిన వ్యాధులకు బలయిన అయిదేళ్ల లోపు పసిపిల్లలు 2015లో ప్రపంచవ్యాప్తంగా 59 లక్షల మంది మృతిచెందగా వారిలో సగం మంది భారత్, నైజీరియా, కాంగో, ఇథియోపియా, పాకిస్థాన్‌కు చెందిన వారే కావడం గమనార్హం.

భారతదేశం జిడిపిలో ఐదు శాతం ఆరోగ్యానికే ఖర్చు చేస్తోంది. ఇతర దేశాలతో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ. అమెరికా 18 శాతం, ఆర్థిక సహకారం, అభివృద్ధి బాటలో ఉన్న దేశాలు 8-11 శాతం, మధ్య ఆదాయం దేశాలు ఆరు శాతం, స్వల్పాదాయ దేశాలు 4.5 శాతం ఖర్చు చేస్తున్నాయి. ఈ వివరాలన్నిటినీ పరిశీలిస్తే భారతదేశం ఆరోగ్యభద్రతకు ఖర్చు చేస్తున్నది తక్కువే అని చెప్పవచ్చు. ఆరోగ్యానికి సంబంధించిన వృద్ధి సూచికలో మొత్తం 188 దేశాల్లో భారతదేశం ర్యాంకు 143గా ఉంది. భారీ జనాభా ప్రకారం చూసినా ఆరోగ్యానికి ఐదు శాతం కేటాయింపు అంటే వ్యక్తి గత తలసరి కేటాయింపు 267 డాలర్ల వరకే ఉంటుందని చెప్పవచ్చు. ఆర్థికసహకార, అభివృద్ధి దేశాల్లోనయితే సరాసరిన 4698 డాలర్లు అవుతుంది. ఆరోగ్యానికి తలసరి ఖర్చు విషయంలో స్వల్పాదాయ దేశాలు ఇండోనేషియా థాయిలాండ్,ఘన, వంటి దేశాలు కూడా తగినంతగా వెచ్చిస్తున్నాయి. థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వారి బడ్జెట్‌లో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ జిడిపికి వచ్చే పన్ను ఆదాయంలో పదమూడు శాతం వెచ్చిస్తున్నాయి. భారతదేశం కూడా ఆరోగ్య భద్రతకు నిధులు బాగా వెచ్చించాల్సిన అవసరం ఉంది. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఇఎస్ఐఎస్) వంటి పథకాలను విస్తరించడం అవసరం. ప్రపంచ దేశాలన్నిటిలోనూ ఆరోగ్య వ్యవస్థ చక్కగా నడుస్తోంది. జర్మనీ, స్విట్జర్లాండ్, దక్షిణకొరియా, జపాన్ వంటి దేశాల్లో ప్రభుత్వం ఏదీ సమకూర్చవలసిన అవసరం లేకపోయినా అక్కడి ఆరోగ్యవ్యవస్థలు ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటున్నాయి. కొన్ని మందుల ధరల నిర్ణయంలోనూ ప్రభుత్వ నియంత్రణ ఉంటుంది. ఆస్పత్రులు లేదా డాక్టర్లు తమ సర్వీసులకు వసూలు చేసే ఛార్జీలపై ప్రభుత్వం పర్యవేక్షణ ఉంటుంది. ఆస్పత్రులు నెలకొల్పడానికి లైసెన్సులు మంజూరు చేసే విధానం కూడా నిబంధనల ప్రకారమే జరుగుతుంది. ఆయా ప్రాంతాల అవసరాల మేరకు ఆస్పత్రులకు లైసెన్సులు మంజూరు చేస్తారు. అన్ని ప్రాంతాల్లో సమానంగా ఆస్పత్రులు నెలకొల్పేలా చూస్తారు. ఎలాంటి ఆస్పత్రులు నెలకొల్పడానికి ఆర్థిక వనరులు లేకపోతే అటువంటి ఆస్పత్రులకు ప్రోత్సాహకాలు అందిస్తారు. ఆర్థికంగా వైద్య సౌకర్యాలపరంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఎంత వరకు సద్వినియోగమవుతున్నాయో ప్రభుత్వం నియంత్రిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైద్యసౌకర్యాలు ఎక్కడ ఏ విధంగా అందుతున్నాయో పరిశీలించి తమ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రస్తుతం ఉన్న వనరుల సమీకరణ, వైద్యరంగంపై నియంత్రణ ఇవన్నీమనదేశం గమనించి ప్రజలకు వైద్యం అందేలా చూడాలి. దేశంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దాదాపు పదిహేను వేల వైద్య ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. అయిదువేల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నాలుగువేల కేంద్రాల్లో ప్రసూతి వైద్యులేలేరు. 2011 నాటి అధ్యయనం ప్రకారం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర ప్రసూతి సేవలు, మాతాశిశు సంరక్షణ సేవలు కల్పించ దానికి కావలసిన కనీస వసతులు లేవని తేలింది. కొన్ని కేంద్రాల్లో వైద్య సిబ్బంది పనిచేస్తున్నా రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. దేశంలోని దాదాపు లక్షన్నర ఆరోగ్య ఉపకేంద్రాలను ఆరోగ్యసంక్షేమ కేంద్రాలుగా రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత బడ్జెట్ కన్నా ప్రస్తుత బడ్జెట్‌లో దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు అదనంగా నిధులు కేటాయించింది. ప్రజారోగ్య సంరక్షణలకు కేంద్ర ప్రభుత్వం 44564 కోట్ల రూపాయలు రాష్ట్రాలు 88,215 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అయినా అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు.

తేయాకు తోటల్లో వన్యమృగ మైత్రి విస్తరణ

దొరయ్య



అస్సాం తేయాకు తోటల్లో కొత్త విధానం ఆవిష్కారమవుతోంది. భారత్-భూటాన్ అంతర్జాతీయ సరిహద్దులో అస్సాంలోని ఉదల్‌గురి జిల్లా ప్రపంచం మొత్తం మీద ఏనుగులకు ప్రియమైన తేయాకుగా గుర్తింపు పొందగలుగుతోంది. వన్యప్రాణులతో మైత్రిని కొనసాగించే వ్యవస్థగా ఇది ఆకట్టుకొంటోంది. వన్యమృగ మైత్రి విస్తరణ లక్ష్యంతో అమెరికాకు చెందిన మొంటానా యూనివర్సిటీ అస్సాం ఏనుగుల సంరక్షణ కోసం నిధులను సేకరించడానికి ఈ కొత్త వ్యవస్థను రూపొందించారు. ఈ విధానం వల్ల ఏనుగుల రక్షణకు మద్దతు ఇవ్వడమే కాకుండా తేయాకు పెంపకందార్లకు తాము పెంచే తేయాకుకు అత్యంత అధికంగా ధరలు లభించే అవకాశం కలుగుతుంది. ఈ విధానంలో తేయాకు ఉత్పత్తి ఏనుగులకు ఏమాత్రం హాని కలిగించదు. అస్సాంలో ఏనుగుల సంతతి 5620 వరకు ఉంది. 2014-15 ఏనుగుల దాడి వల్ల 54 మంది చనిపోయారు. 2014-16లో ఉదల్‌గురిలో 52 మంది ఏనుగుల వల్లనే చనిపోగా సంఘర్షణల్లో 14 ఏనుగులు చంపివేయబడ్డాయి. తేయాకు తోటల్లో ఏనుగుల సంరక్షణ సామర్థ్యాలు పరిగణించే విధానాలు అభివృద్ధి చెందాయి. విద్యుత్ తీగలవల్ల ఎలాంటి హానిలేకుండా తేయాకు తోటల్లో ఏనుగులు స్వేచ్ఛగా సంచరించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏనుగులు గాయపడడం, కందకాల్లో పడి మృతిచెందడం వంటివి ఏవీ లేకుండా ఎలా తోటల్లో ఏనుగులు మసలుతున్నాయో పర్యవేక్షిస్తున్నారు. తోటల్లో వాడే రసాయనాల వల్ల ఏనుగులకు ప్రాణాలు పోయే ముప్పురాకుండా చూస్తున్నారు. ఖైరని, కచబరి రెండు వ్యవసాయ క్షేత్రాల మధ్య 10 నుంచి 12 కి.మీ దూరం ఉంటుంది. ఈ రెండు తేయాకు తోటల్లో ఏనుగులు అటుఇటు విచ్చల విడిగా తిరుగుతూ తేయాకు తోటలను అపరిమితంగా తినివేస్తున్నాయి. అందుకని జామ,పనస తదితర చెట్లను కూడా ఈ తేయాకు క్షేత్రాల్లో పెంచుతున్నారు. ఇక్కడ పర్యావరణ వ్యవస్థ చక్కగా ఉంటుంది. పెద్దపెద్ద కందకాలు ముళ్లకంచెలు వంటివి లేకుండా ఏనుగులు వచ్చిపోడానికి సులువైన మార్గం ఏర్పరిచారు.

వేతన సవరణ కోసం మున్సిపల్ కార్మికుల పోరు

పి.శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు వ్యవస్థ రద్దవుతుందని కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ అవుతారని, ఆలోపు వేతనాలు పెంచుతారని ఎన్నో ఆశలతో గత మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశే ఎదురవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై ముచ్చటగా మూడవ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్టీసీ కార్మికులకు పిఆర్‌సి ద్వారా వేతనాలు పెంచారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేసిలు, మంత్రులు, ముఖ్యమంత్రికి సైతం వేతనాలు పెరిగాయి. ఈ మధ్యకాలంలోనే అంగన్‌వాడీ, ఆశా, విఆర్‌ఏ, 108 హోంగార్డులు, విఓఏలకు కూడా వేతనాలు పెంచారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా 2015 జూలైలో సమ్మె చేసిన సందర్భంగా హైదరాబాద్ జిహెచ్ఎంసిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు 2015 ఆగస్టులో వేతనాలు పెంచారు. రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లలో, మున్సిపాల్టీలలో పనిచేస్తున్న వారికి పెంచుతామని హామీ ఇచ్చి కమిటీ వేసింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వేతనాలు పెంచలేదు. తిరిగి రెండవసారి 2017 మే 23న జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు రూ. 1500లు చొప్పున పెంచినెలకు 14వేలు నిర్ణయించారు. కానీ మూడేళ్లగా జిల్లాలోని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, నగరపంచాయితీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మాత్రం వేతనాలు పెంచకుండా ముఖ్యమంత్రి మొండిచెయ్యి చూపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను వారి పి.ఎఫ్ ఖాతాల ఆధారంగా పర్మినెంట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికుల వలే మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కూడా పి.ఎఫ్ ఖాతాలు ఉన్నాయి. అయినా మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ గురించి ప్రభుత్వం ఊసెత్తడం లేదు. జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులవలే మాకూ వేతనాలు పెంచాలని, విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లుగానే పి.ఎఫ్ ఖాతాల ఆధారంగా మున్సిపల్ కార్మికులను కూడా పర్మినెంట్ చేయాలని తెలంగాణరాష్ట్ర మున్సిపల్‌కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. జి.హెచ్.యం.సితో సహా రాష్ట్రంలోని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, నగర పంచాయితీలలో పారిశుద్ధ్యం, పార్కులు, వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైటింగ్, మలేరియా, డ్రైవర్లతో పాటు వివిధ కేటగిరిలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులుగా సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారు. మున్సిపల్ కార్మికుల్లో అత్యధికులు దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలు, పారిశుద్ధ్య పనులను సమాజంలోని ఇతర కులాలు, వర్గాల వారు అసహ్యించుకొని దూరంగా ఉన్న నేపథ్యంలో దళితులైన మున్సిపల్ కార్మికులు సమాజ హితం కోరి తరతరాలుగా ఈ పనుల్లో కొనసాగుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసి భావిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు 2015 జూలై నెలలో వేతనాన్ని రూ.8,500 నుండి రూ. 12,500లకు పెంచారు. మళ్లీ 2017 మే 23న మరోసారి 1500లు పెంచి నెలకు 14వేలుగా వేతనాన్ని నిర్ణయించారు. జి.హెచ్.యంసిలో ప్రభుత్వం రెండు దఫాలుగా వేతనాలు పెంచడం పట్ల జేఏసి హర్షం వ్యక్తం చేస్తున్నది. కానీ కేవలం జి.హెచ్.యం.సిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు మాత్రమే వేతనాలు పెంచి జిల్లాల్లో పనిచేస్తున్న మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు నగర పంచాయితీల కార్మికులకు వేతనాలు పెంచకపోవడం అన్యాయం.

సుప్రీంకోర్టు ఈ మధ్యకాలంలోనే ఒకే రకమైన పనులు చేస్తున్న వారి మధ్య వేతన వ్యత్యాసాలుండరాదని, కాంట్రాక్టు కార్మికుడికి సైతం పర్మినెంట్ ఉద్యోగితోపాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పునిచ్చింది. అందుకు విరుద్ధంగా ఒకే రకమైన పనులు చేసేకాంట్రాక్టు కార్మికులకు జి.హెచ్.యంసిలో ఒక రకంగా జిల్లాల్లో మరో రకంగా వేతనాలుండటం మరీ దారుణం. సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి మున్సిపల్ కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. 2005 నుండి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు 8వ పిఆర్‌సిలో నిర్ణయించిన పర్మినెంట్ ఉద్యోగి మినిమమ్ బేసిక్‌నే కనీస వేతనంగా చెల్లిస్తున్నారు. ఇది 8వ,9వ పిఆర్‌సిలలో అమలైంది. ఆ వేతనాలనే రాష్ట్రవ్యాప్తంగా అందరికీ అమలు చేశారు. 2014 జూన్ 2 నుండి తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు 10వ పిఆర్‌సిని అమలు చేస్తున్నారు. గత సాంప్రదాయం ప్రకారం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు 10వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ పే ని కేటగిరిలను బట్టి కనీస వేతనాలుగా అమలు చేయాలి. కాని అలా చేయడం లేదు. అంతేకాకుండా రాష్ట్రంలో వివిధ శాఖలు సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ వారికి వేతనాలు నిర్ణయిస్తూ జి.వో.నెం 14ను 2016 ఫిబ్రవరి 19న విడుదల చేశారు. దాని ప్రకారం మున్సిపాల్టీలు కార్పొరేషన్లు, నగర పంచాయితీల్లో పనిచేస్తున్న వివిధ కేటగిరిల వారికి నెలకు రూ. 12వేలు, 15వేలు, 17,500లు వారివారి కేటగిరిలను బట్టి నిర్ణయించి అమలు చేయాలి. జి.వో.నెం.14 విడుదలై 17 నెలలు గడుస్తున్నా నేటికీ జి.వో నెం.14 మున్సిపల్ కార్మికులందరికీ అమలు చేయడం లేదు. ఇచ్చే అతి తక్కువ వేతనాలు నెలనెలా ఇవ్వకుండా అనేక మున్సిపాలిటీలలో పెండింగులో పెడుతున్నారు. దీంతో రెక్కాడితే కాని డొక్కాడని మున్సిపల్ కార్మికుల దుస్థితి పగలనక, రేయనక ఆరుకాలం చెమటోడ్చి శ్రమను ధారపోసినా చాలీచాలని వేతనాలతో కార్మికులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని జీవనం గడుపుతున్నారు. ఆర్థికసమస్యలతో సతమతమవుతున్న పిల్లల చదువులు సైతం మాన్పించి కూలీ పనులు చేయిస్తున్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాలలో పి.ఎఫ్,.ఇ.యస్.ఐ కోసం కార్మికుల వేతనాల్లో డబ్బులు కోత కోస్తున్నారు. కాని వారి ఖాతాల్లో జమ చేయడం లేదు. పి.ఎఫ్.ఇ.యస్.ఐ డబ్బుల్లో లక్షలాది రూపాయల అవినీతి జరుగుతున్నది. కార్మికులకు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలివ్వాలని, పి.ఎఫ్, ఇ.యస్.ఐ ఖాతాలను కచ్చితంగా నిర్వహించాలని, విద్యుత్‌శక్తి శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల్ని పర్మినెంట్ చేస్తున్నట్లుగానే మున్సిపల్ కార్మికుల్ని కూడా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి పోరాటాలే మార్గమని రాష్ట్రంలో మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మిక సంఘాలు మున్సిపల్ జేఏసీగా ఏర్పడి జిల్లాల వారీగా సదస్సులు, ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 4న రాష్ట్ర మున్సిపల్ పంచాయితీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ టోకెన్ సమ్మె నోటీసు ఇచ్చారు. సమస్యలను పరిష్కరించనట్లయితే 29,30 తేదీలలో టోకెన్ సమ్మె చేస్తున్నట్లు మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపిచ్చారు.

(రచయిత: ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్)

నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

ఏలూరు-ప్రభాతవార్త: వాటర్ రిసోర్సెస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 18వ తేదీ శుక్రవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రానున్నట్లు ఏలూరు ఎంపి మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) చెప్పారు. ఏలూరులో గురువారం పార్లమెంటు స్టాండింగ్ కమిటీ పర్యటనా విశేషాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపి బాబు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి 11.30 గంటలకు కొయ్యలగూడెం శివాజీ అతిథి గృహానికి చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి పర్యటనా మార్గంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పైపులైన్లు, తదితరాలు సందర్శించి మధ్యాహ్నం 1 గంటకు పోలవరం ప్రాజెక్టుకు ఈ కమిటీ చేరుకుంటుందన్నారు. మధ్యాహ్నం 1 గంట నుండి 1.30 గంటల వరకూ పోలవరం ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని కమిటీ సభ్యులు పరిశీలిస్తారన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఏలూరు చేరుకుంటారని యంపి మాగంటి బాబు చెప్పారు. సాయంత్రం 7.30 గంటలకు ఏలూరులోని తమ నివాస గృహానికి సభ్యులు చేరుకుంటారని తెలిపారు. తిరిగి రాత్రి 9.30 గంటలకు విజయవాడ చేరుకుంటారన్నారు. ఏపి నుండి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న లోక్‌సభ సభ్యులు హుకుంసింగ్‌తో పాటు లోక్‌సభ సభ్యులు వి.సత్యభామ, అపురూప పద్దార్, మాగంటి మురళీమోహన్, రాజ్యసభ సభ్యులు సర్దార్ బలివిందర్ యస్.బుహందర్, హర్షవర్ధన్ సింగ్ దుంగర్పు, ఆనంద్ భాస్కర్ రాపోలు, ప్రదీప్ టమ్టా, ఎ.వి.స్వామి, డాక్టర్ సిద్ధాంత్ మహాపాత్రలతో పాటు లోక్‌సభ సెక్రెటేరియట్‌కు చెందిన నలుగురు ఉన్నతాధికారులు, వాటర్ రిసోర్సెస్‌కు సంబంధించిన మరో ఐదుగురు ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొంటారని చెప్పారు.



ఏలూరులో గురువారం వాటర్ రిసోర్సెస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటనా వివరాలు వెల్లడిస్తున్న ఏలూరు యంపి మాగంటి బాబు

స్టాండింగ్ కమిటీలో 31 మంది ఎంపిలు: పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్న జలవనరుల పార్లమెంటు స్టాండింగ్ కమిటీలో మొత్తం 31 మంది ఎంపిలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి హుకుం సింగ్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా యంపిలు రాధేశ్యామ్ బిస్వాస్, దేవుసిన్హ్ జెసింగ్‌భాయ్ చౌహాన్, సుధీర్ గుప్త, ప్రకాష్ బి.జక్కిరి, బి.వినోద్‌కుమార్, మోహన్‌భాయ్ కుందారియా, మాగంటి మురళీమోహన్, సిద్ధాంత్ మోహపాత్ర, అభిజిత్ ముఖర్జీ, సుభాష్ పటేల్, సంజయ్‌కాక రామచంద్ర పాటిల్, విజయసిన్హ్ మోహిత్ పాటిల్, అపరూప పొద్దార్, విష్ణు దయాళ్ రామ్, యస్.పి.వై.రెడ్డి, రామ్‌ప్రసాద్ శర్మ, వి.సత్యభామ, వి.ఎల్లూసింగ్, లీలాధర్ జాయ్ వాఘేలా, డింపుల్ యాదవ్, సర్దార్ బల్వీందర్‌సింగ్ భుండర్ , హర్షవర్ధన్ సింగ్, మీర్ మహ్మద్ పాయజ్, డాక్టర్ భూషన్‌లాల్, సంజీవ్‌కుమార్, హిషే లాచుంగ్పా, ఆనంద్ భాస్కర్ రాపోలు, సంజయ్ సేఠ్, ఎ.వి.స్వామి, ప్రదీప్ తంతాలు సభ్యులుగా ఉన్నారు.

నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వండి: రాష్ట్ర విభజనతో ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపరిచేందుకు తన శక్తిమేర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అయితే కొంతమంది రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే రాజకీయ పోరాటం చేయాలే తప్ప నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం ప్రతిపక్ష నేత వై.యస్.జగన్ వంటి వారికి తగదని మాగంటి బాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి మంచి సూచనలు సలహాలు అందించి అభివృద్ధిలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తే హర్షిస్తామన్నారు. సంస్కృతి, సంస్కారం లేని మాటలతో ప్రజలను రెచ్చగొడితే వారు హర్షించరనే వాస్తవాన్ని గ్రహించాలని ఆయన హితవు పలికారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టు సందర్శించిన లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ, పలువురు కమ్యూనిస్టు నాయకులు పనుల ప్రగతిని చూసి అభినందించారన్నారు. పోలవరం మనకు వరం లాంటిదని 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గ్రావిటీ ద్వారా 2018 నాటికి నీరు అందించాలని 2019 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలనే తలంపుతో ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి ప్రతిపక్షనేత వై.యస్.జగన్ అడుగడుగునా అడ్డు తగులుతూనే ఉన్నారని ఆయన చెప్పారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే వారిని ప్రజలు ఒక కంట కనిపెడుతున్నారనే వాస్తవాన్ని వారు మరువకూడదన్నారు.

ఈ సమావేశంలో యంపి మాగంటి బాబుతో పాటు జిల్లా పరిషత్తు ఛైర్మన్ ముళ్లపూడి బాపి రాజు తదితరులు ఉన్నారు.

అభిమానిపై బాలకృష్ణ దాడి!



అభిమానిపై దాడిచేస్తున్న సినీనటుడు బాలకృష్ణ

నంద్యాల, ఆగస్టు 17 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారానికి వచ్చిన సినీనటుడు, హిందూపురం శాసనసభ్యుడు బాలకృష్ణ నంద్యాలలోని ఓ లాడ్జిలో తనను కలిసేందుకు వచ్చిన ఒక అభిమానిపై దాడి చేయడం వివాదాస్పదమైంది. తెలుగు దేశంపార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నింపాలని సినీనటుడు బాలకృష్ణను నంద్యాల, గోస్పాడు ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు రోడ్‌షో నిర్వహింపజేశారు. రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తూ బాలకృష్ణ ముందుకు పోయారు. ప్రచారం అయిపోయిన తరువాత ఒక లాడ్జిలో బాలకృష్ణ అభిమానులు ఆయనను కలుసుకునేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఒక వీరాభిమాని సెల్ఫీ తీసుకునేందుకు పోయి బాలకృష్ణకు చేరువగా వెళ్లడంతో ఆయన ఆగ్రహానికి గురై అభిమానిపై దాడికి దిగారు. దీంతో అభిమాని బిత్తరపోయాడు. నంద్యాల ఉప ఎన్నిక సమయంలో బాలకృష్ణ అనుచిత ప్రవర్తన అటు ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలమయ్యే అవకాశాలు ఉండటంతో టిడిపి శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది. బాలకృష్ణ అసహనంతో అభిమానిపై దాడిచేయడం రాష్ట్రవ్యాప్తంగా అభిమాన సంఘాల్లో సంచలనమైంది.

బెజవాడలో ఘోరం

సినిమా అవకాశాల పేరుతో మోసం

తనపై అత్యాచారయత్నం చేశారంటూ వర్ధమాన నటి ఫిర్యాదు

డైరెక్టర్,నటుడిపై కేసు నమోదు చేసిన పటమట పోలీసులు

పోలీసుల అదుపులో డైరెక్టర్

విజయవాడ క్రైం,ఆగస్టు 17,ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒక మహిళ తనకు తీవ్ర అవమానం జరిగిందని, తనపై అత్యాచారయత్నం చేశారని పేర్కొంటూ పోలీసులను ఫిర్యాదు చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. ఏ రోజు మహిళ అర్ధరాత్రి ఒంటరిగా నడిచి వెళ్తే ఆ రోజే స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్ముడు చెప్పిన మాటలను వెక్కిరిస్తూ పట్టపగలే జరిగిన ఈ ఘోరం సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. సేకరించిన వివరాల ప్రకారం హీరో సృజన్,డైరెక్టర్ చలపతులు తనకు సినిమా అవకాశాలిప్పిస్తానని నమ్మించి,సినిమా షూటింగ్ ఉందని తనను భీమవరం కారులో తీసుకెళ్తూ తనపై లైంగిక వేధింపులు పాల్పడ్డారని, తాను ఎదిరించడంతో ఆ పెనుగులాటలో నిడమానూరు వద్ద కారు ప్రమాదానికి గురైందని సదరు వర్ధమాన నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఈ ఘటనపై సదరు వర్ధమాన నటి మంగళవారం ఫిర్యాదు చేయడంతో కారును డ్రైవ్ చేసిన డైరెక్టర్ చలపతిరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సినిమా అవకాశాలను ఇప్పిస్తామంటూ నగరంలో ఒక ముఠా హల్‌చల్ చేస్తోందనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా జరిగిన ఈ ఘటన దీనికి అద్దం పడుతోంది. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు నిందితులు గతంలో కూడ ఇటువంటి నేరాలకు పాల్పడ్డారా లేదా అనే విషయమై కూపీ లాగుతున్నట్లు సమాచారం.

బాబు, జగన్‌లు కేసుల నుంచి తప్పించుకొనేందుకు డ్రామాలు

ప్రత్యేక హోదా కావాలని మోడీని ఎందుకు నిలదీయడం లేదు

నంద్యాలలో ఎన్నికల సమయంలో టిడిపికి మైనార్టీలు గుర్తుకు వచ్చారా? ఎఐసిసి మైనార్టీ చైర్మన్ కుర్షీద్ అహ్మద్ సయ్యద్‌జీ

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 17 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా నంద్యాల ఉపఎన్నికల్లో టిడిపి వైఎస్సార్సీలు డబ్బుతో ఓట్లు కోనాలని చూస్తున్నారని ఎఐసిసి మైనార్టీ చైర్మన్ కుర్షిద్ అహ్మద్ సయ్యదిజీ ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల్లో జరుగుతున్న ఎన్నికలతో వైసిపి, టిడిపి పార్టీలు 2019 ఎన్నికల్లో తమదే విజయం అనుకోడం వారి వెర్రి అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు రూ.వేల కోట్లు ఈ పార్టీలు ఖర్చు చేస్తున్నాయని,ఈ దారుణాన్ని ఓటర్లు గ్రహిస్తున్నారని అన్నారు. అధికారంతో ప్రజల ధనాన్ని దోచుకోవడమే టిడిపి, వైసిపి పార్టీ పన్నాగం అన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓటుకు నోటు కేసులో బయట పడటానికి ప్రత్యేక హోదా రాకుండా రా ష్ట్రాని తాకట్టు పెట్టారు. ప్రతిపక్ష నేత జగన్ అక్రమ ఆస్తుల విషయంలో జైలుకు వెళతాననే భయంతో మోది అనుగ్రహాని పొంది రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో సిఎంపై ఒత్తిడి తేవడం లేదన్నారు. వీరిద్దరు మోడీకి నాణ్యం లాంటి వారు, బొమ్మయిన, బొరుసైన ఒకటే అన్నారు. చం ద్రబాబు నాయుడుకి నంద్యాల ఎన్నికల సమయంలోనే మైనార్టీలు గుర్తుకు వచ్చారా అన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మైనార్టీలకు ఒక్క పదవి కూడ ఇవ్వని బాబు ఓట్లకోసం అభివృద్ధి పదవులు ఇస్తామని మోసగిస్తున్నారు. కేంద్రంలో దళితులపై మైనార్టీలపై మోది ప్రభుత్వం దాడులు చేస్తున్న ఎందుకు వీరు ప్రశ్నించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నంద్యాల్లో తమ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేసేందుకు వచ్చారన్నారు. తప్పక నంద్యాల ప్రజలు సెక్యూలర్ అభ్యర్థులనే గెలిపిస్తారని దీమ వ్యక్తం చేశారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ మొదటి నుంచి ప్రజలకు సేవచేసే పార్టీ అని, ప్రజల కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కేంద్రంలోని మోది ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, తానేదో గోప్పగా చేస్తున్నానని చెప్పుకుంటున్నాడని, నల్లధనాన్ని బయటకు తెస్తానని చెప్పిన మోది ఇప్పటికీ దాని విషయంపై ప్రస్థావన తేవడం లేదన్నారు. దేశంలో అక్రమ ధనాన్ని బయట పెడతానని రూ.వేల కోట్లు వున్న అక్ర మార్కులతో చేయికలిపి రూ. కోట్లు కూడ బెట్టుకున్నాడే తప్ప దేశంలో అవినీతి డబ్బును తీసింది లేదన్నారు. జియస్‌టి పేరుతో దేశ ప్రజలు అన్ని నితత్యావసర వస్తువులు,ప్రధానం మ ందులు విపరీతంగా రెట్టింపు ధరలు పలుకుతున్నాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ధరలు తగ్గిస్తానని చెప్పిన మోది మూడింతలుగా ధరలు పెంచేసి కనీసం సామాన్యుడు మూడు పూటల తినడానికి అన్నం లేకుండా చేసిన ఘనుడు మోది అని పేర్కొన్నారు.



గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి మైనార్టీ చైర్మన్ కుర్షిద్ అహ్మద్ సయ్యదిజీ

రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని దీమా వ్యక్తం చేశారు. నంద్యాల ఎన్నికల్లో తప్పక కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకాయం అన్నారు. ముస్లిం మైనార్టీ స్టూడెంట్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు సలీం అలీఖాన్ ప్రచూరించిన మైనార్టీ సంక్షేమ పథకాల పోస్టరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

ఎన్‌హెచ్ఎఐ భూసేకరణపై హైకోర్టు స్టే

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరోసారి చుక్కెదురైంది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) తరఫున జరుపుతున్న భూ సేకరణపై న్యాయస్థానం గురువారం స్టే విధించింది. పోరంకి-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణపై 72 మంది బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎన్‌హెచ్ఏఐ 1956 చట్టంకింద పోరంకి నుంచి మచిలీ పట్నం హైవేలో 2009లో భూసేకరణ జరిపి వారికి ఇంతవరకు ఎలాంటి పరిహారంచెల్లించలేదని పిటిషన్ వేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇప్పుడున్న మార్కెట్ విలు ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది రచనారెడ్డి హైకోర్టును కోరారు. దాదాపు ఎనిమిదేళ్ళుగడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించకుండా ఎలాంటి నోటీసు లు ఇవ్వకుండా అక్రమంగా అక్కడున్న ఇళ్ళన్నీ తొలగించారని పిటిషనర్ పేర్కొన్నారు. కోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకు ఎలాంటి కూల్చివేతలు, తరలింపు కార్యక్రమాలు జరపొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. భూసేకరణకు సంబంధించిన రికార్డులన్నీ సెప్టెంబర్ 5లోపు ఎన్‌హెచ్ఏఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 5కు వాయిదా వేశారు.

మాజీ ఎంపి గంగుల ప్రతాప్‌రెడ్డి వైఎస్సార్సీ సభ్యుడు కాదు

వైఎస్సార్సీ జనరల్ సెక్రటరీ విజయసాయిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మాజీ ఎంపి గంగుల ప్రతాప్‌రెడ్డి వైస్సార్సీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుందని, అయితే ఆ ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వైఎస్సార్సీ జనరల్ సెక్రటరీ విజయసాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మా పార్టీలో చేరలేదని, మా సభ్యుడు కాదని, మా పార్టీ నాయకుడు కాదని ప్రకటనలలో పేర్కొన్నారు.

హాజ్ యాత్రికుల బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు17 ప్రభాతవార్త: హాజ్ యాత్రికుల బస్సులను జెండా ఊపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఏపీనుంచి 2900మందిని హాజ్‌యాత్రకు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి నేరుగా హాజ్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి నేరుగా హాజ్‌కు పంపే ఏర్పాట్లు చేశామని అన్నారు. కడప, విజయవాడలో హాజ్‌హౌస్‌లు నిర్మిస్తామని, కర్నూలులో ఉర్దూ వర్శిటీ పెడతామని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు ముస్లింలను ఆదుకునే బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇమాములకు, మౌజములకు గౌరవ భృతి ఇస్తున్నామని, ముస్లిం ఆడపిల్లల పెళ్లిళ్లకు డబ్బును నేరుగా వారి ఖాతాల్లో వేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

కైలాస సదన్‌కు భూమి పూజ

ధర్మకర్తల మండలికి రెన్యువల్ అవకాశం లేదు: దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు

శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వ రాలయ పరిధిలో వందగదుల సత్రం కైలాససదన్‌కు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు గురువారం భూమిపూజ చేశారు. ఆలయ పరిధిలోని లోబావినందు సుమారు రూ.16కోట్లతో వందగదుల సత్రం నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిధులుగా రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు,మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డిలు హాజరయ్యారు. వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాణిక్యాలరావు విలేకరులతో మాట్లాడుతూ రోజురోజుకు శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తజన రద్దీ పెరుగుతున్న దృష్ట్యా బసవసతి కల్పనపై దృష్టిసారించామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున దాతల సహకారంతో వసతిగృహాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు.నేడు భూమిపూజ చేసిన నిర్మాణాన్ని వందగదులు కాకుండా 120గదులు నిర్మించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి పదవీకాలం పొడిగింపుపై ఓ ప్రశ్నకు సమాధానంగా అలాంటి అవకాశం చట్టంలో లేదని మళ్లీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాల్సిందే అని మంత్రి స్పష్టంచేశారు. మాస్టర్‌ప్లాన్ ఖచ్చితంగా అమలుచేసి తీరుతామని భవిష్యత్తు అవసరాలు, ఆలయ పరిసరాలు ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా ఉండేలా అమలుచేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. మూడేళ్ళలో మాస్టర్‌ప్లాన్ అమలుచేసే విధంగా ఆమోదం పొందిందని నిర్వాసితులకు పరిహారాలు కలెక్టర్ ఖరారు చేయగానే పనులు ప్రారంభిస్తామన్నారు. స్వర్ణముఃనది ప్రక్షాళన కూడా రెండు విభాగాలుగా ఉంటుందని, తొలుత మున్సిపాలిటీ పరిధిలోను, రెండోది దేవస్థానం పరిధిలో ప్రక్షాళన చేసి సుందరీకరణ చేయనున్నట్లు వెల్లడించారు. స్కిట్ కళాశాల పూర్వవైభవం తీసుకురావడానికి ఏం చేయాలని పరిశీలనలో ఉందన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న భక్తుల అవసరాల దృష్ట్యా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోం దన్నారు. అవసరమైన అనుమతులన్నీ ప్రభు త్వం ఇస్తుందని భక్తులకు పెద్దపీఠ వేస్తామన్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గురవయ్యనాయుడు మాట్లాడుతూ తమ కల ఐదు వేలమందికి బస వసతి కల్పించడమే అని అయితే అధికారుల అభ్య ర్ధనలతో ఆలస్యం జరిగిందని ఇప్పటికైనా సత్రాల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆశీస్సులు ఉంటే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈదశలో మంత్రి జోక్యం చేసుకుని దాతలను తీసుకువచ్చి సత్రాలు నిర్మించి ఉండాల్సిందని పదవీకాలం పూర్తవుతున్న తరుణంలో అధికారులు సహకరిం చలేదనడం సరికాదన్నారు. అయితే ధర్మకర్తల మం డలి ఛైర్మన్ తాము ఏ పాలకమండలి చేయని విధంగా రూ.16కోట్లు దాతల నుంచి సేకరించి మహాకుంభాభిషేకంతో శివాలయాన్ని బంగారుమయం చేశామని గుర్తు చేశారు. కార్యక్రమాల్లో ఇఓ డి.భ్రమరాంబ, మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కోలా.ఆనంద్, బోర్డు సభ్యులు లోకనాధంనాయుడు, నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మాణిక్యాలరావు, మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డిలు

శ్రీవారి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల్లో

మంచి వర్షాలు కురవాలి

తిరుమలలో మంత్రి మాణిక్యాలరావు

తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్త: కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటే శ్వరస్వామి వారి ఆశీస్సులు, కరుణా కటాక్షాలతో సకా లంలో వర్షాలు కురిసి ప్రజలుసంతోషంగా వుండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయశాఖామంత్రి పి.మాణిక్యాలరావు తెలిపారు. తెలుగు ప్రజలు సంతోషంగా వుండాలని ఆకాంక్షించారు. శ్రీవారి దర్శనార్థం రాష్ట్రమంత్రి పి.మాణిక్యాలరావు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో స్వామి వారినిదర్శించుకుని కానుకలు సమ ర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి తరపున రిసెప్షన్ డిప్యూటీ ఇవో పి.హరీంద్ర నాథ్,ఆలయడిప్యూటీ ఇవో కోదండరామారావు,ఆలయ పేష్కార్ రమేశ్, ఓఎస్‌డి లక్ష్మీనారాయణయాదవ్ దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీదే విజయం

గెలవలేమని తెలిసే అసత్య ప్రచారాలు

వైఎస్సార్సీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన, వెయ్యి మంది చంద్రబాబులు వచ్చినా నంద్యాలలో వైఎస్సార్సీ విజయం సాధిస్తుందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు, అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. వందల కోట్ల రూపాయలు కుమ్మరించినా నంద్యాల ప్రజల మనసులను గెలవడం చంద్రబాబు ప్రభుత్వానికి సాధ్యం కాదన్నారు. గురువారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతే టిడిపికి బతుకులేదనే స్థాయిలోకి వెళ్లిపోయి ఏదోవిధంగా గెలువాలని అడ్డదారులు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎంపి గంగుల ప్రతాప్‌రెడ్డి వైఎస్సార్సీలో ఎప్పుడూ పనిచేయలేదని, ఆయన టిడిపిలోకి పోతున్నారని, దీంతో వైసిపికి ఎదురుదెబ్బ అంటూ అసత్య ప్రచారాలు చేయడం దారుణమన్నారు. ఎంతో మంది టిడిపి నుంచి వైఎస్సార్సీలోకి వచ్చారని, ఎంఎల్‌సి పదవిని కూడా వదులుకోని శిల్పా చక్రపాణి రెడ్డి వైఎస్సార్సీలో వచ్చారని గుర్తుచేశారు. 23న జరిగే నంద్యాల ఉప ఎన్నికను సిఎం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏదోవిధంగా గెలువాలని ప్రయత్నిస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. నంద్యాల ఓటర్లను మభ్యపెట్టి, లోబరుచుకుని గెలువాలనే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌ను మరో పది సంవత్సరాల పాటు పొడగిస్తూ కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రకటించారన్నారు. దీంతో ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలు మరో పది సంవత్సరాలు లాభం పొందే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక హోదా లేకపోయినా పర్వాలేదు, ప్రత్యేక హోదాకు విలువ లేదని, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోకి వచ్చినా తరువాత ప్రత్యేక హోదా ఉన్నా లేకపోయినా ఒకటేనంటూ సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి సుజనా చౌదరిలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఏపికి ప్రత్యేక హోదా ఉంటే మన రాష్ట్రానికి సైతం పారిశ్రామిక ప్రోత్సాహకాలు వచ్చేవన్నారు. ప్రత్యేక హోదాను అడగకుండా సిఎం తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. కేబినెట్ నిర్ణయాన్ని అరుణ్‌జైట్లీ ప్రకటించిన తరువాత ఏపి ఎంతగా నష్టపోయిందో తెలుసుకుని బాధపడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

తిరుమలను వీడని జోరువర్షం

తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్త: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రెండురోజు లుగా వర్షం తిరుమలను వీడటంలేదు. వరుసగా జోరుగా కురుస్తున్న వర్షాలకు తిరుమలలోని ప్రధాన జలాశయాలక ునీరుచేరింది. కురుస్తున్న వర్షాలకు తిరుమల కొండ జలమయమైంది. విపరీతమైన పొగమంచు.చలి కమ్ముకుంది. గురు వారం ఉదయం కూడా భారీగా వర్షం కురి సింది.వర్షంతో భక్తులు తీవ్రఇబ్బందులు పడుతూ తడిసిముద్దవుతున్నారు. ఆలయం ముందు ఎప్పటికప్పుడు వర్షపునీటిని తోడేస్తున్నారు. స్వామివారి దర్శనానంతరం ఆలయంవెలుపలకు వచ్చిన భక్తులు వర్షంలోనే తడుస్తూ గదులకు చేరుకోవాల్సివచ్చింది. వర్షంతో ఘాట్‌రోడ్లపై వాహనాలు జాగ్రత్తగా ప్రయాణించేశాయి. పొగ మంచుతో వాహనాలు ఘాట్‌లో మెల్లగా సాగా లని విజిలెన్స్ సిబ్బంది ప్రచారం చేస్తున్నారు. తిరుమలలో చల్లటిగాలులువీస్తుండటంతో భక్తులు గదులనుంచి బయటకురావడానికి ఇబ్బంది పడుతున్నారు.

పోలీసు వ్యవస్థ రూపురేఖలు మార్చిన ఘనత కెసిఆర్‌దే

హోంమంత్రి నాయిని



గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో పోలీసు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు నాయిని, మహేందర్‌రెడ్డి

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 17, ప్రభాతవార్త: పోలీసు వ్యవస్థ రూపురేఖలను మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ పేరుతో తెలంగాణలో పోలీసు వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు మరింత దగ్గర చేస్తున్నామని తెలిపారు. గచ్చిబౌలిలో అత్యాధునిక హంగులతో 5.50కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన భవనాన్ని గురువారం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణా శాఖమంత్రి మహేందర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ భవనంలో మాదాపూర్ డిసిపి కార్యాలయం, ఎసిపి కార్యాలయం, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్‌లు కొలువుదీరనున్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు గతంలో పోలీసుల పనితీరును, ప్రస్తుత పోలీసుల పనితీరును బేరీజు వేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసు శాఖ పటిష్టానికి చర్యలు తీసుకున్నారని, శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆశించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న తెలంగాణ పోలీసులు దేశంలోనే నెంబర్‌వన్‌గా పేరు తెచ్చుకున్నారని, స్వయంగా కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ విషయం చెప్పారన్నారు. ఒకేసారి 350కోట్ల నిధులు కేటాయించి ప్రతి పోలీస్ స్టేషన్‌కు అధునాతన పెట్రోలింగ్ వాహనాన్ని అందించారని, ఒకే రోజు 550వాహనాలను అందించినట్లు తెలిపారు. నేడు అమెరికాను తలదన్నే విధంగా పోలీసు శాఖలో అత్యాధునిక పరికరాలను అందుబాటులో ఉంచుతున్నామని, సిసి కెమెరాలతో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. నేడు తెలంగాణలో పోలీసులు మనోస్థైర్యం పెరిగి విజయవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్‌ను 2కోట్ల రూపాయలతో ఆధునీకరించే పనులు సైతం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి సైతం తెలంగాణ పోలీసుల పనితీరును మెచ్చుకున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం షీ టీమ్స్, సిసి కెమెరాల ఏర్పాటు శాంతిభద్రతల్లో ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. శాంతిభద్రతలతో పాటు తెలంగాణ పోలీసులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారని తెలిపారు. హరితహారంలో పాల్గొని 93లక్షల మొక్కలు నాటా రని, మిషన్ కాకతీయలో భాగంగా పలు చెరు వులను దత్తత తీసుకొని అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా కొత్త భవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, హమీద్‌పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, రాష్ట్ర పోలీస్ హౌజింగ్ సొసైటీ చైర్మన్ కోలేటి దామోదర్, హోంశాఖ కార్యదర్శి రాజీవ్ త్రివేది, సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యాలతో పాటు అధికారులు సివి.ఆనంద్, షానవాజ్ ఖాసీం, క్రిష్ణప్రసాద్, విశ్వప్రసాద్, రమణ కుమార్‌లతో పాటు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



గురువారం సంగారెడ్డిలో జగ్గారెడ్డిని అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

జగ్గారెడ్డి దీక్ష భగ్నం

- సంగారెడ్డికి రావలసిన మెడికల్ కళాశాలను సిఎం కెసిఆర్ మంత్రి హారిష్‌రావులు సిద్దిపేటకు తరలించుకు పోయారు
- ప్రజా ఉద్యమాలను పోలీసులతో అణచలేరు
- మెడికల్ కళాశాల వచ్చేంతవరకు ఉద్యమం ఆగదు
- మీడియా సమావేశంలో నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి / సంగారెడ్డి

సంగారెడ్డికి మంజూరైన మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కేసీఆర్, నీటి పారుదల శాఖమంత్రి హారీష్‌రావులు సిద్దిపేటకు తరలించుకు పోయారని, సంగారెడ్డి జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి, మంత్రి వివక్ష చూపుతున్నారని, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. గురువారం సంగారెడ్డిలోని తన నివాసం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ర్యాలీతో కలెక్టరేట్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్షకు వస్తుండగా టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టు చేసి అక్కడి నుంచి పుల్కల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టును జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి సిద్దిపేట వైపే మొగ్గు చూపుతున్నారని, నీళ్లు, నిధులు, నియామకాలు, సిద్దిపేటకే తరలించుకు పోతున్నారని విమర్శించారు. మిగితా ప్రజల భాగోగులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడిపిస్తున్నారని, ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని, కేవలం నిర్బంధం అమలవుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ హాయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వ ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి హారీష్‌రావు పక్షపాత దోరణిలో సంగారెడ్డిలో ఏర్పాటు కావల్సిన మెడికల్ కళాశాలను సిద్దిపేటలో ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మూడు నెలల క్రితం ఆందోళనలు చేపట్టామని అయినప్పటికి స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్, మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ఏలాంటి చొరవ చూపలేదన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించే వరకు పోరాటం చేస్తామని జగ్గారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మేన్ తోపాజీ అనంత్‌కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్న శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాథ్యూస్, కాంగ్రేస్ నాయకులు ప్రకాశ్, రాంకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాత నోట్ల ముఠా అరెస్ట్

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 17, ప్రభాతవార్త: చెలామణీలోలేని కరెన్సీని మార్పిడి చేసేందుకు యత్నించిన ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వైజాగ్‌కు చెందిన మంజుల ఆర్.జోషి (37), కృష్ణా జిల్లాకు చెందిన నాగ వెంకట గౌరీ శంకర్ గుప్తా (48)లు వారి వద్ద ఉన్న రూ.1.13కోట్ల పాత నోట్లను మార్చేందుకు కొందరు ఏజెంట్‌లను కలిశారు. ఏజెంట్‌ల సూచనల మేరకు పంజాగుట్టలోని షాన్‌బాగ్ హోటల్ వద్దకు మంజుల ఆర్.జోషి, నాగ వెంకట గౌరీ గుప్తాలు చేరుకున్నారు. పాత కరెన్సీ మార్పిడి జరుగుతుందని పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని హోటల్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. మంజుల వద్ద నుంచి రూ.1కోటి పాత నోట్లు, రూ.4,36,500కొత్త నోట్లు శంకర్‌గుప్తా వద్ద నుంచి రూ.12.75లక్షల పాత కరెన్సీని స్వాధీనం చేసుకొని పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. నిందితులిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబు హాయాంలోనే బాసర అభివృద్ధి!: కేంద్రమంత్రి సుజనా

బాసర (నిజామాబాద్), ఆగస్టు 17 ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వల్లనే ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతి ఆలయం అభివృద్ధి చెందిందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సుజనాచౌదరి తెలిపారు. తన కుటుంబ సభ్యులతో గురువారం ఆయన బాసర అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తన మనవడికి అక్కడ అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా సుజనాచౌదరి మీడియాతో మాట్లాడుతూ బాసరలో ఐఐటి ఏర్పాటుకు చంద్రబాబునాయుడు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు తర్వాత వచ్చిన పాలకులు బాసర అభివృద్ధిపై తగిన శ్రద్ధ కనపరచలేదని ఆయన విమర్శించారు. ఈ పుణ్యక్షేత్రానికి మరింత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి సుజనాచౌదరి అభిప్రాయపడ్డారు.

ఉపరాష్ట్రపతి సన్మాన కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు: సిఎస్ ఎన్‌పి సింగ్



ఉపరాష్ట్రపతికి సన్మాన ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న సిఎస్ ఎన్‌పి.సింగ్

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: భారత ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆగస్టు 21న హైదరాబాద్ వస్తున్న ఎం వెంకయ్యానాయుడు గౌరవార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌరసన్మానానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆగస్టు 21న రాజ్‌భవన్‌లో పౌరసన్మానం కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్యమంత్రి నిర్ణయించారన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత, రహదారుల మరమ్మత్తులు, బేగంపేట ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు, తాగునీటి సరఫరా, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక సేవలు, ఉద్యాన, సమాచార పౌర సంబంధాలు, బిఎస్ఎన్ఎల్, తెలంగాణ స్టేట్ టెక్నాలజీకల్ సర్వీసులు తదితర శాఖల ద్వారా నిర్వహించే పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 21న ఉదయం బేగంపేట ఎయిర్‌పోర్టులో ఉపరాష్ట్రపతికి స్వాగత కార్యక్రమం ఉంటుందని, ఆయన ఏయిర్‌పోర్టుకు చేరుకున్న అనంతరం ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా రాజ్ భవన్‌కు వెళతారని సిఎస్ తెలిపారు. అనంతరం రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ముఖ్యకార్యదర్శులు అధర్ సిన్హా, సునీల్ శర్మ, ఫైర్ సర్వీసెస్ డిజిపి రాజీవ్ రతన్, ఇంటెలిజెన్స్ ఐజి ఎంకె సింగ్, ప్రోటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్, ప్రోటోకాల్ డిఐజి అంజనీ కుమార్, హైదరాబాద్ ఇంచార్జి కలెక్టర్ ప్రశాంతి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమాచార శాఖ ప్రధాన ఇంజనీర్ ఎల్ఎల్ఆర్ కిశోర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ పి.భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒయులో పర్యటిస్తున్న న్యాక్ పీర్ కమిటీ బృందం

న్యాక్ గుర్తింపు కోసం ఒయు ప్రయత్నం

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 17, ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం యూనివర్సిటీస్ గ్రాంట్స్ కమీషన్ (యూజిసి) నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) నాక్ పీర్ కమిటీకి చెందిన 9 మంది సభ్యుల బృందం పర్యటించింది. న్యాక్ సభ్యుల బృందానికి యూనివర్సిటీ ఘనస్వాగతం పలికినట్లుగా తెలుస్తుంది. మూడురోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు పర్యటనలో న్యాక్ సభ్యుల బృందం పలు టీమ్స్‌గా ఓయూలోని ఆర్ట్స్ కళాశాలలోని కోని విభాగాలు, సైన్స్ కళాశాలలోని మరికోన్ని విభాగాలు, ప్రొఫెసర్ రాంరెడ్డి దూరవిద్యా కేంద్రాలను సందర్శించి పీర్ కమిటీ న్యాక్ బృందానికి యూనివర్సిటీ ముందస్తుగా సబ్‌మిట్ చేసిన రిపోర్టు ఆధారంగా పరిశీలించినట్లు తెలుస్తుంది. న్యాక్ బృందం ముందు ఆయా విభాగాల అధిపతులు ప్రజన్‌టేషన్ ద్వారా వివరించినట్లు అధికారులు తెలుపుతున్నారు. అలాగే ఓయూ ఉద్యోగ సంఘాలు, నాన్ టీచింగ్ ఉద్యోగులతో పాటు ఓయూ అనుబంద కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో, అల్యూమిని అసోసియేషన్ పేరెంట్స్‌తో, విద్యార్థులతో సమావేశం అయ్యినట్లు యూనివర్సిటీ వర్గాలు తెలుపుతున్నాయి. మరోరెండు రోజులు 18, 19 తేదీలలో యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలు, డిపార్టుమెంట్స్, స్టడీ సెంటర్స్, రీసెర్చ్ సెంటర్స్, అకాడమిక్ సపోర్టింగ్ సెంటర్స్, అడ్మినిస్ట్రేటీవ్ విభాగాలలు న్యాక్ బృందం పర్యటించి వారి వద్దనున్న డాక్యూమెంట్స్‌ను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, బోధన తీరును, పరిశోధనలను, విద్యార్థులను, కోర్సు వల్ల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాది అవకాశాలను, పేటెంట్స్, ఐటి, వైఫై సేవలు, ఫాకల్టీ మెంబర్స్, డాక్యూమెంట్స్, అటెన్‌డెన్స్, కోర్సుల ఉపయోగాలు, విద్యార్థుల సంఖ్యతోపాటు యూనివర్సిటీకి ఇండస్ట్రీ సంబందాలు, బెస్ట్ ప్రాక్టీస్ ఇన్నోవేషన్, అడ్మినిస్ట్రేషన్ అకౌంటబులిటి, పరిపాలనా పారదర్శకంగా ఉందా లేదా అనే అంశాలను పరిశీలిస్తారు. అలాగే హౌట్‌రిచ్ ప్రొగ్రామ్స్ సమాజం కోసం చేస్తున్న సేవల వివరాలను పరిశీలించనున్నట్లు తెలుస్తుంది.

90 లక్షల మంది చిన్నారులకు ఉచితంగా వ్యాక్సిన్లు

- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు
- రూబెల్లా, మీజిల్స్ వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి లక్ష్మారెడ్డి



గురువారం హైదరాబాద్‌లో ఓ చిన్నారికి టీకాలు ఇస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: మీజిల్స్, రూబెల్స్ టీకాలను 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలనీ, గతంలో టీకాలు వేయించిన పిల్లలకు కూడా ఈసారి తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నుంచి ఐదు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఐదు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా వేయనున్న మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్‌ను మంత్రి రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అక్షిత అనే అమ్మాయికి వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 90 లక్షల మందికి పైగా పిల్లలకు టీకాలు వేయడానికి కోటి వ్యాక్సిన్ డోసులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. 60 లక్షల మంది పిల్లలు బడిలో, 10 లక్షల మంది పిల్లలు బడి బయట, మరో 20 లక్షల మంది పిల్లలు అంగన్వాడీ పాఠశాలల్లో ఉన్నారని పేర్కొన్నారు. 839 యూనిట్ల ద్వారా 43, 523 సెషన్స్‌వారీగా టీకాలు వేస్తామనీ, ఇందుకోసం 88,909 మంది సుశిక్షితులైన సిబ్బందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. టీకాల ద్వారా ఎలాంటి సమస్యలు ఉండబోవనీ, వీటిని వేయించుకోవడం వల్ల పిల్లల్లో బుద్ధి మాంద్యం, అవలక్షణాలు రాకుండా ఉంటాయన్నారు. టీకాల గురించి ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహించామనీ, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించామని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును కోరుకుంటారనీ, వారంతా తప్పకుండా తమ పిల్లలకు టీకాలు వేయిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో పోలియోను నివారించామనీ, అదే తరహాలో ఈ టీకాలు వేయించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలను దేశానికి అందించిన వారమవుతామన్నారు. ఐదు వారాల వ్యవధిలోనే వేసే ఈ టీకాలు మొదటి నాలుగు వారాల్లోనే పూర్తి చేస్తారనీ, మిగతా వారంలో అప్పటికి ఇంకా మిగిలి ఉన్న పిల్లలకు వేస్తారని చెప్పారు. అయితే, ఐదు వారాల లక్ష్యాన్ని మూడు వారాల్లోనే చేరుకునే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. మీజిల్స్, రూబెల్లా టీకాల ప్రచారం, చైతన్యం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న అధికారుల బృందానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, హైదరాబాద్ ఇన్‌చార్జి కలెక్టర్ ప్రశాంతి, స్థానిక కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'108' సిబ్బందితో జీవీకే చర్చలు విఫలం

- తొలగించిన ఉద్యోగులను చేర్చుకునేది లేదన్న యాజమాన్యం
- నిరాశతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఉద్యోగి

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: రోజుకు 8 గంటల పని, తొలగించిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలనే డిమాండ్లతో 108 అంబులెన్సుల సిబ్బంది జీవీకే యాజమాన్యంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. గతంలో తొలగించిన ఉద్యోగులను చేర్చుకునేందుకు జీవీకే యాజమాన్యం నిరాకరించింది. లేబర్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఇరు పక్షాల మధ్య చర్చలు జరిగాయి. అయితే, గతంలో క్రమశిక్షణా రాహిత్యం కింద తొలగించిన ఉద్యోగులను ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి చేర్చుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు 108 ఉద్యోగుల సంఘం లేబర్ కమిషనర్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు గురువారం కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం, జీవీకే యాజమాన్యం మధ్య చర్చలు ఏర్పాటు చేశారు. అయితే, క్రమశిక్షణ ఉల్లంఘించిన ఉద్యోగులను తిరిగి విధుల్లో చేర్చుకునేది లేదంటూ 108 అంబులెన్సు సర్వీసులను నిర్వహిస్తున్న జీవీకే యాజమాన్యం తేల్చి చెప్పింది. దీంతో ఉద్యోగి ఒకరు తీవ్ర మనస్థాపానికి గురై తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు ఆయనను హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ ఘాతుక మృత్యు సంఘటలను నివారించాలి: చాడ



హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: తెలంగాణ చోటుచేసుకుంటున్న విద్యుత్ ఘాతుక మృత్యు సంఘటనలను ఆరికట్టేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. నిబంధనల ప్రకారం విద్యుత్‌శాఖ తీగలను ప్రతి స్తంభం వద్ద లాగి సరి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. కానీ అలా కాకుండా విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాల మధ్య దూరం 60 మీటర్లు ఉండా ల్సిపోయి 100 మీటర్లు దూరం ఉంటుందన్నారు. దీనివల్ల వైర్లు కిందకు వేలాడడమే కాకు ండా వదులగా మారి ఒకదానికోకటి తాకడంతో పొలం మధ్యలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కరెంట్ షాక్‌తో ఇ ప్పటికే వేలాదిగా పశువులు మృత్యువాడ పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పొలం పనిచేసే రైతులు, రైతు కూలీలు కూడా కరెంట్ తీగలకు బలై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాలను ఆరికట్టేందుకు చర్యలు తీసుకోవా లని కోరుతూ గత ప్రభుత్వాల దృష్టికి అనేక సార్లు తీసుకెళ్ళినా ప్రయోజనం కలగలేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉత్పత్తిపై ప్రత్యేకమైన దృష్టి సారించి ఫలితాలను సాధించడం మంచి ప రిణామామే అయి నా విద్యుత పంపిణీ వ్యవస్థపై మాత్రం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి విద్యుత్‌శాఖలో కింది స్థాయి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు వ్యక్తిగత బాధ్యతలను అ ప్పగించి రైతులు, పశువులు మరణించకుండా యుద్ధ ప్రాదిపక చర్యలు చే పట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు విద్యుత్ షాక్‌తో మరణించిన రైతులకు రైతులకు 5 లక్షలు, పశువులకు 60వేల రూపాయలను ఎక్స్‌గ్రేషియా గా ఇవ్వాలని ఈ సందర్భంగా చాడ డిమాండ్ చేశారు.

మెడికల్ కాలేజీలకోసం కాంగ్రెస్ నేతల ఆమరణదీక్షలు

నిన్న పొన్నం, తర్వాత జగ్గారెడ్డి, అడ్డుకున్న పోలీసుయంత్రాంగం

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: అందివచ్చిన ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు ఉద్యమంగా మలుచుకంటున్నారు. ఈనేపథ్యంలో మెడికల్ కళాశాలల సాధించుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేంద్రం అనుమతించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఉద్యమిస్తూ ఆమరణదీక్షలు చేపడతున్నారు. ఇటీవల పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో మెడికల్ కళాశాల కోసం దీక్ష చేపట్టగా, తాజాగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆమరణదీక్షకు శ్రీకారం చుట్టారు. సంగారెడ్డి ఏర్పాటు చేయాల్సిన మెడికల్ కాలేజీని సిద్ధిపేటకు తరలించారని ఆరోపిస్తూ, సాధించే వరకు ఉద్యమం ఆగదంటూ గురువారం సంగారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్‌రెడ్డి ఆమరణదీక్ష చేపట్టాలని చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సంగారెడ్డి కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఏర్పాటు కావాల్సిన మెడికల్ కాలేజీని టిఆర్ఎస్‌నేతలు సిద్దిపేటకు తరలించుకుపోయారని జగ్గారెడ్డి ఆరోపిస్తున్నారు. గత యుపిఎ హాయాంలో కేంద్ర ప్రభుత్వం 2013లో రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రపోజల్స్ పంపాలని కోరిందని తెలిపారు, సంగారెడ్డిలోని 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సామర్థ్యాన్ని మరో 200పెంచి మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని అప్పటి స్థానిక శాసనసభ్యునిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి ప్రతిపాధనలు పంపించినట్లు చెబుతున్నారు. అప్పటి ముఖ్యమంత్రి సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపించిందని ఫలితంగా మెడికల్ కళాశాల మంజూరుకు మార్గం సుగమమం అయినట్లు పేర్కొంటున్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేంద్ర నుంచి కొత్తగా ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, అయితే అప్పటి ప్రతిపాదనలతో సంగారెడ్డికి అనుమతి రాగా ఇక్కడ ఏర్పాటు చేయాల్సి మెడికల్ కళాశాలను కెసిఆర్ సొంత జిల్లాలో ఆయన అల్లుడు మంత్రి హరీష్‌రావు నియోజవర్గానికి మెడికల్ కళాశాలను తరలించుకుపోయారని జగ్గారెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ కళాశాలను సంగారెడ్డిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గారెడ్డి ఉద్యమాన్ని చేపట్టారు. ముందుస్తు జాగ్రత్తతో పోలీసులు గురువారం జగ్గారెడ్డి ప్రయత్నాన్ని అడ్డుకుని అరెస్టు చేశారు. గత 5వ తేదీన కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆమరణదీక్షకు దిగాడు. గతంలో ముఖ్యమంత్రి కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిఎం సొంత జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకుని కరీంనగర్‌ను విస్మరించారని ఆరోపిస్తూ దీక్షకు దిగాడు. పొన్నంను గృహ నిర్భందం చేయడంతో ఆయన ఇంటి వద్ద ఆమరణదీక్షకు దిగారు. పొన్నం ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఆయనను బలవంతంగా పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ నేతలు ఇలా అందివచ్చిన ప్రతి అంశాన్ని ఉద్యమంగా మలుచుకుంటున్నారనేది నిర్వివాదాంశం.

ఫోటో జర్నలిస్టుల రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలు

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 17, ప్రభాతవార్త: ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆవరణలో ఆగస్టు 14 నుండి 19వ వరకు సందర్శకుల సందర్శనార్థం కొనసాగే తెలంగాణ ఫోటో జర్నలిస్టుల రాష్ట్రస్థాయి ఫోటో ప్రదర్శన ప్రారంభించిన విషయం మా పాఠకులకు విదితమే. ఈ ప్రదర్శనలో తెలంగాణ పండుగలు, జాతరలు, చారిత్రాత్మక కట్టడాలు, సంస్కృతి, పల్లె అందాలు, అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అద్దంపడుతూ తెలంగాణ ఫోటో జర్నలిస్టుల 390 ఫోటోగ్రఫీలు చోటుచేసుకొన్నాయి. ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తమ తమ ఫోటోగ్రఫీలు ఎంపిక కాబడి ప్రదర్శనలో నిలిచిన 390 ఫోటోగ్రఫీల నుండి ఈ రోజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి, జెఎన్‌టియు మధుకర్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ఆయా విభాగాల్లో విజేతలను నిర్ణయించినట్లు సంఘ అధ్యక్షుడు జి.భాస్కర్ గురువారం రాత్రి విలేకరులకు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు విజేతలు ఈ విధంగా ఉన్నారు : ఎ-విభాగం బెస్ట్ న్యూస్ పిక్చర్స్‌లో కంది శివప్రసాద్-ఈనాడు ఆదిలాబాద్, శ్యాంకుమార్-ద హన్స్ ఇండియా, వరంగల్, ఆవుల శ్రీనివాస్-ఈనాడు, హైదరాబాద్, కన్సోలేషన్స్ : దశరథ్ రజువా-సాక్షి, భద్రాద్రి కొత్తగూడెం, ఆర్.ఆకాష్-నమస్తే తెలంగాణ, నల్గొండ, సతీష్-ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్, శ్రావణ్‌కుమార్-ఈనాడు, హైదరాబాద్. బి-విభాగంలో : పిట్టల శ్రీధర్-ఆంధ్రజ్యోతి, జగిత్యాల - పండుగలు, జాతరలు, వీరగోని హరీష్-ఆంధ్రజ్యోతి, వరంగల్ - సంస్కృతి, సింగం వెంకటరమణ-ద హిందూ, నల్గొండ - సంస్కృతి, కన్సోలేషన్స్ : రాకేష్-సాక్షి, హైదరాబాద్ - చారిత్రాత్మక కట్టడం, ఎం.శ్రీనివాస్-ద హన్స్ ఇండియా, నల్గొండ - పండుగలు, జాతరలు, సన్నీ-నమస్తే తెలంగాణ - పండుగలు, జాతర, వినయ్‌కుమార్-ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ - పండుగలు, జాతర. సి-విభాగంలో : బందిగే గోపి-నమస్తే తెలంగాణ, మహబూబ్‌నగర్ - పల్లె అందాలు, చెంచల లక్ష్మణ్-'వార్త', సూర్యాపేట - అభివృద్ధి, సత్యం-ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి - సంక్షేమ పథకం, కన్సోలేషన్స్: భాస్కరచారి-సాక్షి, మహబూబ్‌నగర్ - సంక్షేమ పథకాలు, సంపేట సుధాకర్-ఆంధ్రజ్యోతి, వరంగల్ - పల్లె అందాలు, కుంట్ల శ్రీనివాస్-ఈనాడు, హైదరాబాద్ - అభివృద్ధి, జి.ఎన్.రావు-ద హిందూ, ఖమ్మం - పల్లెఅందాలు. పై మూడు విభాగాల్లో ప్రతి విభాగానికి విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.3 వేలు, అలాగే ప్రతీ విభాగంలో కన్సోలేషన్ బహుమతులకు రూ.2వేలుతోపాటు ప్రశంసాపత్రం, మొమెంటో ప్రదానం చేయబడతాయని, ఈ బహుమతులను ఆగస్టు 19న ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతులమీదుగా ప్రదానం చేయబడతాయని భాస్కర్ తెలిపారు.



కలువపూలు

ఈ కలువపూవు చాలా చోట్ల దొరుకుతుంది. ఈ పువ్వు నాలుగురంగులలో లభిస్తుంది. ఎరుపు, నీలం, తెలుపు, పింక్ రంగులలో ఉంటాయి. అన్నిరంగుల పూలు చిట్కా వైద్యానికి ఉపయోగపడతాయి.

ఇరవై కలువపూల రేకలు కొబ్బరినూనెలో గాని, ఆమ్లనూనెలోగాని మరిగించి చల్లార్చి వడకట్టి ఒక సీసాలో భద్రపరుచుకుని తలకు రాసుకుంటూ పొడవైన, మృదువైన జుట్టు వస్తుంది. కలువపువ్వు రేకలను గంధంతో నూరి ఆ గంధాన్ని గాయంమీద, గాటుమీద రాస్తే రక్తం కారటం ఆగుతుంది. త్వరగా గాయం నయమవుతుంది.

గర్భస్రావాలు కలిగే స్త్రీలు కలువపూల రేకలను గ్లాసు పాలలో నాలుగు రేకలు వేసుకుని తాగితే గర్భం నిలుస్తుంది. గర్భస్తంభన, గర్భరక్షణగా కూడా తామరపూలు పనిచేస్తాయి.

దీని ఆకు లేతది తీసుకుని దాన్ని రసం తీసి పంచదారలో కలిపి ఆ రసం తాగితే జిగట విరేచనాలు తగ్గిపోతాయి.

మూత్రకోశంలోగాని, మలవిసర్జన సమయంలో గాని రక్తం పడుతుంటే నాలుగు కలువపూల రేకలు తీసుకుని భస్మం చేసి పంచదారలో కలిపి తింటే రక్తపడటం తగ్గుతుంది. జ్వరం వచ్చిన వాళ్లను పక్కమీద కలువపూల రేకలు చల్లి, కొన్ని రేకలు తలక్రింద పెట్టి పడుకోబెడితే జ్వరం తగ్గిపోతుంది. ❐

నెలసరి నొప్పి తగ్గేదెలా?

ఈరోజుల్లో చాలా మంది స్త్రీలలో బహిష్టు సమయంలో పొత్తి కడుపునొప్పి బాధిస్తుంది. ఇటువంటి నొప్పినే వైద్య పరిభాషలో డిస్మెనోరియా (పెయిన్‌ఫుల్ మెన్సెస్) అంటారు. బహిష్టు కనబడిన తర్వాత మొదటి, రెండు మూడు సంవత్సరముల వరకూ బహిష్టు సమయంలో పొత్తికడుపునొప్పి రావడం సాధారణంగా జరుగదు. సుమారు 50శాతం మంది స్త్రీలు బహిష్టు సమయంలో పొత్తి కడుపు నొప్పితో బాధపడుతుంటారు.



యుక్తవయస్సు అంటే 18సంవత్సర ముల నుండి 24సంవత్సరముల వరకూ ఉన్న స్త్రీలలో బహిష్టు సమయంలో కడుపునొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ వివాహ అనంతరం నొప్పి తీవ్రత తగ్గుతుంది. డిస్మెనోరియాలను ప్రధానంగా రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదటిది ప్రైమరీ డిస్మెనోరియా, రెండవది సెకండరీ డిస్మెనోరియా. ప్రైమరీ డిస్మెనోరియా యుక్తవయస్సులోని స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. వీరికి బహిష్టు సమయంలో పొత్తికడుపునొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీనికి ముఖ్యంగా హార్మోనుల అసమతుల్యతే కారణం.

సెకండరీ డిస్మెనోరియా వయస్సు మీరిన స్త్రీలలో ఎక్కువగా కనిపి స్తుంది. దీనికి గర్భాశయ కణుతులు, పెల్విక్ ఇన్‌ఫెక్షన్స్ ఉండటం కారణం. అలాగే బహిష్టు సమయంలో కండరాల సంకోచాల వల్ల గర్భకోశ ముఖ ద్వారం వంగి ఉండటం వలన, ఓవేరియన్ సిస్టుల వల్ల కూడా బహిష్టు సమయంలో కడుపునొప్పి ఎక్కువగా వస్తుంటుంది. మానసిక ఒత్తిడి, హార్మోనుల అసమతుల్యత, గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్, జన్యులోపాలే వాటికి కారణం. బహిష్టు సమయంలో పొత్తి కడుపులో నొప్పితో రక్తస్రావం ఎక్కువ కావడం. గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ ఉన్నప్పుడు బహిష్టు సమయంలో కాకుండా మధ్యమధ్యలో కడుపునొప్పితో రక్తస్రావం ఎక్కువ కావడం. పొత్తికడుపులో నొప్పి తీవ్రంగా ఉండును. పీరియడ్స్ సక్రమంగా రాకపోవటం జరుగుతుంది. బరువు పెరుగుట, మానసికంగా చికాకుగా కోపంగా ఉండటం వీటి లక్షణాలు.



జాగ్రత్తలు:

♣ హార్మోనుల సమతుల్యతను కాపాడటానికి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి. మొలకెత్తిన విత్తనాలు, పాలు, గ్రుడ్లు, పండ్లు, కాయగూరలు మొదలైనవి ఎక్కువగా తీసుకోవాలి.

♣ అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గటానికి ప్రయత్నించాలి.

♣ నిత్యం, యోగా ప్రాణాయామం చేయాలి. మానసిక ఒత్తిడిని నివారించటానికి ధ్యానం చేయాలి. నొప్పి తీవ్రత, రక్తస్రావం ఎక్కువగా ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి సలహా తీసుకోవాలి.

చికిత్స

హోమియో వైద్యంలో బహిష్టు సమయంలో వచ్చే పొత్తి కడుపు నొప్పికి మంచి చికిత్స కలదు. వ్యాధి లక్షణాలను, వ్యక్తి మానసిక, శారీరక లక్షణాలను, పరిగణనలోకి తీసుకుని మందులను ఎన్నుకుని వైద్యం చేసిన బహిష్టు సమయంలో వచ్చే నొప్పి నుండి విముక్తి పొందవచ్చును.

మందులు

మెగ్నీషియం ఫాస్, లేకసిస్, బెల్లడోనా, సెపియా, నైట్రోమోర్, కామామిల్లా, కాల్మియా, సెబైనా, ఎకోనైట్. కోలోసింత్, కాల్కేరియాకార్బ్ వంటి మందులను లక్షణాలను బట్టి ఎన్నుకుని వైద్యం చేసిన నెలసరి నొప్పి నుండి విముక్తి పొందవచ్చును. ❐

హస్త ఉత్థానాసనం

ముందుగా నేలమీద నిటారుగా నించున్న తరువాత బాగా శ్వాసను తీసుకుంటూ, రెండు చేతులను నిటారుగా లేపుతూ కాళ్లను నిటారుగానే ఉంచి, నడుము నుంచి తలవరకూ భాగాన్ని వీలయినంత వెనక్కి వంచుతూ, శ్వాసను వీలయినంతసేపు కుంభించి ఉంచి, నిదానంగా విడుదల చేస్తూ యధాస్థానానికి రావాలి. దీనివలన శ్వాసప్రక్రియ వలన కలిగే ప్రయోజనాలతో పాటు, నడుము సన్నబడుతుంది. శరీరంలోని కండరాలన్నీ శక్తివంతమవుతాయి. నడుమునొప్పి వీపునొప్పులు నివారణ అవుతాయి. జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది. శరీరం సౌష్ఠవం వృద్ధిచెందుతూ, నిత్యనూతన యవ్వనులుగా కనబడతారు. ❐



పోషకాల ఊతప్పం

కావలసినవి

మినపప్పు-కప్పు, ఇడ్లీరవ్వ-రెండు కప్పులు
పెసరపప్పు, పంచదార-అరకప్పు చొప్పున
యాలకులు-రెండు, ఎండుద్రాక్ష-పది
వేరుశనగపప్పు-అరకప్పు, సోంపు-అరచెంచా
జామ్-మూడు చెంచాలు, జీడిపప్పు పలుకులు-ఐదు
పచ్చికొబ్బరికోరు-అరకప్పు



తయారుచేసే విధానం

మినపప్పు, ఇడ్లీరవ్వ, పెసరపప్పును వేర్వేరుగా నానబెట్టాలి. నానినపప్పును మెత్తగా రుబ్బుకుని అందులో కడిగిన ఇడ్లీరవ్వ కలపాలి. నానిన పెసరపప్పును మరోసారి కడిగి నీరు వంపేసి మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు వేరుశనగపప్పు, జీడిపప్పు, సోంపు, యాలకులు కలిపి మిక్సీలో మెత్తని పొడిలా చేయాలి. పొయ్యిమీద బాణలి పెట్టి అరకప్పు నీళ్లు మరిగించాలి. ఆ నీటిలో పంచదార కరిగించి రుబ్బి పెట్టుకున్న పెసరపప్పు ముద్ద, వేరుశనగపప్పు పొడి, పచ్చికొబ్బరి తురుము వేసి ఉడికించాలి. ఆ తరువాత ఎండుద్రాక్ష, జామ్ కూడా చేర్చి బాగా కలపాలి. మిశ్రమం దగ్గర పడ్డాక దింపేయాలి. ఇప్పుడు మరీ లోతుగా లేని కుక్కర్ గిన్నెలో చెంచా నెయ్యి రాసి మినపప్పు మిశ్రమాన్ని రెండు గరిటెలు వేసి, సిద్ధం చేసి పెట్టుకున్న పెసరపప్పు మిశ్రమాన్ని తీసుకుని ఈ పిండిపై పరిచి పైన మరో రెండు గరిటెలు మినప్పిండి వేయాలి. సన్నటిమంటపై ఉంచి, మూతపెట్టేసి పదినిమి షాలు ఉడకనివ్వాలి. ఆ తరువాత తీసేసి మనకిష్టమైన ఆకృతిలో ముక్కలుగా కోసుకోవాలి. స్కూలు పిల్లలు లంచ్ బాక్సులలోకి ఇది చాలా బాగుంటుంది. దీనిలో పోషకాలు శక్తి-340 కేలరీలు, ఎదుగుదల కోసం మాంసకృత్తులు- 16,5గ్రా, శరీరానికి శక్తి ఎముకల ఆరోగ్యం కోసం కార్బోహేడ్రేట్లు-25గ్రా. కొవ్వు-11గ్రా. ❐

పసిడి వాల్జెడలు



ఒకప్పుడు అమ్మాయిలు పూలజడలను పండగలకి, పెళ్లిళ్లకు, పుట్టినరోజులకి వేసుకుని పూల జడతో చెంగుచెంగున గంతులు వేస్తుంటే ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. మారినకాలంతో పాటు అమ్మాయిల ఫ్యాషన్ కూడా రోజురోజుకీ మారిపోతుంది. ఇప్పుడు పూలజడలు కంటే పసిడి వాల్జెడలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. చక్కగా జడవేసుకుని ఈ వాల్జెడను పెట్టుకుంటే చూడముచ్చటగా ఉంటున్నారు. తయారవడం కూడా తేలికే. ఇవి బంగారం, వన్‌గ్రాం. గోల్డ్‌లో కూడా అందరికీ అందుబాటు ధరలలో దొరుకుతున్నాయి.









విజయానికి ప్రధమ సోపానం - తఖ్వా (దైవభక్తి)

ఆధ్యాత్మికం

ఎవరైతే మనస్సుకు ప్రశాంతతను కోరుకుంటారో, ఎవరైతే, జీవనాధారం సంపాదించాలనుకుంటాడో అతడు అనేక కష్టాలను ఎదుర్కోవాలి. మరి అలాంటి కష్టాలను ఎదుర్కోనాలంటే అతడు మొట్టమొదట దైవభక్తిని అలవరచుకోవాలి. దైవభక్తి అంటే ఉర్దూలో 'తఖ్వా' అంటారు. తఖ్వా అంటే అల్లాహ్ తప్ప వేరే ఇతర ఆరాధ్యుడు లేడు. ముహమ్మద్ సల్లల్లాహువ సల్లం ఆయన సత్యమైన ప్రవక్త 'ఈ రెండు పవిత్ర వాక్యాలు పఠిస్తూ ఉంటే అతని డెబ్బై సంవత్సరాలుగా ఉన్నవి పాలన్నీ పటాపంచలయి పోతాయి. అతడు మరల తల్లి కడుపు నుండి జన్మించినట్లుగా అల్లాహ్ అతన్ని పవిత్రుడిగా చేస్తాడు. అల్లాహ్ కరుణతో తేజస్సుదవుతాడు. అతని నిజమైన స్థానమేమిటో తెలిసిపోతుంది. అతనికి జీవితపరమార్థం లభిస్తుంది. ఇంతవరకు మూసుకుపోయిన తలుపులు తెలరచుకోబడతాయి. ఉదాహరణకు అగ్ని ఒక భయంకర వస్తువు. దానిలో చేయిపెట్టే నూరు సంవత్సరాలు అగ్ని పూజ చేసే పూజరిని కూడా కాల్చేస్తుంది. బూడిద చేసి నామరూపాలు లేకుండా చేస్తుంది. ప్రతిదినం నన్ను పూజిస్తున్నాడనేది కూఆ అని చూడకుండా నమూలంగా నాశనం చేస్తుంది. అయితే పైన చెప్పబడిన పవిత్ర వాక్యాలను పఠిస్తూ ఉంటే దేవుని ఆశీర్వాదంతో ఏదో ఒక రోజు అతనికి స్వర్గప్రాప్తి కలుగగలదు. విశ్వసించిన వానికి సంపూర్ణ విజయం కలుగుతుంది. హసన్ బస్రీ (రహ్మ) తాబయాన్ (ప్రవక్త అనుచరులను చూచిన వారు) దాదాపు 120 తాబయీన్‌లను దర్శించిన వారు. ఆయన జీవితంలో ఒకసారి ఒక విచిత్ర అనుభవం చోటు చేసుకుంది. ఆయన ఇంటి పొరుగున 'షమ్‌ఊన్' అనే వ్యక్తి ఉండేవాడు. అతను అగ్ని ఆరాధకుడు. ఇలా ఆరాధిస్తూనే డెబ్బై సంవత్సరాలు గడిచాయి. అతనికి చివరి రోజులు సమీపించాయి. హసన్ బస్రీగారు అతన్ని పరామర్శించేందుకు వెళ్లారు. అతని శరీరం ఎల్లప్పుడూ అగ్నికి చేరువలో ఉండటం మూలాన పొగచూరి నల్లగా మారిపోయింది. 'ఓ సమ్ ఊన్ మిత్రమా! జీవితకాలమంతా అగ్నిని పూజిస్తూనే కాలం గడపావు. నీ శరీరమంత పొగచూరి, దాని సెగచే నల్లగా మారిపోయింది కూడా! ఇప్పటికైనా ఏకేశ్వరుణ్ణి విశ్వసించు. కొత్త జీవితాన్ని ప్రారంభించు' అని చెప్పగా అతడు 'మిత్రమా! నేను విశ్వాసిగా మారేందుకు మూడు విషయాలు అడ్డు వస్తున్నాయి అంటూ మొదటిది మీ దృష్టిలో ఇహలోకంపై ప్రేమ గుడ్డిది అంటున్నారు. మరి మీరెందుకు దాన్ని వెదకుతూ వెంబడిస్తున్నారు? దొంగతనం, అబద్ధం మొదలైన వాటిపై ఎందుకు ధ్యానముంచరు? ఇక రెండోది చావు అనేది సత్యం. తప్పని సరి. దాన్నుడి ఎవరమూ తప్పించుకోలేమని తెలుసు. మరి దానికోసం, పరలోక సామగ్రి కొరకు ఎందుకు సిద్ధపడరు? ఇక మూడోది మీరు మీ వాగ్దానం ప్రకారం మీ మాటల్లో అర్థమైన విషమేమంటే దేవుని దర్శించటం అనేది మీకు అత్యంత గొప్ప విషయంగా భావిస్తారు. కానీ మీరు దేవుని ఆశయాలకు భిన్నంగా ఎందుకు ప్రవర్తిస్తారు? అల్లాహ్ నియమాలను అనుసరించవచ్చు గదా!' అని చెప్పాడు షమ్‌ఊన్. ఈ మాటలకు జవాబుగా హసన్‌బస్రి 'ఈ విషయాలన్నీ మతసంబంధమైనవి. ఈ సత్యాన్ని కాదనలేము. అయితే నీవు జీవితమంతా అగ్నిపూజ చేస్తూనే కాలం గడిపావు. సమయాన్ని వృధా పుచ్చుతూనే ఉన్నావు. మరి దీనికి ప్రతిఫలంగా నీకేమి లభించింది? డెబ్బై సంవత్సరాలుగా అగ్నిని పూజించావు. మనిద్దరం చేతులు అగ్నిలో పెడితే అది మనిద్దరినీ సమానంగా కాల్చుతుంది. ఆ తర్వాత కొంతకాలానికి షమ్‌ఊన్ స్వర్గస్థుడయ్యాడు. వీలునామా ప్రకారమే ఆయనకు సమాధి చేశారు. చనిపోయిన రోజు రాత్రికి హసన్ బస్రీకి షమ్‌ఊన్ కలలో కనిపించాడు. విలువైన వుస్తులు ధరించి ఉన్నాడు. రత్నాలు పొదిగిన కిరీటం ధరించి స్వర్గంలో అటూఇటూ తిరుగుతున్నాడు. ఏం జరిగిందని హసన్‌బస్రి ప్రశ్నించగా అల్లాహ్ మీద్వారా నాకు స్వర్గాన్ని ప్రసాదించాడు. ఇప్పుడు మీరు రాసి ఇచ్చిన వీలునామా పత్రాన్ని మీరు తీసుకోండి. ఎందుకంటే దీని అవసరం తీరిపోయింది' అని అన్నాడు. మరునాడు ఉదయాన్నే లేచి చూడగా వాస్తవంగా వీలునామా హసన్‌బస్రి చేతిలో ఉంది. ఆయన అల్లాహ్‌కు కృతజ్ఞులు తెలుపుతూ 'ఓ అల్లాహ్! ఎవరైతే సంపూర్ణ మనస్సుతో పై కలిమా (పవిత్రవాక్యాన్ని) పఠిస్తూ ఉంటే ఇహపరాల్లో తప్పక విజయం సాధించగలడు' అన్నారు.

'తఖ్వా' (దైవభక్తి) విజయానికి ప్రధమ సోపానం'

- షేఖ్ అబ్దుల్‌హాఖ్

వార్తాఫలం

మేషం: వృత్తి వ్యాపారాల్లో ధన లాభాలను పొందుతారు. వ్యవహార విజయం, ఉత్సాహంగా ఉంటారు. కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

వృషభం: అనుకోని ఆపదలు, ఆందోళనలు, బంధువుల యోగక్షేమాలను తెలుసుకుంటూ వుండడం మంచిది. అలాగే ఆర్థికంగా లాభాలను పొందుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా స్వల్పధనలాభం.

మిథునం: జాయింటు వ్యాపారస్తులు విడిపోయేందుకు అవకాశం. శుభకార్యప్రాప్తి, శత్రువుపై విజయాలను పొందుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

కర్కాటకం: యత్నకార్య సిద్ధి, ఉద్యోగ ప్రమోషన్స్. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. వాహనాలను కొనుగోలు చేస్తారు.

సింహం: రుణాల బాధలకు అవకాశం. సామాజిక సంఘర్షణలకు అవకాశం. వస్తు సముదాయం. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తిచేస్తారు.

కన్య: వృధా కాలక్షేపములు, ధనలాభాలను పొందుతారు. శత్రువుపై విజయాన్ని పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

తుల: వృత్తి వ్యాపారాల్లో ధన లాభాలను పొందుతారు. దారిద్ర్యజన సమస్యలకు అవకాశం. కొత్త వాహనాలు కొనుగోలు చేస్తారు. విందు, వినోదాలలో ఉల్లాసంగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

వృశ్చికం: అనారోగ్యానికి అవకాశం. శత్రుబాధలు, ద్రవ్య నాశనానికి అవకాశం. స్వల్ప సౌఖ్యం. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆకస్మిక ధన, వస్తు లాభాలు పొందుతారు. నూతన విద్యలపై ఆసక్తి కనబరుస్తారు.

ధనుస్సు: వృత్తియందు లాభాలు, అధికార సందర్శనం. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు. బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి.

మకరం: సామాన్య ఫలాలను అనుభవిస్తారు. ప్రమోషన్స్‌కు అవకాశం. మర్యాదలు. వృత్తిరీత్యా ధనలాభాలను పొందుతారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో లాభాలు.

కుంభం: తీర్థయాత్ర పుణ్యకార్య విలాసాలు జరుగును. బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు సాగుతాయి. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

మీనం: క్రయవిక్రయాలు చేస్తారు. రెండూ కలిసి వస్తాయి. సోదరుల సహాయం అందుకుంటారు. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. నూతన విద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రీలాంచ్ మూవీగా భావిస్తున్నా

పైసావసూల్ ఆడియోలో నందమూరి నటసింహం బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ 101 వ చిత్రం భవ్య క్రియేషన్స్ రూపొందించిన పైసా వసూల్ ఆడియోవేడుక గురువారం సాయంత్రం ఖమ్మంలో వైభవోపేతంగా జరిగింది.వర్షం పడినప్పటికీ ఆద్యంతం కార్యక్రమం ప్రేక్షకుల అభిమానుల కరతాళ ధ్వనుల మధ్య విజయవంతమైంది. ఒక దశలో వర్షం ఆగిపోయింది. దీంతో కార్యక్రమంసజావుగా సాదించింది. ఈసందర్భంగా దర్శకుడు పూరి జగన్నాద్ మాట్లాడుతూ, బాలయ్య మాటల్లో ఎపుడూ రెండే మాటలుంటాయని, ఒకటి. హిందూపూర్, రెండోది కేన్సర్ ఆసపత్రి మాత్రమే మాట్లాడుతుంటారు. బాలయ్య బాబుకు ఫ్యాన్స్‌కు ఎంతో అనుబంధం ఉంటుందన్నారు.. సినిమా చేయటం ఎంతో ఆనందంగా ఉంది.. బాలయ్య ఎపుడు పిలిస్తే అపుడు మళ్లీ రావాలనిపిస్తోందని అన్నారు.. అనూప్‌మంచి సంగీతం ఇచ్చారు. చాలా ఆనందంగా ఉందన్నారు.. భవ్య క్రియేషన్స్ అధినేత ఆనంద్ ప్రసాద్ బ్యానర్‌లోపనిచేయటం ప్రథమం అన్నారు.. శ్రియ శరణ్. కైరతా.చార్మి అందంగా నటించారని అన్నారు.. ఖమ్మంనుఎప్పుడూ మర్చిపోలేనని అన్నారు. పైసా వసూల్ పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. చివరగా కోకోకోలా పెప్సీ, బాలయ్యబాబు సెక్సీ..అంటూ పూరీ తన ప్రసంగాన్ని ముగించారు.

మోహనకృష్ణ, అంబికా కృష్ణ, కెమేరా మెన్ ముఖేష్ తదితరులు మాట్లాడారు.. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, సినిమాఅనేది పార్టీలకు, అభిమానులకు అతీతం, ఆడియో వేడుక అనేది సరిగమపదనిస, సమ్మేళనమని, మంచి సాహిత్యం, మధురగీతాలను వినటానికి భాషాబేధం, పండిత పామరుల పట్టువిడుపులు ఉండవని తన నమ్మకం అన్నారు. ఆదినుంచి సంగీతంకు మంచి స్పందన ఉందన్నారు. సాంగ్స్ హిట్‌అయ్యిందనే సినిమా సగం హిట్టయిందనే భావించాలన్నారు.. సాహిత్యంతో కనెక్ట్ అయ్యానని, అందుకే ఆ పాట పాడటం జరిగిందన్నారు.. భాస్కరభట్ల మంచి సాహిత్యం అందించారని అందుకే నేనుపాడగలిగానని అన్నారు.. మ్యూజిక్ దర్శకుడు అనూప్ రూబెన్స్ సంగీతానికే ఒక మాధుర్యం తీసుకొచ్చారు. 5 పాటలకుమణిపూసల్లాంటి బాణీలు సమకూర్చారు.. నా సినిమాకు ప్రతిసినిమా చేసిన మ్యూజిక్ డైరెక్టర్లు అందరూ తన అభిమానుల టేస్టును దృష్టిలో ఉంచుకుని సంగీతాన్నిఅ ందిస్తారని తెలిపారు. తనను ఎవరైనా మీరెవరూ అని అడిగితే. నేను భారతీయుడని, తెలుగువాడిని, నందమూరి రామారావు కొడుకునని, మళ్లీ మళ్లీ అడిగితే నందమూరి అభిమానినని చెబుతాను.. ఆయన బిడ్డగా మీ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఆయన స్పూర్తితో పార్టీకి సేవలందిస్తూ వస్తున్నానని చెప్పారు. . ఆయన స్పూర్తితోనే ఎమ్మెల్యేగా ఉన్నాను.నా తుది రక్తపు బొట్టువరకు హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు.. ఈచిత్రంలో నాటి జీవితచక్రం సినిమాలోని కొంటి చూపు చెబుతోంది.. పాటను రీమిక్స్ చేయటం జరిగిందన్నారు.పూరీతో చేయాలని అనుకున్నానని, క్యారెక్టర్ క్యారెక్టర్‌కు ప్రత్యేక ఉంటుందని నాన్నగారు లవకుశ చేశారు. నేను శ్రీరామచంద్ర చేశాను. గౌతమి బుద్ద శాతకర్ణి కి అన్నగానే స్పూర్తి అన్నారు.. సంకల్ప బలం అనేది చాలా ముఖ్యం అనే మనల్ని ముందుకు నడిపిస్తుందన్నారు.. పూరిజగన్నాథ్ కథలోని నటీనటుల నుంచి వాళ్ల హావభావాలను చూపించే ప్రతిభ ఆయనలో ఉందన్నారు. తనకు 101గా చిత్రమని, మళ్లీ ఇది మొదటిసినిమా భావిస్తానని అన్నారు.. పైసావసూల్ అంటే డబ్బు రాబట్టుకోవటం కాదు.. రీలాంచ్‌గా భావిస్తానని అన్నారు.. వినోదాన్ని వైజ్ఞానాన్ని ప్రేక్షకులకు అందించాలని అన్నారు. యాక్టింగ్ అంటే పాత్రల్లో పరకాయ ప్రవేశమని , ఆపాత్రల ప్రభావంపట్ల నటీనటులు జాగ్రత్తగా ఉండాలన్నారు..



మహి వి. రాఘవన్ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'ఆనందో బ్రహ్మ'. సినిమా శుక్రవారం రిలీజ్ కానున్న సందర్భంగా చిత్రంలో ప్రధానపాత్ర పోషించిన నటి తాప్సీ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు.

తెలుగు సినిమాలే బాగా ఆడుతున్నాయి

మీకు హార్రర్ సినిమాలంటే బాగా ఇష్టమా ఎక్కువ చేస్తున్నారు?
నాకు హర్రర్ సినిమాలంటే అస్సలు ఇష్టం ఉండదు.. ఎక్కువ చూడను కూడ.. ఇక ఈసినిమా ఎందుకు ఒప్పుకున్నానంటే ఇది హర్రర్ కామెడీ కనుక.

రాఘవన్ కథ చెప్పగానే ఏమన్పించింది?
మహి వి.రాఘవన్ కథ చెప్పిన 5 నిముషాలకే ఒప్పేసుకున్నాను.. ఎందుకంటే కాన్సెప్ట్ అంత కొత్తగా అన్పించింది.. ఎందుకంటే మామూలుగా దెయ్యాల్ని చూసి, మనుషులుభయపడతారు.. కానీ ఇందులో మనుషుల్నిచూసి దెయ్యాలు భయపడతాయి.. ఆ పాయింట్ నాకు చాలా నచ్చింది.

ఈసినిమా స్క్రిప్టులో ఏమైనా సజెషన్స్ ఇచ్చారా?
సాధారణంగా సౌత్‌సినిమాలకు పనిచేసేటపుడు స్క్రిప్ట్‌లో నేను పెద్దగా ఇన్వాల్వ్ అవ్వను. ఎందుకంటే నాకు భాష పెద్దరాదు కాబట్టి.. కానీ ఈసినిమాలో మాత్రం డైరెక్టర్ మహి చాలా సీన్లు ఎలా తీస్తేబాగుంటుందో చెప్పమని నన్నుఅడిగేవారు..నేను చెప్పినవి బాగుంటేచేయడమో బాగోలేకపోతే మార్చటమో చేసేవాడు.. అంటే దర్శకుడిని కాబట్టి అంతా నేనే అనే భావన అతనిలో ఉండేది కాదు.

ఇకపై కూడ ప్రతి తెలుగు సినిమాలు ఇలాగే ప్రమోషన్స్‌చేస్తారా?
అంటే ఈసినిమాలో పెద్ద హీరో లేదు. కాబట్టి సినిమాలోని డిఫరెంట్ కాన్సెప్ట్ నే బేస్ చేసుకుని ప్రమోషన్లు చేయాలని నిర్ణయించుకుని ఇలా చేస్తున్నాం.. సినిమా జనాలకు రీచ్ అవ్వాలంటే ప్రమోషన్లు చేయాల్సిందే. ఇకపై కూడ నా సినిమాలకు ఇలానేచేస్తాను.

సినిమాల విషయంలో మీ అభిప్రాయం ఎపుడు మారింది?
ఇంతకు ముందు ఏ సినిమా వచ్చినా చేసేదాని ... అపుడు పెద్దగా సక్సెస్ ఉండేది కాదు. అందుకే 2,3 సంవత్సరాల నుంచి నాకు నిచ్చిన సినిమాలు చేయాలనుకున్న సినిమాలు మాత్రమే చేస్తున్నాను. అందుకే సక్సెస్‌లు వస్తున్నాయి.

కమర్షియల్ సినిమాలు చేస్తారా?
ఎందుకు చేయను.. నేను కమర్షియల్ సినిమాలు చూస్తూనేపెరిగాను.. మంచివైతే గ్లామర్ రోల్స్, కమర్షియల్ మూవీస్ చేయటానికి నాకెలాంటి అభ్యంతరం లేదు.

ఈసినిమా ఒప్పుకోవటానికి ప్రధాన కారణం?
డిఫరెంట్ కాన్సెప్ట్. అదే నేను ఈసినిమాకి ఒప్పుకునేలా చేసింది.. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని జానర్ సినిమా.. బాగుంటుందని అన్పించి చేశాను.. నిజానికి నేనీ సినిమా చేస్తున్నానంటే నా కోస్టార్స్ కూడ నమ్మలేకపోయారు.

హిందీలో రెండు హిట్లు దక్కాయి కదా ఇపుడు మీకు స్టార్ హీరోయిన్ స్టేటస్ వచ్చిందని మీరు భావిస్తున్నారా?
లేదు నాకు నేను ఎప్పుడూ స్టార్ అని ఫీలవ్వను.. ఎందుకంటే ప్రతి రోజు కష్టపడాల్సిందే. కొత్త , మంచి స్కిట్స్ వెతుక్కోవాలి.. అవి చేయగలనని ఎదుటివాళ్లను నమ్మించాలి.. జనాల్ని థియేటర్లకు వచ్చేలాచేయాలి.. ఇన్ని పనుల మధ్య స్టార్ అనే భావనే నాకు రాదు.

మహి వి. రాఘవన్‌తో వర్క్ ఎలా ఉంది?
మంచి క్లారిటీ ఉన్న దర్శకుడు. తనకేం కావాలో తనకు బాగా తెలుసు..కష్టపడతాడు.. నేను డైరెక్టర్ అనే ఫీలింగ్ అసలు ఉండదు.. తనని తీను క్రిటిసైజ్ చేసుకుంటాడు.. దాంతో బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వగలడు.

ఇంకో మెట్టు ఎదగటం కోసమే బాలీవుడ్‌లోకి వెళ్లారా?
అదేం లేదు.. అయినా టాలీవుడ్ కన్నా బాలీవుడ్ గొప్పని ఎవరు చెప్పారు.. వాస్తవంఆ చూసుకుంటే హిందీ సినిమాలకన్నాతెలుగు సినిమాలే బాగా కలెక్ట్‌చేస్తున్నాయి.. టాలీవుడ్ మంచి లాభాల్లో ఉంది.. ఈ ఏడాది చాలా బాలీవుడ్ సినిమాలు సరిగా ఆడలేదు.

బాలీవుడ్ స్టార్ హీరోలు ఎందుకు విఫలమవుతున్నారు?
వాళ్ల భిన్నంగా ట్రై చేస్తున్నారు.. కానీప్రేక్షకులకు ఎం కావాలో తెలుసుకోవటంలో ఫెయిల్ అవుతున్నారని నా అభిప్రాయం.

మీడ్రీమ్ రోల్ ఏంటి?
డ్రీమ్ రోల్ అంటూ ఏదీ లేదు.. నాకు స్పోర్ట్స్ అంటే చాలా ఇష్టం. అందుకే స్పోర్ట్స్ బయోపిక్ చేయాలని ఉంది.

మీ కెరీర్‌లో మీ గోల్ ఏంటి?
నేనుచేసిన సినిమాకు వెళితే కొన్న టిక్కెట్‌కు న్యాయం జరుగుతుందని ఆడియన్స్ నమ్మేలా చేయాలి.. అదే నా కెరీర్‌లో నా గోల్.

లక్ష్మీ మంచు ప్రధాన పాత్రలో..

నటిగా,నిర్మాతగా పేరుపొందిన మంచు లక్ష్మి ప్రధానపాత్రలో ఊ కొడతారా, ఉలిక్కిపడతారా., గుండెల్లో గోదారి, దొంగాట వంటి మంచి పేరు తెచ్చుకున్న సినిమాలను నిర్మించిన మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్



బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 4గా, విజయ్ యాలకంటి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ నిర్మించనున్న చిత్రం గురువారం హైదరాబాద్‌లోపూజా కార్యక్రమాలు జరుపుకుంది.. మంచు మనోజ్, మనోజ్ భార్య ప్రణతి, మంచు లక్ష్మి కూతరు విద్యా , నిర్వాణ స్క్రిప్టును నిర్మాత మంచు లక్ష్మి, డైరెక్టర్ విజయల్‌లకు అందించారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ, చాలా రోజుల తర్వాత మా బ్యానర్ నుంచి వస్తున్న చిత్రం ఇదని అన్నారు. నిజం కాని విషయాన్ని నిజమని భావించే ఓయువతి కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈసినిమా , మంచి ఎమోషన్స్,రిలేషన్స్ చుట్టూనేకథంతా తిరుగుతుందన్నారు. ఇన్ని రోజుల తర్వాత మళ్లీ డైరెక్టర్ విజయ్ అందించిన మంచి కథతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. విజయ్ ఇప్పటికే ఈగ, బాహుబలి1 సినిమాలకు రాజమౌళి గారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారని,. ఈసినిమాతో తన ప్రతిభనను నిరూపించుకుంటారన్నారు.

'మహానుభావుడు'



మంచి కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్‌గా మారిన శర్వానంద్ హీరోగా, ఒక్క చిత్రంతోనే యూత్ హార్ట్‌బీట్‌గా మారిన మెహరిన్ హీరోయిన్‌గా క్రేజీ దర్శకుడు మారుతి దర్శకత్వంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్‌లు సంయుక్తంగా తెరకెక్కి స్తున్న చిత్రానికి మహానుభావుడు అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. ఒక్కడ సాంగ్ మినహా షూటింగ్ పూర్తచేసుకున్న ఈచిత్రం ప్రసుత్తం శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుం టోంది.. గురువారం నుంచి డబ్బింగ్ కార్యక్రమాలు జరుపుకుం టోంది..ఇటలీ, ఆస్ట్రియా, క్రొయెషియా లాంటి విదేశాల్లో మరియు పోలాచ్చి, రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ లో అందమైన లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుకుంది.. ఆగస్టు 24న ఈచిత్రానికి సంబంధించి మొదటిలుక్ అండ్ మొదటి లుక్ టీజర్‌ను విడుదల చేస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రన్ రాజా రన్, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాల తర్వాత శర్వానంద్ హీరోగా చేస్తున్న 3వ చిత్రం మహానుభావుడు అన్నారు.. మారుతి చెప్పిన కేరక్టరేజైషన్ దాని నుంచి వచ్చిన కామెడీ చాలా బాగా నచ్చి వెంటనే చిత్రాన్ని తెరకెక్కించామని తెలిపారు. ఆగస్టు 24న మొదటి లుక్‌ను, మొదటి లుక్ టీజర్‌నువిడుదల చేస్తామన్నారు.

రాహుల్ హీరోగా కొత్త చిత్రం



ఫైట్ మాస్టర్ విజయ్ తనయుడు రాహుల్ విజయ్ హీరోగా విఎస్ క్రియేషన్స్ వర్క్స్ బ్యానర్‌పై కొత్త చిత్రం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభమైంది.. రాము కొప్పుల దర్శకుడు. దివ్య విజయ్ నిర్మాత. తొలి సన్నివేశానికి వివి వినాయక్ క్లాప్ ఇవ్వగా, విజయన్ మాస్టర్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. పూరి జగన్నాథ్ గౌరవ దర్శకత్వం వహించారు..ఈసందర్భంగా ఫైట్ మాస్టర్ విజయ్ మాట్లాడుతూ, 30 ఏళ్లుగా సినిమా ఇండస్ట్రీకి రుణపడిపోయానని, ఆ రుణం తీర్చుకోవటానికి తన తనయుడు విజయ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నానని తెలిపారు.. దర్శకుడు రాము చెప్పిన కథ బాగా నచ్చిందని తనను ఆదరించిన తరహాలోనే తన కుమార్తెను, కుమారుడిని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.దర్శకుడు రాము మాట్లాడుతూ, తాను సుకుమార్‌గారి దర్శకత్వ శాఖలోపనిచేశానని, నేను చెప్పిన కథ నచ్చటంతో విజయ్‌గారు తను దర్శకత్వం అవకాశమిచ్చారని తెలిపారు.. ఈనెల 21న షూటింగ్ ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ అక్టోబర్, నవంబర్ మాసాల్లో జరిగే షెడ్యూల్స్‌తో సినిమా పూర్తవుతుందని తెలిపారు. నిర్మాత దివ్య విజయ్ మాట్లాడుతూ, ఈసినిమాతో రాహుల్ విజయ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నామని , మేఘానంద్, సత్యానంద్‌గారి వద్ద రాహుల్ శిక్షణ తీసుకున్నాడని తెలిపారు. హీరోయిన్ ఫైనలైజ్ కావాల్సి ఉందన్నారు.. సీనియర్ టాప్ మోస్ట్ టెక్నీషియన్లు అందరూ ఈసినిమాకు పనిచేస్తున్నారని, ఈనెల 21నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు.

రిటైల్ ఇన్వెస్టర్లకు ఫండ్ గేలం

ముంబయి, ఆగస్టు 17: ఈఫండ్‌లో నాలుగు లక్షలు పెట్టుబడిపెట్టండి 15 ఏళ్ల తర్వాత కోటిరూపాయలు అవడం ఖాయం అంటూ ఫండ్‌సంస్థలు భారీగా ఆఫర్లు జారీచేస్తున్నాయి. ఇన్వెస్టర్లను మరింతగా ఊరించేందుకు ఫండ్స్ పెట్టుబడులపై అవగాహనపెంచేందుకు తమవంతుగా భారీ యత్నాలు చేస్తున్నాయి. రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ నిర్వహణ ఆస్తులు జూన్ చివరినాటికి 2816 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. రిలయన్స్ మ్యూచువల్‌ఫండ్ గడచిన 2003 మే 26వ తేదీ ప్రారంభించింది. 2003లో ఈఫండ్‌లో పెట్టుబడులు పెట్టినవారికి 15ఏళ్లలోపే వారికి కోటి రూపాయలు వచ్చే రిటర్నులను చూపుతున్నట్లు చెపుతోంది. రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ నికర ఆస్తులవిలువ రూ.10 నుంచి 263.24రూపాయలకు పెరిగింది. ఈనెల 4వ తేదీ నాటికి విలువలు భారీగాపెరిగాయి. సంఘటిత వృద్ధి 14ఏళ్లలో 25.52శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే ఇన్వెస్టర్ల సంపద ప్రతి 2.8 సంవత్సరాలకు రెట్టింపుగా మారింది. రిలయన్స్ బ్యాంకింగ్‌ఫండ్ బ్యాంకింగ్, ఆర్థికరంగ సేవలకోసం కేటాయించినఫండ్‌గా చెపుతుంది. ఓపెన్ ఎండెడ్ ఈక్విటీఫండ్‌గాను ఎలాంటిప్రవేశం, నిష్క్రమణలపై ఆంక్షలు లేవు.



క్రియాశీలక ఫండ్ యాజమాన్యం ద్వారా ఈ ఫండ్ భారీ రిటర్నులు సాధించడమే లక్ష్యంగా పేర్కొంది. ఈఫండ్‌కు నిఫ్టీ500 బ్యాంక్స్ సూచీ ని 450 బేసిస్ పాయింట్లకుపైబడి అధిగమించింది. బ్యాంకింగ్ ఆర్థికరంగ సేవల రంగం భారత్‌లో ఇప్పటివరకూ అత్యుత్తమంగా రిటర్నులు సాధిస్తున్న రంగాలుగా నిలిచాయి. ప్రభుత్వపరంగా ఆర్థికచేకూర్పు ఈ రంగాలను మెరుగుపరిచింది. అసంఘటితరంగ రుణపరపతి నుంచి సంఘటితరంగ రుణపరపతివైపు అనేకమంది మరలుతున్నారు. బంగారం, రియల్‌ఎస్టేట్‌లనుంచి రాబడులు తగ్గిపోవడంతో మరింత ఎక్కువమంది దేశీయంగా ఇన్వెస్టర్లు ఆర్థికపొదుపులు మరింతగా పొందేందుకు ఫండ్స్ పెట్టుబడులకు ఆకర్షితులవుతున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఫండ్‌లో అంటే సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ రూటులో మధ్యకాలిక స్థాయినుంచి దీర్ఘకాలిక సంపదను సృష్టించేందుకు పెట్టుబడులు పెడుతున్నారు. వాల్యూరీసెర్చి వెబ్‌సైట్ అంచనాలను చూస్తే నెలసరి సిప్‌లో వెయ్యిరూపాయలు ఇ ఫండ్‌లో పెట్టుబడులుపెట్టినపక్షంలో 2003 మే 28వ తేదీన ఈ పెట్టుబడులు కాస్తా 2018జూలై 28వ తేదీనాటికి 1.71 లక్షలుగా మారతాయి. కనీసమొత్తంగా రూ.9.6లక్షలుగా ఉంటుంది. 22శాతం సంఘటిత వృద్ధి ఉంటుందని అంచనా. సెక్టార్‌ఫండ్స్ హైరిస్క్ కేటగిరీలోను, ఎక్కువ రిటర్నుల కేటగిరీల్లో ఉన్నాయి. ఒకనిర్దిష్టమైన రంగంలో ఫండ్స్ పనితీరు మెరుగ్గా ఉంటే పటిష్టమైన రిటర్నులు ఇస్తుంది. రెగ్యులర్‌గా ఉండే ఫండ్స్‌కంటే కొంత రిస్క్ అనిపించినా ఈ ఫండ్స్‌లో ధైర్యంచేసి పెట్టుబడులు పెడితే భారీ రిటర్నులు సాధించేందుకు అవకాశాలు మెండు అని ఇన్వెస్టర్లకు ఫండ్ మేనేజర్లు గేలం వేస్తున్నారు.

కరవు, వరదలతో భారత్ బియ్యం డిమాండ్

బెంగళూరు, ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో వరదలకారణంగాను, శ్రీలంకలో కరవుపరిస్థితుల ఫలితంగా భారత్‌లోని నాణ్యతకలిగిన బియ్యంరకాలకు మంచి డిమాండ్ పలికిగింది. ఎగుమతులు కూడా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. సోనామసూరి వంటిరకం బియ్యానికి మరింత డిమాండ్ ఉంది. బంగ్లాదేశ్ ఇటీవలే 1.5 లక్షల టన్నుల బియ్యం, ఉప్పుడు బియ్యం దిగుమతులకు టెండర్లు ఆహ్వానించింది. ఈనెల మొదటి వారంలోనే నాలుగో టెండర్ వస్తుందని అంచనా. బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలు రెండూ కూడా లక్షటన్నుల వరకూ దిగుమతిచేసునే అవకాశం ఉందని పట్టాభిఆగ్రో ఎండి బివికృష్ణారావు వెల్లడించారు. ఆఫ్రికాదేశాలతోపోలిస్తే వారు అంత పెద్ద కొనుగోలుదారులేమీ కాదని అయితే ఆదేశంలో నెలకొన్న డిమాండ్‌కారణంగా ఎగుమతులకు అవకాశం పెరిగిందన్నారు. ఎగుమతిధరలు 15శాతం పెరిగాయి. టన్నుకు 360నుంచి 370 డాలర్లు గత జనవరిలో పలికితే ప్రస్తుతం టన్నుకు 420 నుంచి 430 డాలర్లుగా ధరలు పలుకుతున్నాయి. కనీస మద్దతు ధరల్లో పెరుగుదల, డాలర్ రూపాయి మారకం విలువల్లో మార్పులు వంటివి కూడా ఎగుమతులకు కీలకం అవుతున్నాయి. కేంద్రం క్వింటాలుకు కనీస మద్దతుధర రూ.80 పెంచి క్వింటాలుధర 1550గా నిర్ణయించింది. గడచిన కొన్నినెలలుగా డాలరుతో రూపాయిమారకం విలువలు 68గా ఉంటే 64 రూపాయలుగా ఉంది. ఎగుమతిధరల్లో పెరుగుదల స్థానిక ధరలపై ప్రభావంచూపిస్తుందని స్థానికంగా వినియోగం లేని వెరైటీలు ఎక్కువ ఎగుమతులు అవుతున్నట్లుతేలింది. ఖరీఫ్ ప్రధాన పంటగా ఉన్న ధాన్యం ఇప్పటికే ప్రారంభించారు. వరి ఆయకట్టు 16.7 లక్షల హెక్టార్లకు పెరిగింది. గత ఏడాదికంటే ఐదుశాతం కూడా పెరిగినట్లు అంచనా. ఇక భారత్‌లో వరది దిగుబడులు 109.15 మిలియన్ టన్నులుగా ఉంది. అసలు లక్ష్యం 108.5 మిలియన్ టన్నులయితే మరింతపెరిగింది. కేంద్రం కూడా అదే ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించింది. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కేంద్రం ఇప్పటివరకూ 38.49 మిలియన్‌టన్నుల బియ్యం కొనుగోలుచేసింది. బియ్యం ఎగుమతుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఎక్కువగా థాయిలాండ్ వంటి దేశాల నుంచి పోటీ ఎదురవుతున్నా పాతనిల్వలు కరిగిపోయాయి. భారత్ వార్షిక బియ్యం ఎగుమతులు పది మిలియన్‌టన్నులుగా కొనసాగుతున్నాయి. అఖిలభారత బియ్యం ఎగుమతిదారులసంఘం అధ్యక్షుడు విజయ్ సేతియా మాట్లాడుతూ బాస్మతి పరంగాచూస్తే థాయిలాండ్‌లో తగ్గుతున్న నిల్వల కారణంగా భారత్ ఎగుమతులకు అవకాశం పెరిగిందని అన్నారు. ఈప్లాస్టిక్ బియ్యం ప్రచారం ఎగుమతులపై ఎలాంటిప్రభావంచూపించలేదని వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో బాస్మతి బియ్యం 3.89లక్షల టన్నులు ఎగుమతి అయితే వీటి విలువ 2420 కోట్లుగా ఉంది. ఇతర బియ్యం 4.75 లక్షల టన్నులు ఎగుమతిజరిగి 1241 కోట్లవిలువైన బియ్యంఎగుమతులు జరిగాయని అంచనా. 2016-17లో బాస్మతి బియ్యం 21,604కోట్ల విలువైన 40 టన్నులు ఎగుమతి జరిగితే ఇతర మంచి రకాల బియ్యం వెరైటీలు 17,145కోట్ల విలువైన 68.2 లక్షల టన్నులు ఎగుమతిఅయ్యాయి. అయితే అంతకు ముందు 2014-15లో సాధారణ బియ్యం ఎగుమతులు రికార్డుస్థాయిలో జరిగాయి. 20,248 కోట్ల విలువైన 82.74లక్షల టన్నుల బియ్యం ఎగుమతిజరిగింది. అదే 2013-14లో 71.33 లక్షల టన్నుల ఎగుమతులు జరిగాయి. వీటి విలువ రూ.17,749 కోట్లు అని అంచనా. అలాగే బాస్మతి బియ్యం ఎగుమతులు కూడా గణనీయంగాపెరిగాయి. 37.57లక్షల టన్నుల ఎగుమతులు జరిగితే వీటి విలువ రూ.29,299 కోట్లుగా ఉంటుందని ఎగుమతిదారులు వెల్లడించారు. ఇక బాస్మతి బియ్యం 2015-16లో 40.45 లక్షల టన్నులుఎగుమతులుజరిగాయి. వీటివిలువ 22,718 కోట్లుగా ఉంటుందని అంచనా. అన్నింటికంటే గత ఏడాదే కొంతమేర ఎగుమతులు క్షీణించినా ఈ రెండుదేశాల్లో నెలకొన్న ప్రకృతి వైపరీత్యాలకారణంగా ఎగుమతులకు మంచి డిమాండ్ ఏర్పడింది. అందులోనూభారత్ వెరైటీలను ఆదేశ ప్రజలు కోరుతుండటంతో వీటికి డిమాండ్ ఉన్నట్లు ఎగుమతి సంఘాలు చెపుతున్నాయి.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఐటిసి	279.30	3.01
భెల్	129,85	2.69
మదర్‌సన్‌సుమి	332.40	2.59
టెక్‌మహీంద్ర	418.15	4.42
జెట్‌ఎయిర్‌వేస్	586.75	3.76
టాటామోటార్స్	389.05	3.57
నాట్కోఫార్మా	765.70	3.57
అపోలోటైర్స్	272.35	3.56
ప్రెస్టీజ్	267.45	3.36
డిసిబిబ్యాంకు	185.30	2.21
ఇండిగో	1310.75	2.39

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

బయోకాన్	328.80	-5.86
గెయిల్‌ఇండియా	370.25	-0.47
ఒఎన్‌జిసి	161.00	-0.46
ఎల్‌అండ్‌టి	1141.05	-0.43
గ్రాసిమ్	1104.30	-0.41
హావెల్స్	465.40	-2.20
ఇన్ఫోసిస్	976.80	-0.27
గ్లెన్‌మార్క్	621.55	-1.39
ఎస్‌బ్యాంకు	1761.45	-0.99
ఏసియన్‌పెయింట్స్	1143.20	-0.94
అరబిందోఫార్మా	714.20	-0.13

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (18 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	351	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	357	Vijayawada
గోదావరి	357	Godavari
విశాఖపట్నం	360	Visakha
వరంగల్	353	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	396	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	390	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	384	Namakkal

బులియన్ ధరలు

	17 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29550	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27670	27130
వెండి .999 (కేజి)	42236	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29540	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27660	27100
వెండి .999 (కేజి)	42229	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	29590	29000
22 క్యారెట్లు	27710	27120
వెండి బార్ (కేజి)	42277	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29560	29030
22 క్యారెట్లు (10గ్రా)	27680	27150
వెండి (కేజి)	42252	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29590	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27710	27120
వెండి .999 (కేజి)	42238	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజి)	42428	41072

ఎరువులరంగ కంపెనీలకు జిఎస్‌టి బూస్ట్

న్యూఢిల్లీ,ఆగస్టు 17: ఎరువులరంగ కంపెనీల షేర్లు భారీగా ర్యాలీతీసాయి. జిఎస్‌టిని ఎరువులపై తగ్గిస్తున్నట్లు కేంద్ర జిఎస్‌టి మండలి తీసుకున్న నిర్ణయం ఎరువుల కంపెనీల స్టాక్‌కు భారీ ఊతం ఇచ్చింది. శివా గ్లోబల్ ఆగ్రో ఇండస్ట్రీస్, ఖైతాన్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్,నేషనల్ ఫర్టిలైజర్స్ గుజరాత్ స్టేట్ ఫర్లిఐజర్స్ వంటి కంపెనీలు 18శాతం ర్యాలీతీసాయి. జిఎస్టిఇ మండలి పన్నురేటును 12నుంచిఐదుశాతానికి తగ్గించడం కొంత మేలు చేసింది. అలాగే ట్రాక్టర్ విడిభాగాలపై కూడా 28శాతంనుంచి జిఎస్‌టిని 18 శాతానికి తగ్గించింది. జిఎస్‌టి మెగా ప్రారంభం సందర్భంగా చివరినిమిషంలో తీసుకున్న నిర్ణయం ఎరువుల కంపెనీలు, ట్రాక్టర్ కంపెనీలకు భారీ మద్దతునిచ్చింది. శివా గ్లోబల్ ఆగ్రో ఇండస్ట్రీస్ 17.8శాతం నుంచిపెరిగి 88 రూపాయలకు పెరిగింది. ఖైతాన్ కెమికల్స్ అండ్‌ఫర్టిలైజర్స్, ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కూర్, నేషనల్ ఫర్టిలైజర్స్ అండ్ గుజరాత్ స్టేట్ ఫర్టిలైజర్స్ కంపెనీలు నాలుగునుంచి ఆరుశాతం పెరిగాయి. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ జిఎస్‌టి మండలిలో పన్నురేట్లు తగ్గింపు కేవలం వ్యవసాయరంగానికి పౌష్టిక గుళికలను పెంచడం వల్లభారం పెరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రోత్సాహం పరంగాను, 2022 నాటికి వ్యవసాయ ఉత్పత్తులకు రెట్టింపు ధరలు కల్పించాలన్నప్రధానిమోడీ నిర్ణయాలకు అనుగుణంగా జిఎస్‌టిని వ్యవసాయరంగంపై భారంగా చూడలేమని జైట్లీ పేర్కొన్నారు. 12శాతం జిఎస్టీని ఐదు శాతానికి తగ్గించాలన్నఏకాభిప్రాయం వ్యక్తం అయిందని 18వ జిఎస్‌టి మండలి సమావేశంలో వ్యక్తం అయిందని కేంద్రమంత్రి సైతం స్పష్టం చేశారు.

రూ.4లక్షల కోట్లకు చేరిన మార్కెట్ విలువలు

ముంబయి, ఆగస్టు 17: ఐటిసి మార్కెట్ విలువలు భారీగాపెరిగాయి.జిఎస్‌టి అమలు వినియోగర ంగ ఉత్పత్తుల కంపెనీలకు భారీగా కలిసొచ్చినట్లు తెలుస్తోంది. ఎన్‌ఎస్‌ఇలో ఐటిసి షేర్లు 354.8 రూపాయలుగా ట్రేడింగ్ జరిగింది. వీటితో మార్కెట్ విలువలు నాలుగు లక్షలకోట్లకు చేరుకుంది. మొత్తం 294 పాయింట్ల లబ్ధితో బిఎస్ఇ సెన్సెక్స్ కూడా భారీగా పెరిగింది. ఐటిసి ఒక్కటే సెన్సెక్స్ 172 పాయింట్లు మద్దతునిచ్చింది. పన్ను వ్యూహం పరంగా సిగరెట్లపై జిఎస్‌టి తిరిగి కొంత పునఃసమీక్ష చేయడం ఐటిసికి కలిసొచ్చింది. కంపెనీ బ్రాండెడ్ ప్యాకేజి ఫుడ్స్‌ను విక్రయిస్తున్నది. హోటల్స్, పేపర్‌బోర్డులు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు ఉన్నాయి. ఇతర అన్ని రకాల వ్యాపారాలను నిర్వహిస్తున్నది. మొత్తంగా ఐటిసి 62.7 శాతం టర్నోవర్ సిగరెట్లనుంచే పొందుతున్నది. పన్నుభారం సిగరెట్లపై తగ్గినపక్షంలో ద్వంద్వపన్నుల విధానం తొలగింపుజరిగితే ఐటిసికి మరింతగా కలిసొస్తుంది. అంతకుముందు వ్యాట్ ఎంఆర్‌పిపై అదనంగా విధించేవారు. వీటితోపాటే ఎక్సైజ్‌సుంకం కూడా ఉండేది. ప్రస్తుతం వీటన్నింటితోను 5-6శాతం ధరలు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. ఇటీవలి ప్రభుత్వ నోటిఫికేషన్‌లో సిగరెట్లపై అదనపు సుంకం ఉంటుందనిప్రకటించింది. అయితే ఇప్పటివరకూ దానిపై స్పష్టతలేదు. జుపస్తుతం జాతీయ ప్రకృతి విపత్తులనిధిని వసూలు చేస్తున్నారు. ఈ సుంకం అమలవుతుందా లేదా అన్న స్పష్టత కూడా లేదు. మోర్గాన్ స్టాన్లీ ప్రతినిధులు మాత్రం నాలుగుశాతం సిగరెట్లపై పన్నులు తగ్గింపు ఉంటుందని అంచనావేస్తున్నారు.అలాగేమరో రెండు శాతం ధరల సరళీకృతం ఉంటుందని అంచనా. సిగరెట్లపై ఎన్‌సిసిడి అంటే విపత్తులనిధి అమలయ్యే అవకాశం లేదన్న అంచనాలున్నాయి. ఏడు శాతం సిగరెట్లపన్నుల్లోను, 3.5శాతం ధరల సరళీకృత విధానంలోను సడలింపులు ఉన్నందున జిఎస్‌టి పరిధిలో సరపరా పరంగా కొంత పన్ను పెరుగుతుందని, ఐటిసి కూడా పంపిణీ మార్జిన్



సుమారు రెండు శాతం పాయింట్లు పెంచే అవకాశం లేకపోలేదని అంచనాలున్నాయి. మరోకొన్ని రోజుల్లో ఈ విపత్తులనిధి విధింపుపై స్పష్టత రాగలదన్న అంచనాలునానయి. ప్రస్తుతం సిగరెట్లపై పన్ను విధానం కొంత తలనొప్పులు తెచ్చేదిగానే ఉంది. ఇన్వెస్టర్లు అంచనాలను చూస్తేప్రభుత్వం ఖచ్చితంగా సిగరెట్ల వినియోగంపై కఠినంగా ఉండని అందువల్ల పన్నులు మరింతపెంచే అవకాశం లేకపోలేదని వీటికితోడు అక్రమ సిటరెట్ల వ్యాపారం కూడా పెరిగే అవకాశం ఉందని అంచనాలు వేస్తున్నారు. దీనివల్ల పన్నులరంగంలో సడలింపులు ఉంటే వసూళ్లు కూడా పెరుగుతాయన్న అంచనాలున్నాయి. ఆరోగ్యపరమైన ఆంక్షలపరంగా కంటే వ్యాపారపరంగా ఎదురవుతున్న సవాళ్లను కూడా పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలి స్టాక్ ర్యాలీని చూస్తే మార్కెట్ నిపుణులు ఐటిసి స్టాక్‌పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. 2017 కేలండర్ సంవత్సరంలో ఐటిసి 43శాతం లాభపడింది. బిఎస్ఇ సెన్సెక్స్ 17శాతం ర్యాలీ, 32శాతం బిఎస్ఇ ఎఫ్ఎంసిజి సూచి ర్యాలీతో పోలిస్తే భారీగా పెరుగుదల నమోదు చేసింది. ఇప్పటికిప్పుడు సిగరెట్లపై ప్రభుత్వం భారీగా పన్నులు విధించే అవకాశం లేదని, వీటికి తోడు ఐటిసి ఇతర గ్రూప్ వ్యాపారాలు కూడా అనుకున్నంత జోరుగా లేవని ఈక్వినామిక్స్ ఎండి జి.చొక్కలింగం వెల్లడించారు. మోర్గాన్ స్టాన్లీ అంచనాలనుచూస్తే ఐటిసి లక్ష్యనిర్దేశిత ధర రూ.310గా ఉంది. నోమురా లక్ష్యనిర్దేశిత ధర 14శాతం ఎగువవరకూ కొనుగోలు చేయవచ్చని చెపుతోంది. గతనెల 30వ తేదీనివేదికలో ఐటిసిని 311వద్ద కొనుగోలుచేయవచ్చని సూచించిన సంగతి తెలిసిందే. మొత్తం మీద జిఎస్టీ అమలువల్ల ఎఫ్ఎంసిజిరంగానికి భారీగాలబ్ధిజరుగుతునందన్నది ఐటిసి వంటి సంస్థల దూకుడును బట్టి స్పష్టం అవుతోంది.

జిఎస్‌టి కోసం ట్యాలీ ఇఆర్‌పి సాఫ్ట్‌వేర్

హైదరాబాద్,ఆగస్టు: జిఎస్‌టికోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను ట్యాలీసొల్యూషన్స్ సేవలసంస్థ ట్యాలీ ఇఆర్‌పి పేరిట కొత్త సాఫ్ట్‌వేర్‌ను విడుదలచేసింది. ఈ సాఫ్ట్‌వేర్ వల్ల సుమారు ఐదుమిలియన్ల జిఎస్‌టి రిజిస్టరు అయిన బిజినెస్ కస్టమర్లు లబ్ధిపొందుతారని తెలిపింది. దేశవ్యాప్తంగా వివిధ శిబిరాలనిర్వహణతో 20వేలమందికిపైగా భాగస్వాములను డిఐవై విధానం ఆన్‌లైన్‌లోనే నిర్వహించుకునేందుకు ట్యాలీ ఇఆర్‌పి దోహదంచేస్తుంది. కొత్త కస్టమర్లకు ఈ సాఫ్ట్‌వేర్ 18వేల రూపాయలు పన్నులు అదనంగా ఉంటాయి. అపరిమితబహుళ వినియోదారుల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌కు అయితే రూ.54వేలు అదనంగా పన్నులు ఉంటాయని ట్యాలీ సొల్యూషన్స్ వెల్లడించింది. జిఎస్‌టికి అనుగుణంగా తమ సాఫ్ట్‌వేర్‌ను మార్చుకోవాలని ట్యాలీ ఇటీవలే దేశవ్యాంగా అప్‌గ్రేడ్‌యువర్ ట్యాలీ పేరిట కార్యగోష్టులు నిర్వహించింది. దేశవ్యాప్తంగా కూడా 20వేలకుపైగా పార్టనర్ నెట్‌వర్క్‌తో ఉన్న ట్యాలీ సొల్యూషన్స్ జిఎస్‌టికి అనుగుణంగా కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చింది. జిఎస్‌టి పరిష్కారాలకు, జిఎస్‌టి నెట్‌వర్క్‌కు అనుగుణంగా ఈ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుందని ట్యాలీ వెల్లడించింది. కంపెనీ ఎండి భరత్‌గోయంకా మాట్లాడుతూ మొత్తం 4-5 మిలియన్ల జిఎస్‌టి రిజిస్టరు అయినకంపెనీలు రికార్డులు ట్యాలీపై నిర్వహిస్తున్నాయన్నారు. కొత్తజిఎస్‌టితో ఎదురయ్యే సమస్యలపై వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నందున జిఎస్‌టి ట్యాలీ సాఫ్ట్‌వేర్‌ను ముందుకుతెచ్చామని ఇది ఎంతో సులువుగా కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ట్యాలీ ఇఆర్‌పి9 రిలీస్6 అప్లికేషన్ మొదటిసారి బిజినెస్ సంస్థలకు ఆఫర్‌చేస్తున్నట్లు ఆయన వివరించారు. కంపెనీ ఇప్పటికే ఏసర్ భాగస్వామ్యంతో బిజ్‌గురు విడుదల చేసింది.

దిగజారిన ఉత్పత్తిరంగ సూచి

న్యూఢిల్లీ,ఆగస్టు 17: జిఎస్‌టి అమలుతో ఉత్పత్తిరంగంపై పెనుప్రభావంచూపిస్తుందన్న అంచనాలు ప్రస్ఫుటం అయ్యాయి. జూన్‌నెల ఉత్పత్తిరంగ పిఎంఐసూచి నాలుగునెలల కనిష్టస్థాయికి దిగజారింది. జూన్‌నెలపరంగా నిక్కీ పిఎంఐ సూచీ ఎక్కువగా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో జలవనరుల కొరతను ఎదుర్కొంటున్నట్లు గుర్తించింది. సంస్థ ఆర్థికవేత్త పాల్లియాన్నా డి లీమా జిఎస్‌టి వినియోగరంగ డిమాండ్‌ను తగ్గించబోదనే అంచనావేసారు. వీటికితోడు పెద్దనోట్ల రద్దు కూడా కొంతప్రభావం ఉంటుందని భావించారు. అంతేకాకుండా భారత్ ఆర్థికవృద్ధి 7.3శాతంగా ఉందని అంతకుముందు ఏడాది 7.1శాతం కంటే కొంతమేర పెరుగుతుందని అంచనావేసారు. మేనెలలో 51.6 పాయింట్లనుంచి జూన్‌నెలలో 50.9 పాయింట్లకు తగ్గింది.50పాయింట్ల మార్కునకు కేవలం ఒకటిశాతం మాత్రమే తగ్గింది. ఏప్రిల్ జూన్‌త్రైమాసికంలో 51.7 పాయింట్లకు తగ్గింది. దీన్నిబట్టి ఉత్పత్తిరంగ వృద్ధికూడా తొలిత్రైమాసికంలో కొంతపెరుగుతుందని అంచనా. గడచిన ఆర్థిక సంవత్సరం నాలుగోత్రైమాసికంతో పోలిస్తే కొంతమేర పెరిగింది.జూన్‌నెలలో ఉత్పత్తిరంగ ఆర్థికవ్యవస్థ వరుసగా ఆరోనెలలో కూడా పెరిగినట్లయిందని నిక్కీ పిఎంఐ సూచీ ఆర్థికవేత్తలు వెల్లడించారు. క్లయింట్లనుంచి డిమాండ్ పెరగడం, ఆర్థికవ్యవస్థలో సవాళ్లు ఎదురయినప్పటికీ జలవనరుల కొరత, జిఎస్‌టి అమలు వంటివి వృద్ధిని తగ్గించినట్లు నిక్కీ వెల్లడించింది. ఐహెచ్ఎస్ మార్కెట్ ఆర్థికవేత్త పాల్లియాన్నా డి లీమా వరుసగా మూడోనెలలో ఉత్పత్తిరంగ వృద్ధి జూన్‌నెలలో తగ్గిందని, క్లయింట్లనుంచి డిమాండ్ మందగించడమేనని తేలింది. ఆర్డర్ బుక్స్ కొంత సానుకూలంగా మారాయి. వచ్చే 12నెలలకుగాను ఉత్పత్తిరంగంలో కొంత మెరుగుదల ఉంటుందని కొత్త వృద్ధికారక అంశాలు డిమాండ్‌నుపెంచుతాయని, తక్కువ పన్నులపరంగా కూడా కొంతమేలు జరుగుతుందని నిక్కీ పిఎంఐ వివరిస్తోంది. కొన్ని కంపెనీలపరంగాచూస్తే జిఎస్‌టి బిల్లు ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనావేస్తున్నారు. దీనివల్ల తమతమ వ్యాపారాలపై ఎక్కువ భారంపెరుగుతుందని పేర్కొంటుండటం విశేషం. భవిష్యత్తు వృద్ధి అంచనాలపరంగా కొంత మిశ్రమంగా ఉంది. కొత్త పన్నుల వ్యవస్థ కొన్నిసంస్థల్లో ఎక్కువ వ్యాపారాన్ని అందిస్తుంటేమరికొన్ని సంస్థల్లో ప్రతికూలంగా ఉంటున్నదన్న అంచనాలు ఎక్కువయ్యాయి. మరికొన్ని సంస్థలైతే జిఎస్‌టి కారణంగా తమ ఆర్డర్ బుక్‌లపై తీవ్రప్రభావం ఉంటుందని చెపుతున్నట్లు లీమా వెల్లడించారు. అయితే జూన్‌నెలలో భారత్‌లో తయారయిన ఉత్పత్తులకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని పిఎంఐ సర్వే చెపుతోంది. విదేశీ మార్కెట్లనుంచి కొత్త ఆర్డర్లు పెరిగాయి. గడచిన ఎనిమిదినెలల్లో ఇదొక మంచి పరిణామంగా చెపుతున్నారు. వాణిజ్య ఎగుమతులు కూడా వరుసగా ఎనిమిదోనెలలో పెరిగి 8.3శాతంగా ఉన్నాయి.

బులియన్ మార్కెట్లు కళకళ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: బంగారంధరలు మరోసారి రూ.29,500కు చేరాయి. పదిగ్రాముల బంగారంధరలు రూ.200 పెరిగి బులియన్ మార్కెట్‌లో భారీ అంచనాలు అందుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల ధోరణులు, స్థానిక జ్యుయెలర్లనుంచి డిమాండ్ పెరగడంతో వెండిధరలు కూడా కిలో ఒక్కంటికి రూ.39వేలకు చేరుకుంది. కిలోకు రూ.1130చొపన పెరిగింది. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారుల నుంచి ఎక్కువ కొనుగోళ్లు చేయడమే ఇందుకుకీలకం. అమెరికా, ఉత్తరకొరియా ఉద్రిక్తతలు కూడా ఈ ధరలు పెరుగుదలకు కొంత దోహదంచేసాయి. అంతర్జాతీయంగా కూడా పసిడి మార్కెట్ ఔన్స్ ఒక్కంటికి 1267.70 డాలర్లుగా నిలిచింది. వెండిధరలు 1.03శాతంపెరిగి 16.61 డాలర్లుగా నిలిచింది. స్థానిక జ్యూయలెర్లు రిటైలర్ల డిమాండ్ తట్టుకునేందుకు వీలుగా స్పాట్‌మార్కెట్లు కొంతమేర పెరిగాయి. దేశరాజధాని పరిసర మార్కెట్లలో 99.9 కేరట్లు, 99.5 కేరట్ల స్వచ్ఛమైన బంగారంధరలు రూ.200 చొప్పున పెరిగి రూ.29,500, రూ.29,400 గానిలిచింది. సవర్లలోచూస్తే ఎనిమిదిగ్రాముల బంగారంధరలు రూ.24,500గా నిలిచింది. బంగారంతోపాటు వెండిధరలు రూ.1130కిపెరిగి కిలో ఒక్కంటికి రూ.39,500గా నిలిచాయి. వారం వారం పంపిణీకిందచూస్తే రూ.585కి చేరి రూ.37,795కి చేరాయి. ఇక వెండినాణేలు కూడా ప్రతి వందనాణేల కొనుగోళ్లకు రూ.72 వేలు, విక్రయాలకు రూ73వేలు చొప్పున పెరిగాయి.



లెక్కలు తేలని స్విస్‌గుప్తధనం ఇంకెంతో!

న్యూఢిల్లీ,ఆగస్టు 17: స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో భారతీయులు దాచుకున్న సొమ్ము కనీసం 4500 కోట్లుతగ్గినట్లు నిపుణుల అంచనా. 676 స్విస్‌ఫ్రాంక్‌లు అంటే భారతీయకరెన్సీలో సుమారు రూ. 4500 కోట్లుగా ఉంటుంది. గత ఏడాది నల్లధనం కట్టడికి చేపట్టిన కార్యాచరణ సత్ఫలితాలిచ్చిందని భారత్ అధికారయంత్రాంగం భావిస్తోంది. మొత్తం అందరు విదేశీ క్లయింట్లు స్విస్‌బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ము 1.42 లక్షలకోట్ల స్విస్‌ఫ్రాంక్‌లకు చేరింది. అంటే భారతీయ కరెన్సీలో 96 లక్షలకోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది 1.41 లక్షలకోట్ల స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉంది. భారతీయులు నేరుగా విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ము మొత్తం 2016లో 664.8 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉంది. వీటితోపాటు ఇతర లావాదేవీలద్వారా సుమారు 11 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల వరకూ భద్రపరుచుకున్నట్లు అంచనా. స్విస్ నేషనల్ బ్యాంకు గురువారం ఈ గణాంకాలను వెల్లడించింది. అయితే భారతీయులు స్విస్‌లో భద్రపరుచుకున్న సొమ్ము 2016లో 675.75 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గతంలో ఎన్నడూ ఇంత భారీ ఎత్తున దిగజారలేదని స్విస్ నిపుణులే చెపుతున్నారు. కస్టమర్ డిపాజిట్లరూపంలో 377 మిలియన్ల స్విస్‌ఫ్రాంక్‌లవరకూ తగ్గాయి. 98 మిలియన్ల స్విస్‌ఫ్రాంక్‌లు భారతీయులు ఇతర బ్యాంకుల్లో భద్రపచుకున్నారు. మరో 190 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల రూపంలో పలురకాల స్కీంలలో భద్రపరుచుకున్నట్లు అంచనా. వివిధ కేటగిరీలవారీగా కూడా కొంత దిగజారినట్లు స్విస్ నేషనల్ బ్యాంకు వెల్లడించింది. 1987లో ఆల్పైన్ దేశం గణాంకాలను బహిరంగపరచడం ప్రారంభించిన తర్వాత అతితక్కువ మొత్తం స్విస్‌లో భద్రపరుచుకోవడం ఇదే తొలిసారి అని చెపుతున్నారు. వరుసగామూడో సంవత్సరం కూడా నిల్వలు దిగజారాయి. వెల్త్‌మేనేజర్లు నిధులు కొన్ని వందల కోట్ల రూపంలో 2007 వరకూ కొనసాగాయి. అప్పటినుంచి చట్టపరమైన కఠిన ఆంక్షల కారణంగా తగ్గుతూ వచ్చాయి. స్విస్‌బ్యాంకుల్లో భారతీయుల నిధులు 2006 చివరినాటికి 6.5 బిలియన్ స్విస్‌ఫ్రాంకులుగా ఉన్నాయి. భారతీయ కరెన్సీలో 23వేల కోట్లుగా ఉంటుందని అంచనా. అయితే ఇపుడు పదోవంతు స్థాయికి పడిపోయిందని నిపుణుల అంచనా. 2011, 2013 సంవత్సరాల్లో మినహా భారతీయుల స్విస్ నిధులు క్షీణిస్తున్నట్లు తేలింది. ఈ రెండు సంవత్సరాల్లో మాత్రమే భారతీయుల సంపద స్విస్‌బ్యాంకుల్లో 12శాతం, 42శాతంగాపెరిగినట్లు నిపుణుల అంచనా. 1987వరకూ అందుబాటులో ఉన్న గణాంకాలను చూస్తే 1995లో అతితక్కువగా



723 మిలియన్ స్విస్‌ఫ్రాంకులుగా ఉంది. జ్యూరిచ్ కేంద్రంగా ఉన్న స్విస్‌నేషనల్‌బ్యాంకు ఇటీవలే భారత్,స్విట్జర్లాండ్ దేశాలమధ్య ఆర్థిక సమాచారం పరస్పరం మార్పిడిచేసుకునేందుకు జరిగిన ఒప్పందంతో గణాంకాలను తరచూ ఇస్తోంది. దీనివల్ల నల్లధనం అరాచకాన్ని సాధ్యమైనంతగా తగ్గించవచ్చని భారత్ భావిస్తోంది. స్విట్జర్లాండ్ ఇప్పటికే తన విదేశీ క్లయింట్లవివరాలను భారత్‌తోపాటు మరికొన్ని దేశాలతో పంచుకుంటున్నది. భారత్‌లో జరుగుతున్న నల్లధన కట్టడికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కూడా స్విట్జర్లాండ్‌వెల్లడించింది. భారత్ స్విస్‌ప్రభుత్వం అధికారులమధ్య అనేక విడతలుగా చర్చలు జరిగాయి. పెండింగ్‌లో ఉన్న సమాచారం వెంటనే అందించాలని వీటిలో కొన్ని అక్రమాస్తులు భద్రపరుచుకున్నట్లు భారత్ స్విస్‌బ్యాంకులకు తన సందేహాలను వెల్లడించింది. ఎస్ఎన్‌బి తన క్లయింట్లకు బకాయిపడిన మొత్తం వివరాలను వెల్లడించింది. ఎస్ఎన్‌బి అధికారిక గణాంకాలు ఈ నిధులను భారతీయులు వెల్లడించుకున్న వివరాలను ప్రత్యేకించి చెప్పలేదని అంచనా. ఎన్ఆర్ఐలు లేదా ఇతరులు స్విస్‌బ్యాంకుల్లో దాచుకున్న వివరాలు వారి పేర్లు, సంస్థలు పేర్లు, వివిధ దేశాలపేర్లను వెల్లడించాల్సి ఉంటుంది. స్విస్‌బ్యాంకులు కొన్ని ఇప్పటికే భారతీయులు తమ బ్యాంకుల్లో కొంత డిపాజిట్లు చేసుకున్నారని, ఇతరగ్లోబల్ ఆర్థిక హబ్‌లు సింగపూర్, హాంకాంగ్‌ల తరహాలో కాకపోయినా నల్లధనం కట్టడికి భారత్‌అనుసరిస్తున్న కార్యాచఱణ కారణంగా ఇటీవలికాలంలో స్విస్‌బ్యాంకుల డిపాజిట్లు తగ్గాయని చెపుతున్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాలమేరకు ప్రభుత్వం సిట్‌ను నియమించి నల్లధనం కేసుల విచారణ చేయాలని ఆదేశించింది. స్విట్జర్లాండ్ వంటి స్వర్గధామంగా ఉన్న దేశాల్లో భారతీయుల నిధుల వివరాలను సేకరించి చర్యలు తీసుకోవాలని సుప్రీం కేంద్రం, సిట్‌లను ఆదేశించింది. దేశీయంగాను, విదేశాల్లో భద్రపరుచుకుంటున్న నల్లధనం కట్టడికి కేంద్రం ఇటీవలే కొన్ని చర్యలు చేపట్టింది. ఆదాయపు పన్నుశాఖ 13వేల కోట్ల రూపాయల నల్లధనాన్ని వెలుగులోనికి తెచ్చింది. కొన్ని వందల సంస్థలపై దర్యాప్తులు కూడా ప్రారంభించింది. వీటిలో కొన్ని ఖాతాలు హెచ్ఎస్‌బిసి జెనీవాశాఖలో ఉన్నాయి. అలాగే పన్ను యంత్రాంగం లెక్కలుతేలని గుప్త ధనం 8186 కోట్లను వెలికితీసింది. హెచ్ఎస్‌బిసి జాబితాలో ఉన్న వారి ఖాతాల్లో కొంతమొత్తం ఉన్నట్లు తేలింది. 2011లో ఫ్రెంచ్‌ప్రభుత్వం ద్వారా సేకరించిన జాబితాను బట్టి భారత్ ఈ లెక్కలు తేల్చింది. మొత్తం 628 కేసుల్లో శాఖాపరంగా చర్యలు తీసుకుని ఆధారాలున్నవి 415 కేసులున్నట్లు తేలింది. 398 కేసుల్లో మదింపు పూర్తి చేసారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. వీరి ఆస్తులు స్వాధీనం చేసుకోవడం ప్రారంభించింది. ప్రత్యేకించి విదేశీ మారకద్రవ్య యాజమాన్య చట్టం(ఫెమా)పరిధిలోకార్యాచరణప్రారంభించింది. అంతకుముందు ఇదేనెలలో స్విట్జర్లాండ్ ఆర్థికసమాచార మార్పిడిని పరస్పరం మార్చుకునేందుకు స్విస్‌ప్రభుత్వం ఆమోదించింది. భారత్‌తోపాటు మరో 40దేశాలతో ఈఒప్పందం అమలుకు తెస్తోంది. అనుమానతి నల్లధనం వివరాలను గణాంకాలతో సహా ఇచ్చిపుచ్చుకునేందుకు స్విస్‌ప్రభుత్వం అంగీకరించింది. ఆటోమేటిక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్(ఎఇఒఐ)విధానంలో పన్ను వివరాలను కూడా మార్పిడిచేసుకోవచ్చు. స్విస్ ఫెడరల్ కౌన్సిల్ ఈనెల 16వ తేదీ ఒక ప్రకటనచేస్తూ 2018 నుంచి ఈ మార్పిడిని ప్రారంబిస్తామని, తొలివిడత గణాంకాలు 2019లో ఆయాదేశాలకు అందుతాయని వెల్లడించింది. 2015లోభారతీయుల స్విస్‌బ్యాంకుల్లోని నల్లధనం 8వేలకోట్లుగా ఉంది. 2015 చివరిలో స్విస్‌బ్యాంకుల్లోని భారతీయుల ధనం 1206.71 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉంది. అంతకుముందు ఏడాది 1776 మిలియన్ ఫ్రాంక్‌లుగా తేలింది. గుప్తనిధులుగా వెల్త్‌మేనేజర్లు భద్రపరిచిన సొమ్ము 10.89 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లని ప్రకటించింది. మొత్తంగాచూస్తే 2014 చివరినాటికి భారతీయుల సొమ్ము 1814 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉంది. కస్టమర్ సేవింగ్స్,డిపాజిట్ ఖాతాలు 425.8స్విస్ ఫ్రాంక్‌లకు పడిపోయాయి. 2015చివరినాటికి 376.97 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉన్నాయి. ఇతర బ్యాంకులద్వారా స్విస్ బ్యాంకుల్లో ఉంచుకున్న సొమ్ము 270.4 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌ల నుంచి 190 మిలియన్ ఫ్రాంక్‌లకు పడిపోయింది. స్విస్ నేషనల్ బ్యాంకు డేటా ప్రకారంచూస్తే ఇతర విదేశీ క్లయింట్ల నల్లధనం 1.45 లక్షలకోట్ల డాలర్లుగా నిలిచింది. అంటే భారతీయ కరెన్సీలో 98 లక్షలకోట్లుగా ఉన్నట్లు అంచనా. అయిటే గత ఏడాది ఈ మొత్తం 1.42 లక్షలకోట్ల స్విస్‌ఫ్రాంక్‌లకు పడిపోయింది. మొత్తం స్విస్‌బ్యాంకు ఆస్తులు భారత్‌లో 4.8 బిలియన్‌స్విష్‌ఫ్రాంక్‌ల నుంచి 3.9 బిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లకు పడిపోయాయి. వీటిలో రియల్ ఎస్టేట్ ఆస్తులు, ఇతర స్థిరాస్తులను కలపలేదు. అలాగే తమతమ ఖాతాదారుల నుంచి స్విస్ బ్యాంకులకు రావలిసిన మొత్తం 407 మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లుగా ఉంది. అంతకుముందు ఏడాది 570మిలియన్ స్విస్‌ఫ్రాంక్‌లతో పోలిస్తే తక్కువే.

కొడైకెనాల్‌లో ఉక్కు మహిళ
ఇరోం షర్మిల వివాహం



కోల్‌కతా,ఆగస్టు 17 ప్రభాతవార్త: చెబుతున్నారు. ఉక్కు మహిళగా పేరుపొందిన పౌరహక్కుల కార్యకర్త ఇరోం షర్మిల వివాహం తమిళనాడులోని కొడైకెనాల్‌లో గురువారం నిరాడంబరంగా జరిగింది. లండన్‌కు చెందిన డెస్మండ్ కౌటిన్హోను ఆమె వివాహం చేసుకు న్నారు. తమిళనాడులోని కొడైకెనాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో షర్మిల వివాహం జరిగింది. ఇరువురు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా నికి వచ్చి సబ్ రిజిస్ట్రార్ సమక్షంలో పూలమాలలు మార్చుకుని వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇరోం షర్మిల వివాహానికి పలు సంఘాలు వ్యతిరేకించడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా అక్కడ పోలీసు భద్రతా ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావారణం ఏర్పడింది. ఇలా ఉండగా ఇరోం షర్మిల వివాహానికి డాక్యుమెంటరీ చిత్ర దర్శకులు దివ్యభారతి నేరుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తన తల్లి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఫోన్ ద్వారా ఆమో ఆశీర్వాదాలు తీసుకున్నానని షర్మిల తెలిపారు. మిగతా బంధు వులకు ఆహ్వాన పత్రికలు ఇవ్వలేదని, అందుకే ఎవరూ రాలేదన్నారు. కాగా వారి వివాహం కొడైకెనాల్‌లో జరపకూడదని హిందూ మక్కల్ కట్సే, ఉళ్లెప్పాళర్ సహా అనేక సంఘాలు వ్యతిరేకించాయి.

నేడు హౌరా - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త: హౌరా నుంచి సికింద్రాబాద్ ఒక ప్రత్యేక రైలును దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. ఈ నెల 18న శుక్రవారం హౌరా - సికింద్రాబాద్ రైలు హౌరాలో 1: 05 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 4 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అదే రూట్‌లో అదే సమయాల్లో అదే స్టాప్‌ల్లో ప్రయాణించే గౌహతి - సికింద్రాబాద్ (12514) ఎక్స్‌ప్రెస్‌ను ఇటీవల రద్దు చేసిన సంగతి తెలిసిందే. భారీ వర్షాలు, వర దల కారణంగా రద్దు చేసిన ఈ రైలు స్థాన ంలోనే ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

భారీ వర్షాలకు పలు రైళ్లు రద్దు

నార్త్ ఫ్రాంటినార్ జోన్ పరిధిలోని కృష్ణగంజ్, పాంజీపార సెక్షన్ల మధ్య కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. వాటి వివరాలను గురువారం వెల్లడించారు.

ఈ నెల 20న తిరువనంతపురం సెంట్రల్ - గౌహతి (12515) ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18న తినుకియా - కెఎస్‌ఆర్ బెంగుళూరు (22502) ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. అలాగే ఈ నెల 15న సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన సికింద్రాబాద్ - రక్షావుల్ ప్రత్యేక రైలును పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 18న రక్షావుల్ నుంచి బయలుదేరాల్సిన రక్షావుల్ - సికింద్రాబాద్ ప్రత్యేకక రైలును సైతం పాక్షికంగా రద్దు చేశారు. దర్భాంగ్ నుంచి కొనసాగాల్సిన రైలు యధావిధిగా నడవనున్నాయని అధికారులు వివరించారు.

షూతో జాతీయ జెండాను ఆవిష్కరించారని అభ్యంతరం
బిజెపి సిఎంలనూ ఇలాగే ఎందుకు అడ్డుకోలేదు? ఒవైసీ

నిజామాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను అవమానించారని నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను అవమానించిన విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడానికి ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ తాను వేసుకున్న షూలను విప్పలేదని విద్యార్థులు ఈ ఘటనకు పాల్పడ్డారు. కాగా, అరెస్టు చేసిన విద్యార్థులను పోలీసులు వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అర్మూర్ రూరల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ నరసింహస్వామి కథనం ప్రకారం...కొంతమంది విద్యార్థులు నిజామాబాద్ జిల్లా అల్లీపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ యాఖీద్దిన్‌ను అడ్డుకోవడంతో పాటు అవహేళన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ముందు ఒక వ్యక్తి అతనిని అడ్డుకుని వేసుకున్న షూలను విప్పిన తరువాతనే త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని అభ్యంతరం చెప్పారు. అయితే, ప్రిన్సిపాల్ ఆ వ్యక్తి సూచనను తిరస్కరించడంతో మరికొంత మంది అదే గ్రామానికి చెందిన ప్రజలు అతనికి మద్దతుగా ప్రిన్సిపాల్‌ను ఘొరావ్ చేసి అవమానపరిచారు. తనను విద్యార్థులు, గ్రామ ప్రజలు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అవమానానికి గురి చేశారని ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 16 మందిని అరెస్టు చేశారు. ఆ తరువాత వారిని విడిచిపెట్టామని స్వామి పేర్కొన్నారు. కాగా నిజామాబాద్ పోలీసులు అరెస్టుచేసిన వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కాగా ఈ ఘటనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ ప్రతీ బిజెపి ముఖ్యమంత్రి షూలను ధరించే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారనీ, వారిని ఆందోళన కారులు అడ్డుకోలేదనీ, కేవలం ముస్లిం అయినందువల్లనే ప్రిన్సిపాల్‌ను అడ్డుకున్నారని ఆరోపించారు.

పనిచేయని బోరుబావులపై నివేదిక ఎక్కడ?
రెండు నెలలు గడిచినా పూర్తికాని సర్వే
ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వైనం
పూడ్చకుంటే రూ.50వేల జరిమానా అన్నారు..కేసుల నమోదులు ఏవి?
అనుమతి లేని రిగ్స్‌పై రూ.లక్ష జరిమానా ప్రకటనకే పరిమితం
పిల్లలు మృత్యువాత పడినప్పడే హడావుడి!

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: అధికారుల నిర్లక్ష్యం, అవినీతి అన్ని కలిసి బోరుబావులు చిన్నారుల ప్రాణాలను తీస్తున్నాయి. పనిచేయని బోరుబావుల్లో చిన్నారుల మృత్యువాత కొనసాగుతూనే ఉంటున్నాయి. ఒక్కోక్కసారి ఒక్కోకచోట అన్నట్లుగా వ్యవహారం సాగుతుంది. నీటి కోసం బోరు బావుల తవ్వకాలు చేస్తున్నారు. అయితే అలా తవ్వకాలు చేసిన తరువాత నీరు పడకపోతే వాటిని పూడ్చి వేయాల్సి ఉంటుంది. కానీ అలా చేయడం లేదు. ప్రధానంగా నీటి తవ్వకోసం భారీ ఖర్చు పెడు తున్న నిర్వాహకులు, వాటిని పూడ్చివేయడానికి కూడా ఖర్చు తడిసి మోపెడు అవుతుండడంతో ఇబ్బందులు తప్పడంలేదు. దీంతో వాటిని పూడ్చివేయకుండా వదిలేస్తున్నారు. పనిచేయని బోరు బావుల్లో పడి మృత్యువాత పడినప్పుడు శాఖలు హడావుడిచేయడం ఆ తరువాత మరిచిపోవడం చేస్తున్నారు. బోరుబావుల్లో చిన్నారిపడి చిన్నారుల ప్రాణాలు కోల్పోతున్నారు. రెండు నెలల క్రితం చేవెళ్ల మండలం చన్వెల్లిలో చిన్నారి మీణ మృతి చెందిన సంఘటన తరువాత అధికారులు హడావుడి చేశారు. ఆ తరువాత బోరుబావుల మూసివేత సంగతే మరిచిపోయారు. దీనిపై మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదేశాలు జారీ చేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. చిన్నారి మీణ మృతి చెందిన సంఘటన తరువాత బోరు గుంతల విషయంలో ప్రభుత్వం మేల్కొంది. పనిచేయని బోర్‌వెల్స్‌ను మూసివేయాలని ఆదేశించడంతో, నిబంధనలు అతిక్రమించిన వాటి విషయంలో జరిమాన విధించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోర్‌వెల్స్‌పై సమగ్ర సర్వేచేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. పనిచేయని, పాడైన బోర్‌వెల్స్‌ను జూలై 10లోగా పూడ్చివేయాలని, లేకపోతే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు భారీగా జరిమానా విధించాలని, అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా బోర్ల వేసే రిగ్స్ యజమానులతో పాటు భూ యజమానులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇప్పటి వరకు ఎన్ని బోరుబావులను గుర్తించారు, ఎన్నింటిని మూసివేసారు, ఎంత జరిమానా విధించారన్న విషయాలపై ఒక్క నివేదిక కూడా లేకపోవడం గమనార్హం.

రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 350 రిగ్స్ మాత్రమే భూగర్భజల శాఖ అనుమతులు ఉన్నాయి. చాలా వరకు అనుమతులు లేకుండా రిగ్స్ బోర్లను వేస్తున్నారు. అంతేకాకుండా బోర్లు వేయడానికి 15రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని, అనుమతి లేకుండా బోర్లు వేస్తే రిగ్ యజమానులపై రూ.లక్ష వరకు జరిమానా విధించాలని నిర్ణయించారు. కానీ అలా చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ప్రధానంగా అనుమతులు లేని రిగ్స్‌ను సీజ్ చేయడంతో పాటు జరిమానా విధించడం ద్వారా కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖజానాకు వచ్చే అవకాశం ఉంది. కానీ అలా చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. చెడిపోయిన, పనిచేయని బోర్లను పూడ్చివేసే బాధ్యతను పూర్తిగా యజమానులకే అప్పగించి దగ్గరుంచి వాటిని పూడ్చివేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా, అలా తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. బోరుబావులను పూడ్చని వారికి భారీగా జరిమానా విధిస్తే తప్ప చిన్నారుల ప్రాణాలకు రక్షణ కనిపించడం లేదు. భూ యజమాని, బోర్ ఉన్న సర్వేనెంబర్, బోర్ వేసిన రింగ్ యజమాని, పనిచేయని బోర్ అయితే గుంతను పూడ్చారా లేదా అన్న అంశాలపై గ్రామ కార్యదర్శి, విఆర్‌ఓల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేపడితే తప్ప రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోరు బావుల లెక్కల తేలడంతో పాటు పూడ్చివేయని వాటిని పూడ్చివేసే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో చిన్నారి మృతి చెందిన సమీక్ష నిర్వహించి, జూలై 10వ తేది వరకు మంత్రి గడువు ఇచ్చారు. ఆ తరువాత మంత్రి ఈ అంశంపై సమీక్ష నిర్వహించలేదు, అధికారులు కూడా పట్టించుకోలేదు. దీంతో ఎక్కడి వ్యవస్థ అక్కడే అన్నట్లు కొనసాగుతుంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావుడి చేసినాదానికంటే ముందస్తు చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. ఏదీఏమైనా పనిచేయిన బోరుబావుల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుని మూసివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జయలలిత మృతిపై న్యాయ విచారణ
పళనిసామి ప్రభుత్వం కీలక నిర్ణయం - శశికళ, దినకరన్‌లకు చెక్ పెట్టేందుకు వ్యూహం
తమిళ రాజకీయాలలో కొత్త మలుపు - త్వరలో ఏకం కానున్న పళని, పన్నీర్ వర్గాలు



చెన్నై, ఆగస్టు 17, ప్రభాతవార్త : తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకె అధినేత్రి, దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతిపై విచారణ కమిటి ఏర్పాటు చేస్తూ పళనిస్వామి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిషన్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జయలలిత మృతిపై నెలకొన్న సందేహాలపై ఈ కమిటి విచారించి త్వరలోనే నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. జయలలిత నివాసమైన సోయిస్ గార్డెన్‌లోని వేదనిలయాన్ని ప్రభుత్వ స్మారక చిహ్నంగా మారుస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వేద నిలయం ప్రస్తుతం శశికళ ఆధీనంలోనే ఉన్నందున ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అన్నాడీఎంకె పార్టీలోని చీలక వర్గాలు ఒక్కటయ్యే ప్రయత్నాలు జోరుగా సాగుతున్న వేళ ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. దీర్ఘకాలం అనారోగ్యంతో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జయలలిత గతేడాది డిసెంబర్‌లో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆమె మరణానంతరం పార్టీలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జయ మరణం తర్వాత ఆమె అత్యంత నమ్మకస్తుడు పన్నీర్ సెల్వం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే అమ్మ మృతితో పార్టీ పగ్గాలు చేపట్టిన ఆమె నెచ్చెలి శశికళ పన్నీర్‌ను తప్పించి తాను ముఖ్యమంత్రికావాలని ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ రెండుగా చీలి పోయింది. కాగా అక్రమాస్తుల కేసులో శశికళ దోషిగా తేలడంతో ఆమె సిఎం ఆశలు గల్లంతయ్యాయి. దీంతో పళనిస్వామిని సీఎంను చేసి శశికళ జైలుకెళ్ళారు. పార్టీ నుండి వీడిపోయిన పన్నీర్ సెల్వం జయలలిత మృతిపై తనకు అనుమానా లున్నాయని ఆరోపించారు. చనిపోవడానికి కొద్దిరోజుల ముందు జయలలిత ఆసుపత్రిలో ఉండగా ఆ సమయంలో పన్నీర్ సహా ఎవరినీ చూసేందుకు అనుమతించలేదు. దీంతో తమకు అనుమానాలున్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన వర్గం డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా ఇటీవల అనేక నాటకీయ పరిణామాల మధ్య అన్నాడీఎంకెలో ఓపిఎస్(పన్నీర్ సెల్వం) వర్గం ఈపీఎస్ (పళనిస్వామి) వర్గం మధ్య మళ్ళీ విలీనం దిశగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మ మృతిపై విచారణ జరిపించాలని, శశికళను పార్టీ నుంచి బహిష్కరించాలని పన్నీర్ వర్గం ప్రధాన షరతులు విధించింది. ఈ నేపథ్యంలో పళనిసామి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ముఖ్యమంత్రి తీసుకున్న తాజా నిర్ణయంతో ఇరు వర్గాలు ఒక్కటయ్యేందుకు కీలక ముందడుగు పడిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ స్థానిక సంస్థల
ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ హవా
148 వార్డులకు 140 కైవసం
ప్రధాన ప్రతిపక్షం స్థాయికి బిజెపి

కోల్‌కతా,ఆగస్టు 17 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో పాలక తృణమూల్ కాంగ్రెస్ హవా కనబర్చింది. ఈనెల 13న పశ్చిమ బెంగాల్‌లో మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఫలితాల్లో ప్రతిపక్షాలు దరిదాపుల్లో లేకుండా పోయాయి. మొత్తం 148వార్డులకు 140 వార్డులు తృణమూల్ కాంగ్రెస్ గెలుచుకోగా బిజెపి ఆరింటిని, వామపక్షాలు, ఇండిపెండెంట్‌లు చెరో కటి గెలుచుకున్నాయి.

కాగా గుర్ఖా జన్‌ముక్తి మోర్చాకు గట్టిపట్టున్న ఉత్తరబెంగాల్‌లో ప్రాబ ల్యంకోసం తృణమూల్ సాగించిన ప్రయత్నాలు కొంత వరకు ఫలించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తుంది. మరోవైపు కాంగ్రెస్, వామపక్షాలకు ధీటుగా బిజెపి ఆరువార్డుల్లో గెలు పొంది ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇవ్వడంతో కమల నాధులు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇదే ఊపుతో బెంగాల్ పార్టీ విస్తరణకు పూనుకునేందుకు బిజె పికి స్థానిక ఫలితాలు టానిక్‌లా పనిచేస్తాయని చెబుతున్నారు.



తృణమూల్ కాంగ్రెస్‌కు బ్రహ్మరథం

ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రిగా పేరు గాంచిన మమతబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస (టిఎంసి)కి ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. ఈనెల 13న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఎన్నికలు జరిగిన దుర్గాపూర్, ధూప్‌గురి, బునియాద్‌పూర్, కూపర్స్ నోటిఫైడ్ ఏరియా, నల్హటి, పన్సుకుర, హాల్దియా మున్సిపాలిటీల్లో తుది ఫలితాలు ప్రకటించారు. హాల్దియాలో మొత్తం 29 వార్డులకూ టిఎంసి కైవసం చేసుకుంది. పన్సుకురలోని 18 వార్డుల్లో అన్ని టిఎంసికే లభించాయి. దుర్గాపూర్ మున్సి పల్ కార్పొరేషన్‌లోని మొత్తం 43 వార్డులను సాధించింది. నల్హటిలోని 16 వార్డుల్లో 14 వార్డులను టిఎంసి దక్కించుకుంది. కూపర్స్ క్యాంపు నోటిఫైడ్ ఏరియాలోని 12 వార్డులనూ ఈ పార్టీయే సొంతం చేసుకుంది. బునియాద్‌పూర్‌లోని 14 వార్డుల్లో 13 టిఎంసికి, ఒకటి బిజెపికి లభించాయి. ధూప్‌గురిలోని 16 వార్డుల్లో టిఎంసి 12 వార్డుల్లో గెలిచింది.

7 మున్సిపల్ ఎన్నికల్లోనూ ఘన విజయం

మమతబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరోసారి ప్రజాబలం లభించింది. 7 మున్సిపాలిటీల్లో తృణమూల్ ఘన విజయం సాధించింది. వీటిలో ఒక నగర పాలక సంస్థ, ఒక నోటిఫైడ్ ఏరియా ఉన్నాయి. అయితే బిజెపికి కూడా పట్టణ ప్రజలు శుభవార్త వినిపించారు. కొద్ది కాలం క్రితం వరకు బిజెపి ఛాయలు పశ్చిమ బెంగాల్‌లో కనిపించేవికాదు. ఇటీవల ఆ పార్టీ పుంజుకుంటున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. తాజా మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ సిపిఎం, కాంగ్రెస్ లను వెనక్కి నెట్టి, రెండవస్థానానికి ఎగబాకింది. ప్రధాన ప్రతిపక్షం స్థాయికి ఎదిగింది. 2019 సార్వ త్రిక ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో సాధ్యమైనంత వరకు ఎక్కువ లోక్‌సభస్థానాలను దక్కించుకోవాలని బిజెపి అధ్యక్షులు అమిత్‌షా ప్రయత్నిస్తున్నారు. క్రాంతి దక్షిణ్ శాసనసభ నియోజక వర్గానికి ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో టిఎంసి తరువాత స్థానంలో బిజెపి నిలిచింది.

వినియోగదారుల సేవలకు భారంగా మారిన జిఎస్‌టి
చార్జీల సవరణతో ఎదురవుతున్న ఇబ్బందులు

హైదరాబాద్,ఆగస్టు 17 ప్రభాతవార్త: జిఎస్‌టి అమలు తరువాత కొన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. కొన్ని వస్తువుల ధరలు తగ్గుతున్నాయి. నిత్యావసరాల్లో కొన్నింటిని మాత్రం జిఎస్‌టి పరిధి నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఇది వరకే ఎస్‌బిఐ వివిధ చార్జీలను సవరించింది. బ్యాంకు అందించే వివిధ సేవలకు ఖాతాదారులు సొంతంగా బాధ్యత వహించాల్సి వస్తుంది. జిఎస్‌టి ప్రారంభమైన నేపథ్యంలో ఎస్‌బిఐ చార్జీలను మళ్లీ సవరించాల్సి వచ్చింది. అందుకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే... ఎస్‌బిఐ వడ్డీకి సంబందించిన చార్జీలు ఇంతకు ముందు ఆర్థిక సేవలు 15 శాతం పన్ను పరిధిలో ఉండగా జిఎస్‌టి తరువాత 18 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయి. దీంతో బ్యాంకులు అందించే సేవలు మరింత ప్రియమయ్యాయి. ఎస్‌బిఐ పత్రికా ప్రకటన ప్రకారం ఎస్‌బిఐ వడ్డీ యాప్ ఉపయోగించే ఎటిఎం ద్వారా డబ్బు విత్‌డ్రా ఇకపై 25 రూపాయలతో పాటు జిఎస్‌టి 18శాతం చెల్లించాల్సి ఉంటుంది. అదే ఎస్‌బిఐ బడ్డీ నుంచి పొదుపు ఖాతా డబ్బు బదిలీ చేస్తే 3శాతం చార్జీలతోపాటు జిఎస్‌టిఅదనంగా ఉంటుంది. ఇక మెట్రోనగరాల్లో పొదుపు ఖాతాదారులు 8 ఉచిత ఎటిఎం లావాదేవీలను వాడుకోవచ్చు. ఎస్‌బిఐ ఎటిఎంలలో 5 సార్లు, మిగతా ఎటిఎంలలో 3 సారు ఎటిఎం విత్ డ్రాయల్స్ ఉచితం. అదే నాన్ మెట్రోలలో అయితే 10 ఉచిత ఎటిఎం లావాదేవీలు వాడుకునే వీలుంది. అయిదు ఎస్‌బిలు, అయిదు ఇతర బ్యాంకు ఎటిఎంలలో ఇలాంటి అవకాశం ఏర్పాటు చేశారు. పరిమితి దాటితే 20 రూపాయల చార్జీతో పాటు సేవా పన్ను చెల్లించాల్సిందే. పొదుపు ఖాతా విషయంలో,,, బేసిక్ సేవింగ్స్ డిపాజిట్ అకౌంట్ అనగా సాధారణ పొదుపుఖాతా విషయంలో 4 విత్ డ్రాయల్స్ చేసేందుకు అవకాశము న్నట్లు ఎస్‌బిఐ తెలిపింది. ఎందుకంటే ఇది పేదప్రజలకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలందించేందుకు ఉద్దేశించింది. ఈ తరహాఖాతాలకు ఎటువంటి వార్షిక నిర్వహణ చార్జీలు ఉండవు. అంతేకాకుండా ఈ ఖాతాలు కలిగిన వారం దరికి ఎటిఎంకమ్ డెబిట్‌కార్డు ఉచితంగా అందజేస్తారు. ఇవే కాకుండా 2017 జూన్1 నుంచి ఎస్‌బిఐ చాలా మార్పులను చేసింది. ఆల్‌లైన్ లావాదేవీల వివరాలిలా...లక్ష లోపు ఐఎంపిఎస్ ద్వారా నగదు బదిలీచేస్తే 5 రూపాయలు చార్జీ, జిఎస్‌టి పడుతుంది. లక్ష మొదలుకొని 2 లక్షల లోపు నగదు బదిలీ చేస్తే 15 రూపాయలు, జిఎస్‌టి అదనంగా చెల్లించాలి. 2 లక్షల రూపాయల పైన 5లక్షల లోపు చేసే ఐఎంపిఎస్ బదిలీలకు 25 రూపాయలు, జిఎస్‌టి అదనం. ఇక చినిగిపోయిన నోట్ల విషయం చూస్తే...చినిగిపోయిన నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవచ్చు. ఇది ఇంతకు ముందు ఉచితం. ఎస్‌బిఐ విషయంలో కొన్ని పరిమితులు విధించింది. 20 కంటే ఎక్కువ పాత, చినిగిపోయిన నోట్లను మార్చుకోవాలనుకుంటే వాటి విలువ 5 వేల రూపాయలు దాటితే ఒక్కో నోటు మార్చేందుకు 2 రూపాయలు సేవా పన్ను విధించనున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. చెక్కు పుస్తకాలు...జూన్ 1 నుంచి బేసిక్ సేవింగ్స్ బ్యాంకు ఖాతా కలిగిన వారి చెక్కు పుస్తకం సైతం చార్జీలు చెల్లించక తప్పదు. 10 లీఫ్ల కలిగిన చెక్కు పుస్తకానికి 30 రూపాయలతో పాటు 18 శాతం జిఎస్‌టి అదే 25 లీఫ్‌లకు అయితే 75 రూపాయలు, 18 శాతం జిఎస్‌టి, 50 లీఫులు కలిగిన చెక్కు పుస్తకానికి 150 రూపాయలతో పాటు జిఎస్‌టి అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఎస్‌బీఐ వెల్లడించింది. ఏటిఎం కార్డుమీద చార్జీలు...కేవలం ఆర్థిక స్వావలంబనకోసం జారీచేస్తున్న రూపే కార్డులను మాత్రమే ఉచితంగా అందిస్తారు. జూన్ 1 నుంచి మిగిలిన అన్ని నూతన డెబిట్ కార్డుల జారీకి ఎస్‌బిఐ చార్జీలు వసూలు చేస్తుంది. రుసుము ఖాతాను బట్టి మారుతూ ఉంటుంది. ఎస్‌బిఐ బ్రాంచీని సంప్రదించి డెబిట్ కార్డు రుసుములను గురించి తెలుకోవచ్చు.

వడ్డీ రేట్ల తగ్గింపు


బ్యాంకులకు లాభాలు తగ్గుతుండటం, నిరర్థక ఆస్తులకు కేటాయింపులు పెంచుతున్న నేపథ్యంలో బ్యాంకులు ఏదోవిధంగా నిధుల లభ్యతను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఆర్‌బి ఎన్నిసార్లు వడీ రేట్లను



సవరించినా ఎఫ్‌డిలకు వడ్డీ రేట్లను మాత్రం పెంచకుండా మిగులు నిధులు ఎక్కువ చేసుకుంటున్నాయి. నడుస్తున్న ఆగస్టు నెల నుంచి సుమారు ప్రధాన బ్యాంకులన్నీ పొదుపుఖాతాలపై దృష్టి సారిం చాయి. కొన్నికోట్ల ఖాతాదారుల పొదుపు ఖాతా డిపాజిట్లపై వడ్డీరేట్లను మార్చడంద్వారారోజువారి, నెలవారీ నిధుల లభ్యత పెరిగేవిధంగా చేస్తున్నాయి. దీంతో పొదుపు ఖాతాదారులు స్వల్పంగా నష్టపోనున్నారు. ఇప్పుడు వడ్డీరేట్లను మారిపోయాయి. నిరర్థక ఆస్తులకు కేటాయింపులుచేస్తున్న నేపథ్యంలో వస్తున్ననిధుల కొరతను నిర్వహించేందుకు, తగ్గుతున్నలాభాలను పెంచేందుకు ఎస్‌బిఐ ముందడుగువేసింది. మొండి బకాయిలను రాబట్టేందుకు బదులు సామాన్య పొదుపు ఖాతాదార్లపై పడింది. పెద్దబ్యాంకుఅయిన ఎస్‌బిఐ పొదుపు ఖాతాలపై వడ్డీరేట్లు తగ్గిస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. బ్యాంక్ ఆఫ్‌బరోడా, యాక్సిస్ బ్యాంక్, ఇండయన్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఎస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సివంటి బ్యాంకులు వడ్డీ రేట్లను మార్చాయి.

జీవన్‌దాన్‌తో పేదలకు ప్రాణదానం
అరుదైన గుండె శస్త్ర చికిత్సలకు వేదికవుతున్న రాజధాని - ఉచితంగానే రూ. 20 లక్షల వ్యయమయ్యే ఆపరేషన్లు

హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీవన్‌దాన్ నిరు పేదల పాలిట సంజీవనిగా నిలుస్తోంది. రూ.లక్షలు ఖర్చయ్యే అత్యంత ఖరీదైన శస్త్ర చికిత్సలను ఉచితంగానే పొందే అవకాశం కలుగుతోంది. జీవన్‌దాన్‌లో భాగంగా ప్రాణాపాయంలో ఉన్న రోగులకు అవసరమైన అవయవ మార్పిడి చేసి వైద్యులు తిరిగి ప్రాణం పోస్తున్నారు. ఒక వ్యక్తి మరణించి నప్పటికీ పదిమందిలో జీవించి ఉండే అవకాశం కేవలం అవయవ దానం ద్వారా మాత్రమే లభిస్తుంది. అయితే, దీనిపై అవగాహన లేకపోవడంతో పాటు సెంటిమెంట్‌గా భావిస్తుం డటం వల్ల అవయవాలు అవసరమైన వారికి లభించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు అవయవ దానం చేసి ప్రాణాలను కాపాడాలన్న లక్ష్యంతో 2012లో అప్పటి ప్రభుత్వం జీవన్‌దాన్‌ను ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతి సంవత్సరం ఇక్కడ కూడా జీవన్‌దాన్‌ను వైద్య, ఆరోగ్య శాఖ అమలు చేస్తోంది. ఎవరికైనా ప్రమాదం జరిగి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు లేదా జీవించి ఉండి అతనికి అవయవాలు పనికి రాని



బాలికకు జీవన్‌దాన్ ద్వారా చేసిన ఆపరేషన్‌ను వివరిస్తున్న వైద్యులు

సందర్భంలో ఇతరులకు అమర్చేందుకు ఆ వ్యక్తి శరీరంలోని భద్రపరుస్తారు. కాగా, జీవన్‌దాన్‌లో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అరుదైన శస్త్ర చికిత్సలకు వేదిక అవుతోంది. జీవన్‌దాన్ పథకాన్ని వినియోగించుకుని గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రి వైద్యులు 12 ఏళ్ల త్రిష అనే బాలికకు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహించి ప్రాణదానం చేశారు. ప్రతీ లక్ష మందిలో ఒకరిద్దరు పిల్లలకు మాత్రమే వచ్చే డిస్ప్నీయా అనే ప్రాణాతక వ్యాధితో బాధపడుతూ శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, దినచర్య కూడా చేసుకోలేక పోయిన బాలిక గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వైద్యులు గుర్తించారు. కేవలం 10 నుంచి 15 శాతం మాత్రమే గుండె ద్వారా శరీరానికి రక్తం పంపింగ్ అవుతుండటంతో బాలిక తల్లి దండ్రులు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. జీవన్‌దాన్ కార్యక్రమం కింద గుండె మార్పిడి శస్త్ర చికిత్స సాధ్యమైంది. ఇందులో భాగంగా అవయవ దానం చేసిన మరో 14 ఏళ్ల బాలిక త్రిష గుండె పరిమాణం, శరీర బరువు సరిగ్గా సరిపోవడంతో కాంటినెంటల్ ఆసుపత్రికి చెందిన 15 మందితో కూడిన గుండె మార్పిడి వైద్య బృందం ఈ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించింది.


ఈ శస్త్ర చికిత్స విజయవంతమైన సందర్భంగా ఆసుపత్రి పీడియాట్రిక్ సర్జన్ డా.సునీల్ స్వయిన్ మాట్లాడుతూ గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో త్రిష శరీరానికి రక్తం సరఫరా కాలేదనీ, దీంతో గుండెలో క్లాట్ ఏర్పడిందని చెప్పారు. సరైన సమయానికి దాత దొరకడం వల్ల క్లాట్‌ను తొలగించగలిగామనీ, భవిష్యత్తులో ఎలాంటి న్యూరాలజిక్ సమస్యలు ఉండవని చెప్పారు. గుండె మార్పిడి వైద్యబృందం సభ్యులు డా.ప్రశాంత్ పాటిల్, డా.అంజు దయాల్, డా.రమేష్‌బాబు, డా.అనీల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీలో జీవన్‌దాన్‌ను చేర్చడంవల్ల దాదాపు రూ. 15 నుంచి 20 లక్షల దాకా ఖర్చయ్యే శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా చేయగలుగుతున్నట్లు చెప్పారు.

తిరుమలలో భక్తుల రద్దీ

శ్రీవారి దర్శనానికి 10గంటలు

తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గురువారం సాయంత్రం 6గంటలకు 32కంపార్టుమెంట్లునిండిపోయి 10గంటలు కేటాయించారు. సాయంత్రం 6గంటల వరకు సుమారు 51,024వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తులు సమర్పించిన హుండీ లెక్కింపుల్లో గురువారం స్వామివారి ఆదాయం 3.42కోట్లు రూపాయలు చేకూరింది.

గోగర్భం డ్యామ్‌లో అనాధ మృతదేహం



తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్త: తిరుమలలో కురుస్తున్న వర్షాలకు అటవీప్రాంతంలోని గోగర్భం డ్యామ్‌కు నీరుచేరింది. ఈ నీటిలో మృతదేహం వుండటాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. వర్షాలకు అటుగా వెళ్లివుండటంతో ప్రమాదవశాత్తు కాలుజారి గోగర్భండ్యామ్‌లో నీటిలోపడి మృతి చెందినట్లు తెలుస్తోంది.

తిరుపతిలో ప్రకాశం జిల్లా యువ జంట

రక్షణ కోసం ఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట



తిరుపతి,ఆగస్టు 17 ప్రభాతవార్త: దాదాపు ఎనిమిదేళ్ళుగా యువతీయువకుల జంట ప్రేమించుకుని పెళ్ళి వరకు వచ్చారు. చివరకు ఇద్దరి కులాలు,మతాలు వేర్వేరుకావడంతో రెండుకుటుంబాలు అంగీకరిం చలేదు. ప్రేమజంట పెద్దలను కాదని,ప్రేమ,మనస్సు గొప్పదని భావించి పెళ్ళిచేసుకున్నారు. తమకు రక్షణకావాలంటూ తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతిని కలిశారు. గురువారం మధ్యాహ్నాం తిరు పతిలో ఎస్పీని కలిసిన అనంతరం ప్రేమజంట మీడియాతో మాట్లాడారు. ప్రకాశంజిల్లా సింగరాయ కొండకు చెందిన జి,క్రిస్తుదాస (23),ఎస్‌కె సుష్మభాను(22) తమవి ఇద్దరూ వేర్వేరు కులాలు,వేర్వేరు మతాలని, ఇద్దరూ ఇష్టపడ్డామని తెలిపారు. పెళ్ళికి ఇళ్ళలో అంగీకరించకపోవడంతో బుధవారం తిరుపతికి చేరుకున్నామన్నారు. ఓ ఆలయంలో పెళ్ళిచేసుకున్నామన్నారు. అనంతరం తమవారినుంచి రక్షణకల్పించాలంటూ ఈ ప్రేమజంట తిరుపతిలో పోలీసులను కలిసింది. తిరుపతి అర్బన్ ఎస్పీ మహంతి ప్రేమజంట వివరాలు తీసుకుని తదుపరి ప్రకాశంజిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఇద్దరూ మేజర్లు కావడంతో వారికి తగిన కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

బంకులో రేటు..!

రోజువారి పెట్రోల్,డీజిల్ ధరలతో అయోమయం
ఉదయం 6గంటలకు మారుతున్న ధరలు
కానరాని రోజువారీ ధరల పట్టికలు
వినియోగదారుల జేబుకు చిల్లు..మొక్కుబడిగా తనిఖీలు



హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: బంకుకో రేటు..పట్టికలపై రోజువారీ ధరలు ఏర్పాటు చేయరు. కొన్ని చోట్ల ఉన్నా వినియోగదారులకు కనిపించవు. డిస్‌ప్లేలు పనిచేయవు.ఇదీ గ్రేటర్‌లోని పెట్రోల్ బంకుల్లో నెలకొన్న పరిస్థితి. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న దోపిడీతో వినియోగదారుల జేబుకు పెద్దఎత్తునే చిల్లు పడుతోంది. అధికారులు అడపాదడపా తనిఖీలు నిర్వహిస్తున్నా నామ మాత్రంగానే ఉంటున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలను ఏరోజుకారోజు డిస్‌ప్లే చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన చాలా వరకు పెట్రోల్ బంకు నిర్వాహకులు పట్టించుకోవడంలేదని వాహనదారులు పేర్కొంటున్నారు. నగరంలో రోజువారీ ధరలను బోర్డులపై డిస్‌ప్లే చేయల్సిన బంక్ నిర్వాహకులు అవేమీ పట్టించుకోవడంలేదు. ధర పెరిగినప్పుడు పెరిగిందే తీసుకుంటున్న బంకుల నిర్వాహకులు..తగ్గినప్పుడు మాత్రం అమలు చేయడం లేదు. పెట్రోల్, డీజిల్ ధరలు ఏరోజుకారోజు తెలుసుకోవాలని సంబంధిత బంక్ డీలర్ కోడ్, అయిల్ కంపెనీ నెంబర్ ఉండాలి. అలా ఉంటే వినియోగదారుడు సెల్‌లో ఎస్ఎంఎస్ పంపిస్తే ఆరోజు ధర వస్తుంది. అలా లేకపోవడంతో బంక్‌లో ఎంత ధర చెబితే అంతే రేటుకు కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనికి తోడు కొలతల్లో మోసం, కంప్యూటర్ చిప్స్‌తో మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి.

నగరంలో సుమారు 435 పెట్రోల్ బంకులు ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం ప్రతి రోజు ఉదయం 6గంటలకు ధరల పట్టికను రూపొందించాల్సి ఉంటుంది. ఇంతకు ముందు పెట్రోల్ బంక్‌ల యజమానులు ఎప్పుడో ఒకసారి వచ్చి లెక్కలు చూసుకునేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఉదయమే బంకుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కచ్చితంగా ఉదయం 6గంటలకు ధరల పట్టిక మార్చాల్సిందే. లేదంటే ధరల్లో హెచ్చుతగ్గుల సమస్య తలెత్తుతుంది. ఉదయం మార్చాల్సిన ధరల వివరాలు ఆయా అయిల్ కంపెనీలు తమ డీలర్లకు 6గంటల ముందుగా అంటే అర్ధరాత్రి 12.30గంటలకు స్మార్ట్‌ఫోన్‌కు సమాచారం అందుతుంది. ఉదయం 6గంటలకు ఆరోజు అమల్లోకి వచ్చిన ధరలతో విక్రయాలు కొనసాగించాలి.అయితే కొన్ని పెట్రోల్ బంకుల నిర్వాహకులు ధర ఎక్కువగా ఉన్న రోజుల్లో నిర్ధారించిన సమయానికి మార్చకుండా అదనంగా మరో ఒకటి రెండు గంటల పాటు పాత ధరతోనే విక్రయాలు కొనసాగిస్తున్నారని పలువురు వినియోగదారులు పేర్కొంటున్నారు.ఇప్పటికే పెట్రోల్ బంకుల్లో గోల్‌మాల్ వ్యవహారం జరుగుతుంది.రోజువారీ ధరలతో సిబ్బంది మరింత చేతివాటం ప్రదర్శించి వాహనదారుల జేబులకు చిల్లు పెడుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల వివరాలు ఆయా పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. బంకుల్లో 24 గంటల పాటు వినియోగదారులకు అందుబాటులో 52 ఇంచుల భారీ టివి స్క్రీన్‌లపై ధరల వివరాల ఇవ్వాల్సి ఉంటుంది. ఆయా అయిల్ కంపెనీలు యాప్‌ల ద్వారా కూడా ధరలను వినియోగదారుకలు తెలియజేయాల్సి వుంటుంది. దీంతో పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో పారదర్శకత ఉంటుందని భావిస్తున్నారు.అయితే నగరంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో టివి స్క్రీన్లు, ధరల బోర్డులు కనిపించడంలేదు. దీంతో పెట్రోల్,డీజిల్ ధరలు బంక్ నిర్వాహకులు ప్రతి రోజు మార్చుతున్నా,,వాటి పారదర్శకతపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వినియోగదారుల్లో గందరగోళం..

చాలా మంది రోజూ తమ వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకుంటున్నారు. అయితే ధరల మార్పు వారిని గందరగోళానికి గురిచేస్తోంది. రాత్రి వాహనంలో పెట్రోల్ పోయించుకున్న వాహనదారులు ఉదయం బంక్‌కు వెళ్లెసరికి వేరే ధర ఉండటంతో అవాక్కవుతున్నారు. బంక్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్నారు. రోజులవారిగా ధరల మార్పు ఉన్న తేడాలను పలువురు వినియోగదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి ధర, ఈ రోజు ధరల గందరగోళంపై వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పడిపోయినప్పుడు ఒక్కసారిగా భారీగా ధరలు పడిపోతుండడం సర్వసాధారణం. గతంలో పెట్రోల్ ధరలను పక్షం రోజులకోమారు సమీక్షించే వారు. ఇప్పుడు రోజువారీ సమీక్షలు నిర్వహించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరగడం, తగ్గడం జరుగుతున్నప్పుడు రోజువారీగా ధరలను సమీక్షించడం సమంజసమేనని పలువురు పేర్కొన్నారు. ఏరోజుకారోజు ధరలు నిర్ణయించడం వల్ల వినియోగదారుడికి మేలు జరుగుతుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు గతంలో కొన్ని రోజుల తర్వాతనే తగ్గించేవారని, ఇప్పుడు వెంటనే తగ్గే అవకాశం ఏర్పడుతుందని మరికొందరు పేర్కొంటున్నారు.

పంతంగిలో వివాహా వేడుకకు అరుణాచలప్రదేశ్ సిఎం

చౌటుప్పల్, ఆగస్టు 17 ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో గురువారం బీజేపీ అరుణాచల్‌ప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరి కడకంచి రమేష్ వివాహ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హాజరైంది. ఎక్కడ చూసిన అతిరథ మహారధులతో కళ్యాణ కాంతులినిండి. పంతంగి గ్రామానికి చెందిన కడకంచి రమేష్ చౌటుప్పల్ ప్రాంతంలో సాధారణ పౌరుడు. ఎవరు ఊహించని రీతిలో అరుణాచల్‌ప్రదేశ్‌లో మహోన్నత నేతగా బీజేపీలో ఎదిగాడు. అతని వివాహం చౌటుప్పల్‌లోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో జరిగింది.

ఈ వివాహ మహోత్సవానికి అరుణచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పేమతండు, ఉప ముఖ్యమంత్రి చౌనమీనా, రాష్ట్ర హోంమంత్రి కుమార్‌రాయ్‌లు హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కిరణ్ రీజుజు, కేంద్ర రైల్వే శాఖ సహాయక మంత్రి రాజన్‌గోహయ్, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గేగేంగ్ అపాంగ్, బీజేపీ ఉత్తర భారత ఇన్‌చార్జ్ అజయ్ జంవాల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సాఫీర్‌గోవాలతోపాటు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, అత్యున్నతస్థాయి అధికారులు, 25 మంది శాసన సభ్యులు, బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. వారితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు తదితరులు హాజరై రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా బిజెపి నేత రమేష్ వివాహామహోత్సవం



రమేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు

పైసా వసూల్ ఆడియో విడుదల

- కోలాహలంగా జరిగిన వేడుక
-అభిమానం ఆనకట్ట తెంచిన జనం
-సభలో నందమూరి బాలకృష్ణ

కల్చరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త: నందమూరి బాలకృష్ణ 101వ చిత్రం పైసా వసూల్ ఆడియో ఆవిష్కరణ సభ గురువారం ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ఆవరణలో కోలాహలంగా జరి గింది. వేలాది మందిగా అభిమానులు, ప్రేక్షకలు తరలివచ్చారు. సభ ప్రారంభం కాగానే ఒక్కసారిగా కుండపోతగా వర్షం కురిసింది. కొద్దిసేపు ఆడియో ప్రారంభ వేడుకకు ఆవాంతరం ఏర్పడింది. తడిసి ముద్దవుతూ జనం అలాగే ఉన్నారు. తిరిగి సభ కార్యక్రమం ప్రారంభం కాగానే ప్రేక్షకలు చప్పట్లు కొట్టి హర్షద్వానాలు చేశారు. వారి హర్షాతికేతనాల మధ్య నందమూరి బాలకృష్ణతోపాటు దర్శకుడు పూరిజగన్నాధ్, నిర్మాత ఆనంద్‌ప్రసాద్, మ్యూజిక్ డైరెక్టర్ అనూప్‌రూబెన్స్, హీరోయిన్ శ్రియ,చార్మి, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, అంబికాకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు రవి చంద్రా,దర్శకులు బోయపాటిశ్రీను, క్రిస్, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్,నటుడు అలీ తదితరులు పైసావసూల్ చిత్ర యూని ట్‌కు చెందిన వారు అందరూ కలిసి పాటల సీడిని ఆవి ష్కరించారు. అనంతరం జరిగినసభలో బాలకృష్ణ మాట్లాడుతూ ఉద్వేగానికి లోన య్యారు.ఇది నా 101 సినిమాకాదుమళ్లి ప్రారంభిస్తున్న 1వ సినిమా అన్నారు. నాన్న నందమూరి తారక రామారావు నాకు ఆదర్శ మంటూ ఆయన గురించి కొద్దిసేపు వివరించారు. సినిమా అనేది పార్టీలకు అభిమానులకు అతీతమైనదని అన్నారు. సప్తస్వరాల సమ్మేళన సాహిత్య మధుర గేయాలు వినడానికి బాషా బేదం, ఆడ, మగ, అభిమానం, దురాభిమానం అన్నవి ఉండవని చెప్పారు. నాధ స్వరానికి నేటికి నాగుపాములు ఆటలాడుతాయని పాటలు హిట్ట యితే సినిమా సగం విజయం సాదించినట్లేనని అన్నారు. ప్రతి సిని మాకి మొదటి తంతు ఆడియో లాంచింగ్ అని చెప్పారు. అభిమానం అనే ఆనకట్టనుతెంచుకొని జనం ఆడియో లాంచింగ్‌కి హాజరుకావడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఖమ్మం తనని ముగ్ధుడ్ని చేసిందని చెప్పారు.నా విషయంలోనూ,నాన్న విషయంలోనూ క్యారెక్టర్‌కే ప్రాధాన్యతఇచ్చానని అన్నారు. అభిమానులను, ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకొని సినిమా చేస్తున్నానని అన్నారు. తాను శాతకర్ణి సినిమా చేయడం నాన్న ఎన్టీఆర్ స్ఫూర్తి అని చెప్పారు. పూరి జగన్నాధ్ సమర్ధుడైన డైరెక్టర్ అన్నారు. ఒకే రకం పక్షులం ఒకే గూటికి చేరా మన్నారు. బాలకృష్ణ ప్రసంగం కొనసాగుతున్నంత సేపు వేదిక మీద ఉన్నవారు, కింద ఉన్న వారు ఆసక్తికరంగా విన్నారు. పదే పదే ఎన్టీఆర్‌ను గుర్తు చేయడం జరిగింది. అప్పుడు నాన్న, ఇప్పుడు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందుపురం ప్రజలకు చేయాల్సింది చాలా ఉందని, చివరి రక్తపుబొట్టు వరకూ ఆ నియోజకవర్గ ప్రజల అభి వృద్ధికి కృషి చేస్తానని ఉద్వేగభరితంగా బాలకృష్ణ చెప్పారు. సభలో నిర్మాత, డైరెక్టర్‌తో పాటు అతిధులు కూడా ప్రసంగించారు.

ప్రైవేట్ ఆస్పత్రుల మాయాజాలం

హైదరాబాద్, ఆగస్టు17 ప్రభాతవార్త: ధనార్జనే ధ్యేయంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల రక్తాన్ని పిండుతున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులను ప్లేట్‌లెట్స్ పేరు చెప్పి రక్తాన్ని తాగుతున్నారు. సాధారణ జ్వరాలను డెంగ్యూ విషజ్వరాలుగా మార్చి అందినకాడల్లా బొక్కుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగికి డెంగ్యూ జ్వరంగా చెప్పే ఆస్పత్రి యాజమాన్యాలు...జిల్లా వైద్య ఆరోగ్య శాఖలకు వ్యాధుల వారిగా సమాచారం ఇచ్చేటప్పుడు మాత్రం సాధారణ జ్వరాల లెక్కలోకి వెళ్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే అమాయక రోగులను భయభ్రాంతులను చేసి ప్లేట్‌లెట్స్ కౌంట్‌ను బూచిగా చూపి మెరుగైన వైద్యం పేరుతో డబ్బులు దండుకుంటున్నారు. రోగి శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గితే దానిని డెంగ్యూజ్వరంగా చూపుతున్నారు. దీనిపై అవగాహనలేని రోగులు ఆస్ప త్రుల చేతుల్లో మోసపోతున్నారు. దోమల వృద్ధి, వర్షాల కారణంగా వాతావరణంలో మార్పులతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లునొప్పులు, వాంతులు, విరేచనాలు లాంటి ఇతర లక్షణాలతో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు రోగులను సొమ్ముచేసుకుంటున్నాయి. సాధారణ జ్వరంతో వచ్చే వారిని డెంగ్యూ జ్వరం సోకిందని మాయమాటలు చెప్పి రోగుల నుండి అందిన కాడల్లా డబ్బులు గుంజుతున్నారు. రికార్డుల్లో మాత్రం డెంగీ కేసులుగా నమోదు చేయటం లేదని తెలుస్తోంది. కేవలం వైద్యం కోసమే ఇలా డెంగీ జ్వరాలుగా చెప్పి డబ్బులు దండుకుంటున్నారు. మరికొందరైతే ఏకంగా తమ క్లినిక్‌లో డెంగీ జ్వరానికి ప్రత్యేకంగా చికిత్స అంధించబడునని ప్రకటనలతో ఆస్పత్రులు దర్శనమిస్తున్నాయి. డెంగ్యూ జ్వరాన్ని' ఎలీసా' లేదా' ఐజీఎం' పరీక్షచేసి పాజిటివ్ వస్తే డెంగ్యూ ఉందని, నెగెటివ్‌గా రిపోర్టు వస్తే డెంగీ జ్వరం కాదని నిర్ధారణ చేయవలసి ఉంటోంది. అలా కాకుండా జ్వరంతో ఆస్పత్రికి వచ్చే వారి యొక్క రక్త నమూనాలను తీసుకొని రక్తంలో ప్లేట్‌లేట్ల సంఖ్య తక్కువగా ఉంటే దానిని డెంగ్యూగా నిర్ధారణ చేసి వైద్యం అందిస్తోన్నారు. ప్లేట్‌లేట్ల సంఖ్య ప్రతి మనిషి రక్తంలో 1.5-4 లక్షల మధ్య ఉంటోంది. ఒక లక్ష లోపు ప్లేట్‌లేట్ల సంఖ్య ఉన్నట్లైతే

డెంగీ జ్వరంపై ప్రజల్లో లేని అవగాహన
నగర శివారుల్లో నమోదవుతున్న కేసులు
అయినా పట్టించుకోని అధికారులు

దానిని డెంగ్యూగా పరిగణించి చికిత్సను అందిస్తున్నారు. ఒక్కోసారి సాధారణ జ్వరం వచ్చినప్పుడు కూడా ప్లేట్‌లేట్ల సంఖ్య 50 వేలకు పడిపోతోంది. అంత మాత్రాన కేవలం ప్లేట్‌లేట్ల సంఖ్యనే పరిగణలోకి తీసుకొని డెంగ్యూ జ్వరంగా నిర్ధారణకు రాకూడదని వైద్యనిపుణులు చెప్తున్నారు. ప్లేట్‌లేట్ల సంఖ్య పేరుతో రోగులను అడ్మిట్ చేసుకొని వేలకు వేలు ఫీజులు రోగుల నుండి లాగుతున్నారు. ఇకా కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులయితే బెడ్డుచార్జీలు, మందులు, వైద్యపరీక్షల పేరుతో 50,000 నుంచి 1.5 లక్షల్లో ఫీజులను గుంజుతున్నారు. జిల్లా అధికారిక లెక్కలో మాత్రం సాధారణ జ్వరాలుగానే నమోదవుతున్నాయి.

ఆస్పత్రుల రికార్డుల్లో లెక్కలు చూపని అధికారులు...

నగర వ్యాప్తంగా డెంగ్యూ జ్వరంజడలు విప్పుతోంది. ఇది చాపకింద నీరులావ్యాపించి తనపని తానుమెల్లగా చేసుకొని ప్రజలను పీడి స్తోంది. దీంతో డెంగ్యూ జ్వరంతో బాధితులు ఆస్పత్రి పాలవుతున్నారు. డెంగ్యూ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతు న్నప్పటికినీ అధికారులు మాత్రం ఏం పట్టనట్టుగా వ్యవహరి స్తున్నారు. కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో డెంగ్యూ ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. ఇటీవల ఫీవర్ ఆస్పత్రిలో ఐదు డెంగ్యూ కేసులు నమోదై య్యాయి. అలాగే ఉస్మానియా,గాంధీ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెంగ్యూ కేసులు అనధికారికంగా నమోదవుతున్నాయి. వీటికి సంబందించిన కేసుల వివరాలు మాత్రం ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడం లేదు. ఆస్పత్రికి వచ్చే వ్యాధి తాలూకు వివరాలు కచ్చింతంగా జిల్లా వైద్య అధికారులకు సమాచారం సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలు అందించాలి. కానీ అలా ఎక్కడా జరగడం లేదు. ఏదో మెక్కుబడిగా వివరాలను అందిస్తున్నారని తెలుస్తోంది. కొన్ని రోజులుగా కురుస్తన్న వర్షాల కారణంగా ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రైవేట్ క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు డెంగీ జ్వరానికి ప్రత్యేకంగా వైద్యం అందిస్తామని ఇప్పటికే బోర్డులు వెలిశాయి. డెంగీ చికిత్సకు ప్రత్యేక ప్యాకేజీలను కూడా ఏర్పాటు చేశాయి. ప్రతి నిత్యం డెంగీ కేసులు నమోదవుతున్నా జిల్లా అధికారులు మాత్రం అలాంటిదేమి లేదంటున్నారు. వాస్తవ పరిస్థితికి అధికారులు చెప్పేదానికి పొంతన ఉండటం లేదు. జీహెచ్ఎంసీ పరిధిలో ఈ ఏడాది 38 డెంగీ కేసులు నమోదైనట్లు అధికారులు చెప్తున్నారు. కానీ అనధికారికంగా ఈ సంఖ్య భారీగానే ఉంటోంది.జీహెచ్ఎంసీ అధికారులకు, జిల్లా వైద్య అధికారులు చెప్పే లెక్కలకు పొంతన లేకుండా పోతుంది. డెంగీ జ్వరంపై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని విమర్శలు వస్తున్నాయి.సాధారణంగా డెంగీ లక్షణాలు కనిపించడం ప్రారంభం అయినాక దాని తీవ్రత ఏడు రోజుల వరకు ఉంటుంది. అయితే ఆ సమయంలో స్పందించి తగిన చికిత్సను వైద్యు నితో ఇప్పించాలి. ఎక్కువగా జ్వరంతో బాధపడుతూ ఉండి, హాస్పిటల్‌కు వెళ్లకపోతే ప్లెట్‌లెట్లు గణనీయంగా తగ్గిపోయి ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉంటుంది. జ్వరం అనిపించగానే వెంటనే చికిత్స తీసుకోవడం మంచిది. దీని పట్ల నిర్లక్ష్యం అస్సలు వహించకూడదు. తీవ్రమైన తలనొప్పి, కంటి వెనుకభాగాల్లో నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దురదలు, ముక్కు లేదా చిగుళ్లనుంచి రక్తంకారడం. తీవ్రమైన జ్వరం, వాంతులు, కడుపులో నొప్పి, వికారంగా ఉండడం వంటి లక్షణాలు డెంగీలో కనిపి స్తాయి. వీటిలో ఏ లక్షణం కని పించినా వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడంమంచిది. శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులను ధరించాలి. దీని వల్ల దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు డెంగీ పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలి. కిటికీలు, వెంటిలేటర్లు తదితరాలకు మస్కిటో నెట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పూర్తిగా కోలుకునేంత వరకు వైద్యుని పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. వీలైనంత వరకు ద్రవ ఆహారం ఎక్కువగా తీసుకోవాలి.

ఎత్తు కాదు భక్తి ముఖ్యం! మట్టి విగ్రహాలే మేలు

హైదరాబాద్,ఆగస్టు 17 ప్రభాతవార్త; కాకతీయ రాజులు సుమారు 300-400 సంవత్సరాల క్రితమే చెరువులు తవ్వించారు. కానీ మనం వాటిని ఆక్రమించి,నాశనం చేసి నీటిని నిల్వ చేసే అవకాశం లేకుండా చేస్తున్నాం. ప్రకృతి ధనం నీరు, అలాంటి నీరుని మనం వివిధ అవసరాల నిమిత్తం ఉపయోగించుకుంటున్నాం కానీ నిల్వచేయలేకపో తున్నాం. ప్రకృతి మనకి అన్ని వనరులను సమకూర్చు తున్నా, దానికి తిరిగి మనం ఏమీ ఇస్తున్నాం? అని ప్రతి ఒక్కరు ఆలోచించాలని పలువురు పర్యావరణ నిపుణులు చెపుతున్నారు. పూర్వం వినాయకులను మట్టితోనే తయారు చేసేవారు కానీ కాలక్రమేణా టెక్నాలజీ పెరుగుతుండటంతో రసాయన ముడి పదార్థాలతో(పివోపి) తయారుచేస్తు న్నారు. రాజస్థాన్ నుంచి సుమారు 1.50 నుంచి 6 లక్షల వరకు కార్మికులు నగరాల్లో విగ్రహ నిర్మాణాలు చేస్తున్నారు. పివో పితో పర్యవరణం కాలుష్యం అవుతుందని అనేక స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలను చేపడుతుంది.

మట్టి విగ్రహమే ఆదర్శం...

మట్టి మన సంస్కృతి, ఆధ్యాత్మికం. మట్టితోనే విగ్రహాలు తయారుచేయటం వలన పర్యావరణానికి ముప్పు తగ్గుతుంది. ఈ విగ్రహాలును నిమజ్జనం చేసిన వెంటనే నీటిలో కరిగిపోతాయి.తద్వార ఆమట్టి కాలువలు ద్వార పంట పొలాలుకు చేరితే, నేల సార వంతంగా మారి, పంటలు అద్భుతంగా పండుతాయి. చేతి వృత్తి కళాకారులకి ఉపాధి లభిస్తుంది. ఈ మట్టి విగ్రహాల తయారీలో విద్యుత్, ఇంధనం,యాంత్రాలతో అవసరం లేదు. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా ఉంటుంది, ఆ నీరు సాగు నీటికి, తాగు నీటికి ఉపయోగపడుతుంది.దానిలో నివసించే జీవరాశులకు హాని కలుగకుండా ఉంటుంది. గ్రామాలు కళకళ లాడు తాయి, నీటి స్వచ్ఛత పెరుగుతుంది.మట్టి స్వదేశీ వస్తువు, భూతాపం సమతుల్యంగా ఉంటుంది. ప్రకృతి దేవుని దీవేనలు పుష్కలంగా ఉంటాయి.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ముప్పు...

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనేది రసాయనాలతో కూడిన ప్లాస్టిక్ పదార్థం.ఇది నీటిలో, భూమిలో కూడా శిధిలం కాదు. ఈ పదార్థంతో విగ్రహలు తయారుచేస్తే పర్యావర ణానికి అనేక విధాలుగా ముప్పు కలుగుతుంది.ఆ విగ్రహలు హంగులు, ఆర్భాటాలుగానే ఉంటాయి. అవి నిమజ్జనం చేసినపుడు నీటిలో కరగవు. వాటి తయారికి వాడే రసాయనాలు నీటిని కలుషితం చేస్తాయి. దాంతో ఈనీటిలో ఉండే జీవరాశులకు, జల వనరులకు నష్టం కలుగుతుంది. వీటి తయారికి విద్యుత్, ఇంధనం , యంత్రాలతో అవసరం ఉంటుంది. భూతాపం పెరుగు తుంది, వృక్షసంపద తగ్గుతుంది, దానివల్ల వర్షాలు రావు. పివోపి విదేశీ వస్తువులు ముడి పదార్థం. ఈ విగ్రహలు నిమజ్జనం చేసిన చెరువు నీరు కలుషితంగా మారుతుంది. ఆ నీరుని జీవరాశులు వినియోగించు కుంటే చర్మవ్యాధులు, శ్వాసకోస, రక్తస ంబంధింత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ప్రకృతి విధ్వాంసం అవుతుంది.సేవ్ కార్యక్రమాలు గొప్పవి...సేవ్ సంస్థ ద్వారా ప్రజలకు ప్రకృతిపై, కాలుష్య రహిత పర్యా వరణాలపై వివిధ పద్దతులలో అవగాహన కల్పిస్తున్నా మని నిర్వహకుడు ఎమ్రల్డ్ స్వీట్స్ యజమాని ఎం.విజయ్‌రామ్ తెలిపారు. 24,25 తేదిల్లో మట్టి సుమారు 3వేల విగ్రహలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

పబ్బుల్లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముడవుతున్నారని 16 పబ్బులకు సిట్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల కేసులో విచారణను సిట్ మరింత వేగవంతం చేసింది. ఈ క్రమంలో 16 పబ్బులకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పబ్బుల్లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముడవుతున్నాయని గతంలోనే గుర్తించిన సిట్ అధికారులు ఇదివరకు ఒకసారి కొన్ని పబ్బులను విచారణకు పిలిచారు. మరికొన్ని పబ్బుల యజమానులను పిలిచి హెచ్చరించిన సంగతి కూడా తెలిసిందే. ఈ నేపధ్యంలో సిసి కెమెరాలు పెట్టని, పెట్టనా ఆఫ్ చేసే ప్రతి పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. సిసి కెమెరాలకు పవర్ ఎందుకు కట్ చేస్తున్నారు? కెమెరాలు పని చెయ్యకుండా ఎందుకు చేస్తున్నారు?వంటి ప్రశ్నలకు వివరణ ఇవ్వాని 16 పబ్బులను ఆదేశించారు. గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లిహిల్స్, బంజారాహిల్స్ పరిధిలోని ఓవర్ ద మూన్, క్లబ్ ఎక్స్ త్రీ, హైడ్రోజన్, ట్రియో ఎఫ్ క్లబ్, ఆక్వా కిస్మత్, ఓటిఎం, క్లబ్ ఆర్, హై లైఫ్, జిటిఎం ఎయిర్ లైన్ తదితర పబ్‌లకు నోటీలసులు జారీ చేశారు. అలాగే కొన్ని పబ్‌ల లైసెన్సులు రద్దు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

అదనపు కమిషనర్ శ్రీనివాస్‌రావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 17 ప్రభాతవార్త: ఆధ్యాత్మికతను చాటుకునే ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కళ్యాణమంటపం ఆవరణలో రూ.10లక్షల అంచనావ్యయంతో ఏర్పాటు చేయవతలపెట్టిన లిఫ్ట్ అభివృద్ధి పనులను గాంధీనగర్, రామ్‌నగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి లాంచణంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం ఆవరణలోని కళ్యాణ మంటపంలో బుకింగ్‌లు విరివిగా చేసుకోవడానికి వీలుగా ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడు తుందన్నారు.

ఈ అంశాన్ని తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే కలకుంట్ల జగన్నాథరావు, కలకుంట్ల సాయిచరణ్‌లు స్పందించి ముందుకు వచ్చి లిఫ్ట్ ఏర్పాటు చేయించేందుకు సంసిద్దత వ్యక్తం చేశారన్నారు. ఆలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈవో హేమంత్‌కుమార్ మాట్లాడుతూ మరో నెలపదిహేను రోజుల్లో ఈ లిఫ్ట్ అందుబాటులోకి రానుందన్నారు. ఆలయాల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని టిఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ముఠాగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్తలు సి.ప్రభాకర్‌యాదవ్, రాజేశఖర్, మనోహర్, ప్రభూషా, వంశీ, నరేశ్‌రెడ్డి, రమేశ్‌గాంధీ, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మిగణపతి ఆలయం చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, టిఆర్ఎస్ నేతలు ముఠానరేశ్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, పాశం రవి, జివై.గిరి, డాక్టర్ పద్మ, ఆలయం ప్రధాన అర్చకులు వెంకటాద్రి, లక్ష్మీపతిశర్మ, ఆచార్యులు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లాండ్-విండీస్...తొలి
డే-నైట్ టెస్టుకి సర్వం సిద్ధం



బర్మింగ్‌హామ్: ఇంగ్లాండ-వెస్టిండీస్ జట్ల మధ్య తొలి డే-నైట్ టెస్టుకు సర్వం సిద్ధమైంది. ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య డే-నైట్ టెస్టు మ్యాచ్ జరగడం ఇదే తొలిసారి. రాత్రిపూట జరిగే ఈ టెస్టు మ్యాచ్‌లో గులాబి రంగు బంతితో ఆడతారు. దీంతో ఈ టెస్టు అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. ఆస్ట్రేలియాతో మొట్టమొదటిసారిగా డే-నైట్ టెస్టు మ్యాచ్ ఆడిన ఇంగ్లాండ్ స్వదేశంలో తొలిసారి ప్రయోగాత్మకంగా తొలిసారి డే-నైట్ టెస్టుకు ఆతిథ్యమిస్తోంది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది ఐదో డే-నైట్ టెస్టు మ్యాచ్ కావడం విశేషం. ఈ ఐదు టెస్టుల్లో ఆస్ట్రేలియా మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడింది. 2015లో న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా మొట్టమొదటి డే-నైట్ టెస్టు మ్యాచ్ ఆడగా...ఆ తర్వాత దక్షిణాఫ్రికా, పాకిస్తాన్‌లతో ఆడింది. క్రికెట్ అభిమానుల కోరిక మేరకు ఐసిసి డే-నైట్ టెస్టు మ్యాచ్‌లను నిర్వహిస్తోంది. డే-నైట్ టెస్టుల్లో ఎర్రబంతికి బదులుగా గులాబి బంతిని వాడతార. ఎందుకంటే ఫ్లడ్‌లైట్ల వెలుగుల్తో అటు బ్యాట్స్‌మెన్లతో పాటు ఫీల్డర్లకు స్పష్టంగా కనిపిస్తుంది కాబట్టి. అంతకుముందు ఆస్ట్రేలియా డే-నైట్ టెస్టులు ఆడిన సందర్భంలో గులాబి కోకాబుర్రా బంతులను వాడితే ఇంగ్లాండ్ మాత్రం గులాబి డూక్స్ బంతులను వాడుతుండటం విశేషం.

మరుగుజ్జు క్రీడల్లో భారత్‌కు
37 పతకాలు
సెహ్వాగ్ ట్వీట్ చేస్తే కానీ తెలియలేదు



టొరంటో: కెనడాలోని టొరంటోలో జరిగిన 7వ ప్రపంచ మరుగుజ్జు క్రీడల్లో భారత అథ్లెట్లు తమ సత్తా చాటారు. వివిధ క్రీడల్లో భారత్ 37 పతకాలను గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఇందులో 15 బంగారు పతకాలు సహా 10 రజత, 12 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈమేరకు టొరంటోలోని ఇండియన్ హైకమిషన్ జనరల్ దినేష్ భాటియా ఒక ప్రకటనను విడుదల చేశారు. వారం రోజుల పాటు జరిగిన 7వ ప్రపంచ డ్వాఫ్ గేమ్స్‌లో 24 దేశాల నుంచి సుమారు 400మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టొరొంటో ప్రావిన్స్‌లోని యూనివర్సిటీ ఆఫ్ గ్వెల్ఫ్‌లో ఈ పోటీలు నిర్వహించారు. బ్యాడ్మింటన్, షాట్‌పుట్; జావెలిన్, డిస్కస్ త్రో, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడాంశాల్లో పోటీ పడిన జాబీ మ్యాథ్యూ అత్యధికంగా రెండు బంగారు,మూడు రజత, ఒక కాంస్య పతకాలు గెలవగా, సివి రాజన్న రెండు బంగారు పతకాలు సొంతం చేసుకున్నాడు. ఈ పోటీల్లో సత్తాచాటిన భారత అథ్లెట్లకు అభినందనలు తెలుపుతూ వీరేంద్ర సెహ్వాగ్ ట్వీట్ చేయడంతో ఈ విషయం చాలా మందికి తెలిసింది. ఇదిలా ఉంటే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కెనడాలోని భారత దౌత్య కార్యాలయం వీరిని సత్కరించింది. ఈ సందర్భంగా తమకుంటూ ఒక ఒలింపిక్స్ లాంటి క్రీడల్ని నిర్వహించి నందుకు కెనడా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా భారత్‌కు 15 బంగారు పతకాలను బహుమతిగా ఇస్తున్నామని భారత మరుగుజ్జు క్రీడాకారుల బృందం తెలిపింది.

కాగా, ఈ పోటీల్లో పాల్గొన్నక్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచిగానీ, ఆయా క్రీడాకారుల రాష్ట్ర ప్రభు త్వాల నుంచి గానీ ఎలాంటి సాయం అందలేదు. 21 మందిలో కూడిన భారత జట్టు సొంత ఖర్చు లతో కెనడా వెళ్లింది. ఇండియా నుంచి టొరంటో చేరుకున్న జట్టు సభ్యులు హోటల్ రూంలు అద్దెకు తీసుకుని పరిస్థితుల్లో లేకపోవడంతో శృంగేరి విద్యాభారతి ఫౌండేషన్ వారికి ఆశ్రయం కల్పించింది.

క్లీన్‌స్వీప్‌పై నివేదిక ఇవ్వండి
శ్రీలంక క్రికెట్ బోర్డును కోరిన అక్కడి క్రీడాశాఖ



కొలంబో: భారత్‌తో జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో ఘోర ఓటమి పాలవ్వడాన్ని శ్రీలంక క్రికెట్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా శ్రీలంక క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీపై గుర్రుగా ఉన్నారు. మరోవైపు వైట్ వాష్‌కు గురవడంపై శ్రీలంక క్రీడాశాఖ...ఆదేశ క్రికెట్ బోర్డును నివేదిక కోరింది. జట్టు ఘోర ఓటమిపై నివేదిక సమర్పించాలని ఆదేశ క్రీడామంత్రి దయసిరి జయశేఖర బోర్డును ఆదేశించారు. ప్రస్తుత జట్టు సామర్థ్యంపై తనకెలాంటి సందేహాలులేవని, క్లీన్‌స్వీప్ కావడానికి గల కారణాలను మాత్రమే తెలుసుకోవాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. అంతేకానీ జట్టు సామర్థ్యాన్ని కించపరిచేలా వ్యవహరించడం లేదని మంత్రి దయసిరి జయశేఖర విలేకర్లకు తెలిపారు. క్లీన్‌స్వీప్‌పై ఇప్పటికే రెండు గంటలు సమావేశంలో చర్చించామన్నారు. టీమిండియా ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టు అన్న సంగతిమరిచిపోరాదని అన్నారు. జట్టు సామర్థ్యంపై ఎలాంటి సందేహాలు వ్యక్తం చేయడంలేదు. 0-3తేడాతో ఓడిపోవడానికి గల కారణాలను మాత్రం మేం తప్పనిసరిగా తెలుసుకోవాలి. అందుకే ఈవిషయంలో సవివరమైన నివేదిక సమర్పించాలని శ్రీలంక క్రికెట్ బోర్డును ఆదేశించారు.భారత్ ప్రపంచ నంబర్‌వన్ జట్టు అని కూడా తెలుసన్నారు. తాజా ఓటమితో లంక అభిమానులు శ్రీలంక క్రికెట్ బోర్డును రద్దు చేయాలని కోరుతున్నారు. మరోవైపు చీఫ్ సెలెక్టర్ సనత్ జయసూర్యపై దుమ్మెత్తిపోస్తున్నారు. దీనిపై కూడా మంత్రి స్పందించారు. ఎన్నికల ద్వారా ఎన్నికైన వారిని తొలగించడం సాధ్యంకాదని కొత్తగా ఎన్నికలు నిర్వహించేంతవరకు ఆగాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

ఫైనల్ విన్నింగ్ షాట్ నేనే కొట్టాలి :రైనా



న్యూఢిల్లీ: ప్రపంచకప్ 2019 ఫైనల్లో విన్నింగ్ షాట్ తానే కొట్టాలని ఆశపడుతున్నట్లు భారత మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనా వెల్లడించారు. ఇటీవల శ్రీలంకతో వన్డే, టీ20 సిరీస్‌కి ఎంపిక చేసిన జట్టులో స్థానంలో కోల్పోయిన రైనా, రెండేళ్ల నుంచి వన్డేలకి దూరంగా ఉంటున్నాడు. అయితే...త్వరలోనే మళ్లీ టీమిండియాలోకి పునరాగమనం చేస్తానని... ఆస్ట్రేలియా లేదా పాకిస్తాన్‌తోజరిగే ఫైనల్లోతాను ఆడతానని ధీమా వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్ 2019లో జరిగే ప్రపంచ కప్ నేను ఆడతాను. ఆ టోర్నీ ఫైనల్లో భారత్‌జట్టు ఆస్ట్రేలియా లేదా పాకిస్తాన్‌తో తలపడుతుంది. నేను విన్నింగ్ షాట్‌గాఫోర్ కొట్టాలి. అది చూసి స్టాండ్స్‌లోని నాకూతురు గ్రేషియో చప్పట్లు కొట్టాలి. ఆసమయంలో జాతీయజెండా స్టేడియంలో ఎగురుతూ ఉండాలి. ప్రస్తుతం ఇదే నా కల. నా కూతురుని నేను అమితంగా ప్రేమిస్తున్నాను. అలానే దేశం కోసం ఆడటాన్ని కూడా అంతే ఇష్టపడతాను అని రైనా వివరించాడు.

అండర్-19 ప్రపంచకప్
షెడ్యూల్ విడుదల
కివీస్-విండీస్‌ల మధ్య తొలి మ్యాచ్



లండన్: వచ్చే ఏడాది జరిగే అండర్-19 ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) ప్రకటించింది. న్యూజిలాండ్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నమెంట్ 13 జనవరి 2018 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనుంది. ఇందులో 10 టెస్టు అర్హత ఉన్న జట్లు నేరుగా టోర్నీలోకి ప్రవేశించనున్నాయి. తొలి మ్యాచ్‌లో భాగంగా డిపెండింగ్ ఛాంపియన్ వెస్టిండీస్ ఆతిథ్య న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇక భారత్ తన తొలి మ్యాచ్‌లో భాగంగా ఆసీస్‌తో తలపడనుంది. టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న జట్టు ఈ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తాయని, ఆ తదుపరి స్థానాల్లో ఉన న్ జట్ల మధ్య అర్హత మ్యాచ్‌లు జరగనున్నాయని ఐసిసి తెలిపింది. టోర్నీలో భాగంగా భారత జట్టు గ్రూప్-బిలో ఉంది. కాగా, 2000 సంవత్సరంలో మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో భారత్ తొలిసారి అండర్-19 ప్రపంచకప్ గెలిచింది. ఆ తర్వాత 2008లో విరాట్ కోహ్లీ, 2012లో ఉన్ముక్త్ చంద్ నేతృత్వంలో భారత్ అండర్-19 జట్టు ప్రపంచకప్‌ను గెలుచుకుంది.

గ్రూప్ ఎ జట్లు: వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, కెన్యా
గ్రూప్ బి జట్లు: ఇండియా, జింబాబ్వే, ఆస్ట్రేలియా, పిఎన్‌జి
గ్రూప్ సి జట్లు: బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, నమీబియా, కెనడా
గ్రూప్ డి జట్లు: శ్రీలంక, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్

యువ క్రికెటర్లకు బాగా ఉపయోగం

అంతర్జాతీయ జట్టులోకి ప్రవేశించేందుకు అండర్-19 ప్రపంచకప్ టోర్నీ యువ క్రికెటర్లకి బాగా ఉపయోగపడుతుంది. ఇప్పటికే స్టార్స్‌గా క్రికెట్‌లో ఓ వెలుగు వెలుగుతున్న విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్,సర్ఫరాజ్ అహ్మద్, కేన్ విలియమ్సన్ తదితర ఆటగాళ్లు ఈ టోర్నీ నుంచే ప్రపంచ స్థాయికి ఎదిగారు. నిస్సందేహంగా...ఈ టోర్నీ నుంచి మరికొంతమంది అత్యుత్తమ క్రికెటర్లు వెలుగులోకి వస్తారు అని ఐసిసి ఈవెంట్స్ హెడ్ క్రిస్ టెట్లీ ధీమా వ్యక్తం చేశారు.

భారత యువ షట్లర్ లక్ష్యసేన్ సంచలనం



సోఫియా: భారత్‌కు చెందిన యువ షట్లర్లు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా యువ షట్లర్ లక్ష్యసేన్ బల్గేరియా ఓపెన్ ఇంటర్నేషనల్ సిరీస్‌లో సంచలనం సృష్టించాడు. అగ్రశ్రేణి క్రీడాకారులకు షాకిస్తూ ఫైనల్‌కి చేరుకున్న లక్ష్యసేన్ ఫైనల్లో రెండో సీడ్‌కి షాకిచ్చి విజేతగా నిలిచాడు. సుమారు 57 నిమిషాల పాటు హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోరులో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో జీవోనిమిర్ (క్రొయేషియా)పై విజయం సాధించాడు. 16ఏళ్ల లక్ష్యసేన్ ఉత్తరాఖండ్‌కి చెందిన వ్యక్తి. బుధవారమే లక్ష్యసేన్ పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో లక్ష్యసేన్ ఫైనల్ చేరుకున్నాడు. ఫ్రెంచ్ జాతీయ కోచ్ పీటర్ గాడే వద్ద పొందిన శిక్షణ లక్ష్యసేన్ విజయానికి తోడ్పడిందని అతని కోచ్ విమల్ కుమార్ అన్నారు.

లయోలా, సెయింట్ పాల్స్ జట్లకు టైటిల్స్

హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైఎంసిఏ నిర్వహించిన ఇండిపెండెన్స కప్ ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో లయోలా కాలేజీ, సెయింట్ పాల్స్ స్కూల్ జట్టు విజేతలుగా నిలిచాయి. సికింద్రాబాద్ వైఎంసిఏ మైదానంలో జరిగిన మహిళల ఫైనల్లో లయోలా జట్టు 36-20 స్కోరుతో సెయింట్ పాయిస్‌పై గెలుపొందింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో సెయింట్ పాయిస 31-25తో బ్లూ క్రూసేడర్సపై గెలిచింది. బాలుర ఈవెంట్‌లో సెయింట్ పాల్స్ జట్లు టైటిల్ గెలుచుకుంది. ఫైనల్లో సెయింట్ పాల్స్ 34-33తో కేంద్రీయ విద్యాలయ (కెవి, పికెట్)ను కంగుతినిపించింది. సెమీఫైనల్లో సెయింట్ పాల్స్ 16-12తో లిటిల్ ఫ్లవర్ జట్టుపై, కేవీ పికెట్ 20-15తో వోల్వస్‌పై నెగ్గాయి. పురుషుల తుదిపోరులో ఈగల్ 52-44తో ఎయిర్ బౌర్న్‌పై విజయం సాధించింది. సెమీస్‌లో ఈగల్ 40-35తో బెంచ్ వార్మర్స్ యునైటెడ్‌పై, ఎయిర్ బౌర్న్ 45-40తో ఎన్‌పిఏపై గెలిచాయి. వైఎంసిఏ కార్యదర్శి లియోనార్డ్ మైరాన్, కిరణ్‌కుమార్ విజేత జట్లకు ట్రోఫీలు అందజేశారు.

తమిళ్ థలైవాన్‌పై
దబాంగ్ ఢిల్లీ కెసి గెలుపు

అహ్మదాబాద్: ప్రో కబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా తమిళ్ థలైవాన్-దబాంగ్ ఢిల్లీ కెసి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తమిళ్ తలైవాన్‌పై ఢిల్లీ జట్టు 30-29తో విజయం సాధించింది. ఢిల్లీ జట్టు 24 రైడింగ్ పాయింట్లు, 6 టాకిల్ ఫాయింట్లు సాధించగా...తమిళ్ థలైవాన్ జట్టు 14 రైడింగ్ పాయింట్లు, 11 టాకిల్ పాయింట్లు, 2 ఆల్ అవుట్ పాయింట్లు, 2 అదనపు పాయింట్లు సాధించింది. ఢిల్లీ జట్టులో మీరజ్ షేక్ అత్యధికగా 9పాయింట్లు సాధించగా...తమిళ్ థలైవాన్ జట్టులో అజయ్ థాకూర్ అత్యధికంగా 14 పాయింట్లు సాధించాడు. మ్యాచ్ తొలి అర్ధభాగంలో ఢిల్లీ జట్టు 12 పాయింట్లు, మలి అర్ధభాగంలో 18 పాయింట్లు సాధించింది. తమిళ్ థలైవాన్ జట్టు తొలి అర్ధభాగంలో 12 పాయింట్లు, మలి అర్ధభాగంలో 17 పాయింట్లే సాధించడంతో ఢిల్లీ ఒక్క పాయింట్ తేడాతో విజయం సాధించింది.

అస్మా అన్వర్‌కు మూడు స్వర్ణాలు



హైదరాబాద్: తెలంగాణ, ఎపి రీజినల్ ఐసిఎస్‌ఈ-ఐఎస్‌సి స్కూల్స్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో అస్మాఅన్వర్ హాట్రిక్ స్వర్ణాలతో మెరిసింది. ఎన్‌ఏఎస్‌ఆర్ స్కూల్‌కు చెందిన అస్మా జూనియర్ బాలికల కేటగిరీలో 100మీటర్ల బ్యాక్‌స్ట్రోక్, 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్, 50మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో విజేతగా నిలిచింది. 100మీ బ్యాక్ స్ట్రోక్ పోటీని ఆమె 1ని30.13సెకన్లలో పూర్తిచేసి తొలి బంగారు పతకాన్ని గెలిచింది. ఇందులో హాఫ్సా ఫరీద్ (నాసర్)రజతం, శ్వేతా నాయక్ (సెయింట్ జోసెఫ్) కాంస్యం గెలిచారు. తర్వాత 100మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ అస్మా మరో పసిడి పతకాన్ని గెలిచింది. ఇందులోనూ హాప్సాకు రజతం లభించగా, హుస్నా జైబ్‌కు కాంస్యం దక్కింది. మూడో 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో అస్మా మూడో స్వర్ణం గెలువగా, నిష, హుస్నా జైబ్ వరుసగా రజత, కాంస్య పతకాలు నెగ్గారు. జూనియర్ బాలికల ఈవెంట్‌లో నాసర్ స్కూల్, సీనియర్ బాలికల్లో అభ్యాస రెసిడెన్షియల్ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించాయి.

తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చిన
హార్దిక్ పాండ్యా



కొలంబో: భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక మధ్య తొలి వన్డే ఈనెల 20న జరగనుంది. వన్డే సిరీస్‌కి కాస్త విరామం దొరకడంతో లంకలో భారత ఆటగాళ్లు చక్కెర్లు కొడుతూ సరదాగా గడుపుతున్నారు. ఈక్రమంలో ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా సోదరుడు కృనాల్ పాండ్యాతో కలిసి తన తండ్రికి సర్‌ప్రైజ్ ఇచ్చాడు. అదేంటంటే...హార్థిక్-కృనాల్ కలిసి తండ్రి హిమాన్షు పాండ్యాకి కారు కొనివ్వాలని అనుకున్నారు. ఇద్దరూ కలిసి తండ్రికి ఎలా సర్‌ప్రైజ్ ఇద్దామనుకున్నారో వరుసకి సోదరుడైన వైభవ్‌కి వివరించాడు. ఆ తర్వాత వైభవ్...హార్థిక్ తండ్రి హిమాన్షుని కార్ల షోరూంకి తీసుకెళ్లాడు. అప్పుడే హార్థిక్ లైవ్ వీడియో కాల్ ద్వారా లైన్‌లోకి వచ్చాడు. ఓ కారును ఎంపిక చేయమని తండ్రిని కోరగా ఎందుకు ఏమిటి అని ఆరా తీయకుండా అతను ఓ ఎరుపు రంగకారుబాగుందని తెలిపాడు. వెంటనే షోరూం సిబ్బంది ఆకారు యజమానిమీరే అని తెలపడంతో హిమాన్షుకి అసలు ఏం జరుగుతుందో అర్థం కాలేదు.

షాక్‌కి గురైన ఆయన వీడియో కాల్‌లో ఉన్న హార్థిక్‌తో ఐ లవ్ యూ అన్నారు. ఆ సంతోషాన్ని చూసేందుకు హార్థిక్ వీడియో ద్వారా అందుబాటులోకి వచ్చాడు. ఈ సన్నివేశం మొత్తాన్ని హార్థిక్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. తండ్రి ముఖంలో ఇంత ఆనందం చూడటం ఎంతో సంతోషంగా ఉంది. మాకోసం ఆయన అన్ని సంతోషాలను వదులుకున్నాడు. ఆయన ఇచ్చిన సపోర్టుతోనే ఇదంతా...అందుకే ఆయనకి ఒక చిన్న సర్‌ప్రైజ్ అని హార్థిక్ పేర్కొన్నాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.

తిరుమలలో భక్తుల రద్దీ

శ్రీవారి దర్శనానికి 10గంటలు

తిరుమల, ఆగస్టు 17 ప్రభాతవార్త: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గురువారం సాయంత్రం 6గంటలకు 32కంపార్టుమెంట్లునిండిపోయి 10గంటలు కేటాయించారు. సాయంత్రం 6గంటల వరకు సుమారు 51,024వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తులు సమర్పించిన హుండీ లెక్కింపుల్లో గురువారం స్వామివారి ఆదాయం 3.42కోట్లు రూపాయలు చేకూరింది.

గోగర్భం డ్యామ్‌లో అనాధ మృతదేహం



తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్త: తిరుమలలో కురుస్తున్న వర్షాలకు అటవీప్రాంతంలోని గోగర్భం డ్యామ్ నీరుచేరింది. ఈ నీటిలో మృతదేహం వుండటాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. వర్షాలకు అటుగా వెళ్ళివుండటంతో ప్రమాదవశాత్తు కాలుజారి గోగర్భండ్యామ్‌లో నీటిలోపడి మృతి చెందినట్లు తెలుస్తోంది.

తిరుపతిలో ప్రకాశం జిల్లా యువ జంట

రక్షణ కోసం ఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట



తిరుపతి,ఆగస్టు 17 ప్రభాతవార్త: దాదాపు ఎనిమిదేళ్ళుగా యువతీయువకుల జంట ప్రేమించుకుని పెళ్ళి వరకు వచ్చారు. చివరకు ఇద్దరి కులాలు,మతాలు వేర్వేరుకావడంతో రెండుకుటుంబాలు అంగీకరించలేదు. ప్రేమజంట పెద్దలను కాదని,ప్రేమ,మనస్సు గొప్పదని భావించి పెళ్ళిచేసుకున్నారు. తమకు రక్షణకావాలంటూ తిర్పు తి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతిని కలిశారు. గురువారం మధ్యాహ్నం తిరు పతిలో ఎస్పీని కలిసిన అనంతరం ప్రేమజంట మీడియాతో మాట్లాడారు. ప్రకాశంజిల్లా సింగరాయ కొండకు చెందిన జి,క్రిస్తుదాస(23),ఎస్‌కె సుష్మభాను(22) తమవి ఇద్దరూ వేర్వేరు కులాలు,వేర్వేరు మతాలని, ఇద్దరూ ఇష్టపడ్డామని తెలిపారు. పెళ్ళికి ఇళ్ళలో అంగీకరించకపోవడంతో బుధవారం తిరుపతికి చేరుకున్నామన్నారు. ఓ ఆలయంలో పెళ్ళిచేసుకున్నామన్నారు. అనంతరం తమవారినుంచి రక్షణకల్పించాలంటూ ఈ ప్రేమజంట తిరుపతిలో పోలీసులను కలిసింది. తిరుపతి అర్బన్ ఎస్పీ మహంతి ప్రేమజంట వివరాలు తీసుకుని తదుపరి ప్రకాశంజిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. ఇద్దరూ మేజర్లు కావడంతో వారికి తగిన కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

బంకులో రేటు..!

రోజువారి పెట్రోల్,డీజిల్ ధరలతో అయోమయం

ఉదయం 6గంటలకు మారుతున్న ధరలు

కానరాని రోజువారీ ధరల పట్టికలు

వినియోగదారుల జేబుకు చిల్లు..మొక్కుబడిగా తనిఖీలు



హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: బంకుకో రేటు..పట్టికలపై రోజువారీ ధరలు ఏర్పాటు చేయరు. కొన్ని చోట్ల ఉన్నా వినియోగదారులకు కనిపించవు. డిస్‌ప్లేలు పనిచేయవు.ఇదీ గ్రేటర్‌లోని పెట్రోల్ బంకుల్లో నెలకొన్న పరిస్థితి. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న దోపిడీతో వినియోగదారుల జేబుకు పెద్దఎత్తునే చిల్లు పడుతోంది. అధికారులు అడపాదడపా తనిఖీలు నిర్వహిస్తున్నా నామ మాత్రంగానే ఉంటున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలను ఏరోజుకారోజు డిస్‌ప్లే చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన చాలా వరకు పెట్రోల్ బంకు నిర్వాహకులు పట్టించుకోవడంలేదని వాహనదారులు పేర్కొంటున్నారు. నగరంలో రోజువారీ ధరలను బోర్డులపై డిస్‌ప్లే చేయల్సిన బంక్ నిర్వాహకులు అవేమీ పట్టించుకోవడంలేదు. ధర పెరిగినప్పుడు పెరిగిందే తీసుకుంటున్న బంకుల నిర్వాహకులు..తగ్గినప్పుడు మాత్రం అమలు చేయడం లేదు. పెట్రోల్, డీజిల్ ధరలు ఏరోజుకారోజు తెలుసుకోవాలని సంబంధిత బంక్ డీలర్ కోడ్, అయిల్ కంపెనీ నెంబర్ ఉండాలి. అలా ఉంటే వినియోగదారుడు సెల్‌లో ఎస్ఎంఎస్ పంపిస్తే ఆరోజు ధర వస్తుంది. అలా లేకపోవడంతో బంక్‌లో ఎంత ధర చెబితే అంతే రేటుకు కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనికి తోడు కొలతల్లో మోసం, కంప్యూటర్ చిప్స్‌తో మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి.

నగరంలో సుమారు 435 పెట్రోల్ బంకులు ఉన్నాయి. కొత్త విధానం ప్రకారం ప్రతి రోజు ఉదయం 6గంటలకు ధరల పట్టికను రూపొందించాల్సి ఉంటుంది. ఇంతకు ముందు పెట్రోల్ బంక్‌ల యజమానులు ఎప్పుడో ఒకసారి వచ్చి లెక్కలు చూసుకునేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఉదయమే బంకుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కచ్చితంగా ఉదయం 6గంటలకు ధరల పట్టిక మార్చాల్సిందే. లేదంటే ధరల్లో హెచ్చుతగ్గుల సమస్య తలెత్తుతుంది. ఉదయం మార్చాల్సిన ధరల వివరాలు ఆయా అయిల్ కంపెనీలు తమ డీలర్లకు 6గంటల ముందుగా అంటే అర్థరాత్రి 12.30గంటలకు స్మార్ట్‌ఫోన్‌కు సమాచారం అందుతుంది. ఉదయం 6గంటలకు ఆరోజు అమల్లోకి వచ్చిన ధరలతో విక్రయాలు కొనసాగించాలి.అయితే కొన్ని పెట్రోల్ బంకుల నిర్వాహకులు ధర ఎక్కువగా ఉన్న రోజుల్లో నిర్థారించిన సమయానికి మార్చకుండా అదనంగా మరో ఒకటి రెండు గంటల పాటు పాత ధరతోనే విక్రయాలు కొనసాగిస్తున్నారని పలువురు వినియోగదారులు పేర్కొంటున్నారు.ఇప్పటికే పెట్రోల్ బంకుల్లో గోల్‌మాల్ వ్యవహారం జరుగుతుంది.రోజువారీ ధరలతో సిబ్బంది మరింత చేతివాటం ప్రదర్శించి వాహనదారుల జేబులకు చిల్లు పెడుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల వివరాలు ఆయా పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. బంకుల్లో 24 గంటల పాటు వినియోగదారులకు అందుబాటులో 52 ఇంచుల భారీ టివి స్క్రీన్‌లపై ధరల వివరాల ఇవ్వాల్సి ఉంటుంది. ఆయా అయిల్ కంపెనీలు యాప్‌ల ద్వారా కూడా ధరలను వినియోగదారుకలు తెలియజేయాల్సి వుంటుంది. దీంతో పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో పారదర్శకత ఉంటుందని భావిస్తున్నారు.అయితే నగరంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో టివి స్క్రీన్లు, ధరల బోర్డులు కనిపించడంలేదు. దీంతో పెట్రోల్,డీజిల్ ధరలు బంక్ నిర్వాహకులు ప్రతి రోజు మార్చుతున్నా,,వాటి పారదర్శకతపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వినియోగదారుల్లో గందరగోళం..

చాలా మంది రోజూ తమ వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకుంటున్నారు. అయితే ధరల మార్పు వారిని గందరగోళానికి గురిచేస్తోంది. రాత్రి వాహనంలో పెట్రోల్ పోయించుకున్న వాహనదారులు ఉదయం బంక్‌కు వెళ్లేసరికి వేరే ధర ఉండటంతో అవాక్కవుతున్నారు. బంక్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్నారు. రోజులవారిగా ధరల మార్పు ఉన్న తేడాలను పలువురు వినియోగదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి ధర, ఈ రోజు ధరల గందరగోళంపై వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పడిపోయినప్పుడు ఒక్కసారిగా భారీగా ధరలు పడిపోతుండడం సర్వసాధారణం. గతంలో పెట్రోల్ ధరలను పక్షం రోజులకోమారు సమీక్షించే వారు. ఇప్పుడు రోజువారీ సమీక్షలు నిర్వహించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరగడం, తగ్గడం జరుగుతున్నప్పుడు రోజువారీగా ధరలను సమీక్షించడం సమంజసమేనని పలువురు పేర్కొంటున్నారు. ఏరోజుకారోజు ధరలు నిర్ణయించడం వల్ల వినియోగదారులు జరుగుతుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు గతంలో కొన్ని రోజుల తర్వాతే తగ్గించేవారని, ఇప్పుడు వెంటనే తగ్గే అవకాశం ఏర్పడుతుందని మరికొందరు పేర్కొంటున్నారు.

పంతంగిలో వివాహ వేడుకకు అరుణాచలప్రదేశ్ సిఎం

అట్టహాసంగా బిజెపి నేత రమేష్ వివాహమహోత్సవం

చౌటుప్పల్, ఆగస్టు 17 ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో గురువారం బీజేపీ అరుణాచల్‌ప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరి కడకంచి రమేష్ వివాహ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హాజరైంది. ఎక్కడ చూసిన అతిరథ మహారథులతో కళ్యాణ కాంతులీనింది. పంతంగి గ్రామానికి చెందిన కడకంచి రమేష్ చౌటుప్పల్ ప్రాంతంలో సాధారణ పౌరుడు. ఎవరు ఊహించని రీతిలో అరుణాచల్‌ప్రదేశ్‌లో మహోన్నత నేతగా బీజేపీలో ఎదిగాడు. అతని వివాహం చౌటుప్పల్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ గార్డెన్‌లో జరిగింది.

ఈ వివాహ మహోత్సవానికి అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పేమతండు, ఉప ముఖ్యమంత్రి చౌనామీనా, రాష్ట్ర హోంమంత్రి కుమార్‌రాయ్‌లు హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కిరణ్ రిజుజు, కేంద్ర రైల్వే శాఖ సహాయక మంత్రి రాజన్‌గోహాయ్, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గేగేంగ్ అపాంగ్, బీజేపీ ఉత్తర భారత ఇన్‌చార్జ్ అజయ్ జంవాల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సాఫిరేగోవాలతోపాటు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, అత్యున్నతస్థాయి అధికారులు, 25 మంది శాసన సభ్యులు, బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. వారితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు తదితరులు హాజరై రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



రమేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు

టిడిపికి లభిస్తున్న ఆదరణతో వైకాపా డీలా: మంత్రి శిద్దా

విజయవాడ సిటీ, ఆగస్టు 17, ప్రభాతవార్త: నంద్యాలలో టిడిపికి లభిస్తున్న ప్రజాదరణతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డీలా పడిందని రాష్ట్ర పర్యావరణ, అడవులు, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి తరపున పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి జగన్ అడుగడుగునా అడ్డుపడుతున్నాడని, అభివృద్ధి నిరోధకుడుగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని, ఓటమి భయంతోనే జగన్ నంద్యాలలో మకా వేశాడని ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా టిడిపి అభ్యర్థి ఘన విజయం సాధించి తీరుతాడని మంత్రి అన్నారు. నంద్యాలలో వ్యాపార వర్గాలన్నీ తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపారని, ఈ ఉప ఎన్నికలో టిడిపికి 25వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ లభిస్తుందని జోస్యం చెప్పారు. గత 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో నంద్యాలలో ఎటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, నిరాదరణకు గురైందని విమర్శించారు. అభివృద్ధి అంటే చంద్రబాబు అని, చంద్రబాబంటేనే అభివృద్ధి అని మంత్రి స్పష్టం చేశారు. నిరంతరం నంద్యాల అభివృద్ధికోసం పరితపించిన దివంగత భూమా నాగిరెడ్డి కన్న కలలను నిజం చేస్తామని, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా వుంటుందని హామీ ఇచ్చారు. పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య నాయకులతో సమావేశమై అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆర్యవైశ్యులకు టిడిపి ప్రభుత్వం మరే ప్రభుత్వంలోనూ రాలేదని, వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముచిత స్థానమిచ్చి గౌరవించారన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు 18 గంటలు పనిచేస్తున్న చంద్రబాబు నాయుడుకు మద్ధతు తెలపాలని వివరించారు. గంగుల ప్రతాపరెడ్డి చేరికతో తెలుగుదేశం మరింత బలోపేతమైందని, నంద్యాలలో పోటీ అభివృద్ధికి, అభివృద్ధి నిరోధకులకు మాత్రమేనన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి శిద్దా రాఘవరావు

ప్రైవేట్ ఆస్పత్రుల మాయాజాలం

హైదరాబాద్, ఆగస్టు17 ప్రభాతవార్త: ధనార్జనే ధ్యేయంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల రక్తాన్ని పిండుతున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులను ప్లేట్‌లెట్స్ పేరు చెప్పి రక్తాన్ని తాగుతున్నారు. సాధారణ జ్వరాలను డెంగ్యూ విషజ్వరాలుగా మార్చి అందినకాడల్లా బొక్కుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగికి డెంగ్యూ జ్వరంగా చెప్పే ఆస్పత్రి యాజమాన్యాలు...జిల్లా వైద్య ఆరోగ్య శాఖలకు వ్యాధుల వారిగా సమాచారం ఇచ్చేటప్పుడు మాత్రం సాధారణ జ్వరాల లెక్కలోకి వెళ్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే అమాయక రోగులను భయభ్రాంతులను చేసి ప్లేట్‌లెట్స్ కౌంట్‌ను బూచిగా చూపి మెరుగైన వైద్యం పేరుతో డబ్బులు దండుకుంటున్నారు. రోగి శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గితే దానిని డెంగ్యూజ్వరంగా చూపుతున్నారు. దీనిపై అవగాహనలేని రోగులు ఆస్పత్రుల చేతుల్లో మోసపోతున్నారు. దోమల వృద్ధి, వర్షాల కారణంగా వాతావరణంలో మార్పులతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లనొప్పులు, వాంతులు, విరేచనాలు లాంటి ఇతర లక్షణాలతో ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు రోగులను సొమ్ముచేసుకుంటున్నాయి. సాధారణ జ్వరంతో వచ్చే వారిని డెంగ్యూ జ్వరం సోకిందని మాయమాటలు చెప్పి రోగుల నుండి అందిన కాడల్లా డబ్బులు గుంజుతున్నారు. రికార్డుల్లో మాత్రం డెంగీ కేసులుగా నమోదు చేయటం లేదని తెలుస్తోంది. కేవలం వైద్యం కోసమే ఇలా డెంగీ జ్వరాలుగా చెప్పి డబ్బులు దండుకుంటున్నారు. మరికొందరైతే ఏకంగా తమ క్లినిక్‌లో డెంగీ జ్వరానికి ప్రత్యేకంగా చికిత్స అంధించబడునని ప్రకటనలతో ఆస్పత్రులు దర్శనమిస్తున్నాయి. డెంగ్యూ జ్వరాన్ని 'ఎలీసా' లేదా 'ఐజీఎం' పరీక్షచేసి పాజిటివ్ వస్తే డెంగ్యూ ఉందని, నెగెటివ్‌గా రిపోర్టు వస్తే డెంగీ జ్వరం కాదని నిర్థారణ చేయవలసి ఉంటోంది. అలా కాకుండా జ్వరంతో ఆస్పత్రికి వచ్చే వారి యొక్క రక్త నమూనాలను తీసుకొని రక్తంలో ప్లేట్‌లేట్ల సంఖ్య తక్కువగా ఉంటే దానిని డెంగ్యూగా నిర్థారణ చేసి వైద్యం అందిస్తోన్నారు. ప్లేట్‌లేట్ల సంఖ్య ప్రతి మనిషి రక్తంలో 1.5-4 లక్షల మధ్య ఉంటోంది. ఒక లక్ష లోపు ప్లేట్‌లేట్ల సంఖ్య ఉన్నట్లైతే

డెంగీ జ్వరంపై ప్రజల్లో లేని అవగాహన

నగర శివారుల్లో నమోదవుతున్న కేసులు

అయినా పట్టించుకోని అధికారులు

దానిని డెంగ్యూగా పరిగణించి చికిత్సను అందిస్తున్నారు. ఒక్కోసారి సాధారణ జ్వరం వచ్చినప్పుడు కూడా ప్లేట్‌లేట్ల సంఖ్య 50 వేలకు పడిపోతోంది. అంత మాత్రాన కేవలం ప్లేట్‌లేట్ల సంఖ్యనే పరిగణలోకి తీసుకొని డెంగ్యూ జ్వరంగా నిర్థారణకు రాకూడదని వైద్యనిపుణులు చెప్తున్నారు. ప్లేట్‌లేట్ల సంఖ్య పేరుతో రోగులను అడ్మిట్ చేసుకొని వేలకు వేలు ఫీజులు రోగుల నుండి లాగుతున్నారు. ఇకా కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులయితే బెడ్డుచార్జీలు, మందులు, వైద్యపరీక్షల పేరుతో 50,000 నుంచి 1.5 లక్షల్లో ఫీజులను గుంజుతున్నారు. జిల్లా అధికారిక లెక్కలో మాత్రం సాధారణ జ్వరాలుగానే నమోదవుతున్నాయి.

ఆస్పత్రుల రికార్డుల్లో లెక్కలు చూపని అధికారులు...

నగర వ్యాప్తంగా డెంగ్యూ జ్వరంజడలు విప్పుతోంది. ఇది చాపకింద నీరులావ్యాపించి తనపని తానుమెల్లగా చేసుకొని ప్రజలను పీడి స్తోంది. దీంతో డెంగ్యూ జ్వరంతో బాధితులు ఆస్పత్రి పాలవుతున్నారు. డెంగ్యూ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికినీ అధికారులు మాత్రం ఏం పట్టనట్టుగా వ్యవహరి స్తున్నారు. కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో డెంగ్యూ ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. ఇటీవల ఫీవర్ ఆస్పత్రిలో ఐదు డెంగ్యూ కేసులు నమోదైయ్యాయి. అలాగే ఉస్మానియా,గాంధీ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెంగ్యూ కేసులు అనధికారికంగా నమోదవుతున్నాయి. వీటికి సంబందించిన కేసుల వివరాలు మాత్రం ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడం లేదు. ఆస్పత్రికి వచ్చే వ్యాధి తాలూకు వివరాలు కచ్చింతంగా జిల్లా వైద్య అధికారులకు సమాచారం సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలు అందించాలి. కానీ అలా ఎక్కడా జరగడం లేదు. ఏదో మెక్కుబడిగా వివరాలను అందిస్తున్నారని తెలుస్తోంది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని కొన్ని ప్రైవేట్ క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు డెంగీ జ్వరానికి ప్రత్యేకంగా వైద్యం అందిస్తామని ఇప్పటికే బోర్డులు వెలిశాయి. డెంగీ చికిత్సకు ప్రత్యేక ప్యాకేజీలను కూడా ఏర్పాటు చేశాయి. ప్రతి నిత్యం డెంగీ కేసులు నమోదవుతున్నా జిల్లా అధికారులు మాత్రం అలాంటిదేమి లేదంటున్నారు. వాస్తవ పరిస్థితికి అధికారులు చెప్పేదానికి పొంతన ఉండటం లేదు. జీహెచ్ఎంసీ పరిధిలో ఈ ఏడాది 38 డెంగీ కేసులు నమోదైనట్లు అధికారులు చెప్తున్నారు. కానీ అనధికారికంగా ఈ సంఖ్య భారీగానే ఉంటోంది.జీహెచ్ఎంసీ అధికారులకు, జిల్లా వైద్య అధికారులు చెప్పే లెక్కలకు పొంతన లేకుండా పోతుంది. డెంగీ జ్వరంపై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని విమర్శలు వస్తున్నాయి.సాధారణంగా డెంగీ లక్షణాలు కనిపించడం ప్రారంభం అయినాక దాని తీవ్రత ఏడు రోజుల వరకు ఉంటుంది. అయితే ఆ సమయంలో స్పందించి తగిన చికిత్సను వైద్యు నితో ఇప్పించాలి. ఎక్కువగా జ్వరంతో బాధపడుతూ ఉండి, హాస్పిటల్‌కు వెళ్లకపోతే ప్లేట్‌లెట్లు గణనీయంగా తగ్గిపోయి ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉంటుంది. జ్వరం అనిపించగానే వెంటనే చికిత్స తీసుకోవడం మంచిది. దీని పట్ల నిర్లక్ష్యం అస్సలు వహించకూడదు. తీవ్రమైన తలనొప్పి, కంటి వెనుకభాగాల్లో నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై దురదలు, ముక్కు లేదా చిగుళ్లనుంచి రక్తంకారడం. తీవ్రమైన జ్వరం, వాంతులు, కడుపులో నొప్పి, వికారంగా ఉండడం వంటి లక్షణాలు డెంగీలో కనిపిస్తాయి. వీటిలో ఏ లక్షణం కని పించినా వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడంమంచిది. శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులను ధరించాలి. దీని వల్ల దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు డెంగీ పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలి. కిటికీలు, వెంటిలేటర్లు తదితరాలకు మస్కిటో నెట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పూర్తిగా కోలుకునేంత వరకు వైద్యుని పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. వీలైనంత వరకు ద్రవ ఆహారం ఎక్కువగా తీసుకోవాలి.

ఎత్తు కాదు భక్తి ముఖ్యం! మట్టి విగ్రహాలే మేలు

హైదరాబాద్,ఆగస్టు 17 ప్రభాతవార్త; కాకతీయ రాజులు సుమారు 300-400 సంవత్సరాల క్రితమే చెరువులు తవ్వించారు. కానీ మనం వాటిని ఆక్రమించి,నాశనం చేసి నీటిని నిల్వ చేసే అవకాశం లేకుండా చేస్తున్నాం. ప్రకృతి ధనం నీరు, అలాంటి నీరుని మనం వివిధ అవసరాల నిమిత్తం ఉపయోగించుకుంటున్నాం కానీ నిల్వచేయలేకపోతున్నాం. ప్రకృతి మనకి అన్ని వనరులను సమకూర్చుతున్నా, దానికి తిరిగి మనం ఏమీ ఇస్తున్నాం? అని ప్రతి ఒక్కరు ఆలోచించాలని పలువురు పర్యావరణ నిపుణులు చెపుతున్నారు. పూర్వం వినాయకులను మట్టితోనే తయారు చేశేవారు కానీ కాలక్రమేణా టెక్నాలజీ పెరుగుతుండటంతో రసాయన ముడి పదార్థాలతో(పివోపి) తయారుచేస్తు న్నారు. రాజస్థాన్ నుంచి సుమారు 1.50 నుంచి 6 లక్షల వరకు కార్మికులు నగరాల్లో విగ్రహ నిర్మాణాలు చేస్తున్నారు. పివోపితో పర్యవరణం కాలుష్యం అవుతుందని అనేక స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే అవగాహన కార్యక్రమాలను చేపడుతుంది.

మట్టి విగ్రహమే ఆదర్శం...

మట్టి మన సంస్కృతి, ఆధ్యాత్మికం. మట్టితోనే విగ్రహాలు తయారుచేయటం వలన పర్యావరణానికి ముప్పు తగ్గుతుంది. ఈ విగ్రహాలును నిమజ్జనం చేసిన వెంటనే నీటిలో కరిగిపోతాయి.తద్వార ఆమట్టి కాలువలు ద్వార పంట పొలాలుకు చేరితే, నేల సారవంతంగా మారి, పంటలు అద్భుతంగా పండుతాయి. చేతి వృత్తి కళాకారులకి ఉపాధి లభిస్తుంది. ఈ మట్టి విగ్రహల తయారీలో విద్యుత్, ఇంధనం,యాంత్రాలతో అవసరం లేదు. చెరువుల్లో నీరు కలుషితం కాకుండా ఉంటుంది, ఆ నీరు సాగు నీటికి, తాగు నీటికి ఉపయోగపడుతుంది.దానిలో నివసించే జీవరాశులకు హాని కలుగకుండా ఉంటుంది. గ్రామాలు కళకళ లాడుతాయి, నీటి స్వచ్ఛత పెరుగుతుంది.మట్టి స్వదేశీ వస్తువు, భూతాపం సమతుల్యంగా ఉంటుంది. ప్రకృతి దేవుని దీవేనలు పుష్కలంగా ఉంటాయి.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ముప్పు...

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనేది రసాయనాలతో కూడిన ప్లాస్టిక్ పదార్థం.ఇది నీటిలో, భూమిలో కూడా శిథిలం కాదు. ఈ పదార్థంతో విగ్రహలు తయారుచేస్తే పర్యావరణానికి అనేక విధాలుగా ముప్పు కలుగుతుంది.ఆ విగ్రహలు హంగులు, ఆర్భాటాలుగానే ఉంటాయి. అవి నిమజ్జనం చేసినపుడు నీటిలో కరగవు. వాటి తయారికి వాడే రసాయనాలు నీటిని కలుషితం చేస్తాయి. దాంతో ఈనీటిలో ఉండే జీవరాశులకు, జల వనరులకు నష్టం కలుగుతుంది. వీటి తయారికి విద్యుత్, ఇంధనం , యంత్రాలతో అవసరం ఉంటుంది. భూతాపం పెరుగుతుంది, వృక్షసంపద తగ్గుతుంది, దానివల్ల వర్షాలు రావు. పివోపి విదేశీ వస్తువులు ముడి పదార్థం. ఈ విగ్రహలు నిమజ్జనం చేసిన చెరువు నీరు కలుషితంగా మారుతుంది. ఆ నీరుని జీవరాశులు వినియోగించుకుంటే చర్మవ్యాధులు, శ్వాసకోస, రక్తస ంబంధింత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ప్రకృతి విధ్వాంసం అవుతుంది.సేవ్ కార్యక్రమాలు గొప్పవి...సేవ్ సంస్థ ద్వారా ప్రజలకు ప్రకృతిపై, కాలుష్య రహిత పర్యావరణాలపై వివిధ పద్దతులలో అవగాహన కల్పిస్తున్నామని నిర్వహకుడు ఎమ్రల్డ్ స్వీట్స్ యజమాని ఎం.విజయ్‌రామ్ తెలిపారు. 24,25 తేదిల్లో మట్టి సుమారు 3వేల విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

పబ్బుల్లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముడవుతున్నారని

16 పబ్బులకు సిట్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల కేసులో విచారణను సిట్ మరింత వేగవంతం చేసింది. ఈ క్రమంలో 16 పబ్బులకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పబ్బుల్లో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముడవుతున్నాయని గతంలోనే గుర్తించిన సిట్ అధికారులు ఇదివరకు ఒకసారి కొన్ని పబ్బులను విచారణకు పిలిచారు. మరికొన్ని పబ్బుల యజమానులను పిలిచి హెచ్చరించిన సంగతి కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో సిసి కెమెరాలు పెట్టని, పెట్టనా ఆఫ్ చేసే ప్రతి పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. సిసి కెమెరాలకు పవర్ ఎందుకు కట్ చేస్తున్నారు? కెమెరాలు పని చెయ్యకుండా ఎందుకు చేస్తున్నారు?వంటి ప్రశ్నలకు వివరణ ఇవ్వాలని 16 పబ్బులను ఆదేశించారు. గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లిహిల్స్, బంజారాహిల్స్ పరిధిలోని ఓవర్ ద మూన్, క్లబ్ ఎక్స్ త్రీ, హైడ్రోజన్, ట్రియో ఎఫ్ క్లబ్, ఆక్వా కిస్మత్, ఓటిఎం, క్లబ్ ఆర్, హై లైఫ్, జిటిఎం ఎయిర్ లైన్ తదితర పబ్‌లకు నోటీలసులు జారీ చేశారు. అలాగే కొన్ని పబ్‌ల లైసెన్సులు రద్దు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

అదనపు కమిషనర్ శ్రీనివాస్‌రావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 17 ప్రభాతవార్త: ఆధ్యాత్మికతను చాటుకునే ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కళ్యాణమంటపం ఆవరణలో రూ.10లక్షల అంచనావ్యయంతో ఏర్పాటు చేయవతలపెట్టిన లిఫ్ట్ అభివృద్ధి పనులను గాంధీనగర్, రామ్‌నగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి లాంచణంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం ఆవరణలోని కళ్యాణ మంటపంలో బుకింగ్‌లు విరివిగా చేసుకోవడానికి వీలుగా ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఈ అంశాన్ని తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే కలకుంట్ల జగన్నాథరావు, కలకుంట్ల సాయిచరణ్‌లు స్పందించి ముందుకు వచ్చి లిఫ్ట్ ఏర్పాటు చేయించేందుకు సంసిద్దత వ్యక్తం చేశారన్నారు. ఆలయం చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈవో హేమంత్‌కుమార్ మాట్లాడుతూ మరో నెలపదిహేను రోజుల్లో ఈ లిఫ్ట్ అందుబాటులోకి రానుందన్నారు. ఆలయాల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని టిఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ముఠాగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్తలు సి.ప్రభాకర్‌యాదవ్, రాజేశఖర్, మనోహర్, ప్రభూషా, వంశీ, నరేశ్‌రెడ్డి, రమేశ్‌గాంధీ, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయం చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, టిఆర్ఎస్ నేతలు ముఠానరేశ్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, పాశం రవి, జివై.గిరి, డాక్టర్ పద్మ, ఆలయం ప్రధాన అర్చకులు వెంకటాద్రి, లక్ష్మీపతిశర్మ, ఆచార్యులు, శివ తదితరులు పాల్గొన్నారు.